


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 27 డిసెంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 66

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## బాణం ఆయనకే గుచ్చుకోబోతుంది : మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : నమ్ముకున్న వాళ్ళను వంచించడం సీఎం జగన్ నైజమని, కేవీపీ, మోపిదేవి, సూర్యుడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది జగన్ బాధితులేనని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ను నమ్ముకుని టీడీపీ నేతలపై కేసులు వేసిన ఆర్కే పరిస్థితి ఏమైందో తెలుసుకోవాలన్నారు. పీకేకు కూడా జగన్పై నమ్మకం లేక తమకు సలహాలు ఇస్తున్నారన్నారు. వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిలకు దగ్గర కావాల్సిన అవసరం తమకు లేదని, ఆమెను దగ్గర చేసుకునే ప్రయత్నాలు కూడా చేయమని స్పష్టం చేశారు. రక్తం పంచుకు పుట్టిన చెల్లెలే తమ మేలు కోరుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవాలని నక్కా ఆనందబాబు అన్నారు. సొంత చెల్లెలు, తల్లికి ద్రోహం చేసిన వ్యక్తి అని, జగన్ వదిలిన బాణం చివరికి ఆయనకే గుచ్చుకో బోతుందన్నారు. దేశానికి సరిహద్దులు వుంటాయి కానీ, జగన్ అవినీతికి సరిహద్దులు లేవన్నారు. జగన్ పరిపాలన చూసి వులివెందుల ప్రజలు కూడా భయపడుతున్నారన్నారు.

నకిలీ మద్యం పేరుతో మహిళల వుస్తెలు తెంచిన వ్యక్తి అని, నమ్మిన ప్రతి ఒక్కరినీ మోసం చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలుగుదేశం గెలువు ఖాయం కనుకనే ప్రశాంత్ కిషోర్ తమ దగ్గరకు వచ్చారని, జగన్ అవినీతికి గతంలో ఐఏఎస్ అధికారులు మాత్రమే జైల్కు వెళ్లారని జగన్ అక్రమాలకు ఈసారి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా జైల్కు వెళ్ళబోతున్నరని నక్కా ఆనందబాబు అన్నారు. విశ్వాసనీయత గురించి మాట్లాడే జగన్కు దానికి అర్థం కూడా తెలియదన్నారు. జగన్ సమావేశాలంటేనే జనం బెంబేలెత్తుతూ, ఛీత్కరించుకుంటున్నారని, రిలయన్స్ వారే వైఎస్ఆర్ మృాఎతికి కారకులని వారి సంస్థలపై దాడులు చేయించారని ఆరోపించారు. ఎత్తుకొని పెంచిన చిన్నాన్న పట్ల జగన్ వ్యవహార శైలి అందరికీ తెలిసిందేనన్నారు. శంఖుస్థాపన చేసిన కడప స్టీల్ ఫ్యాక్టరీ వునాది రాయికే పరిమితమైందని నక్కా ఆనందబాబు ఎద్దేవా చేశారు.

# ఆణిముత్యాలను అందిస్తాం

● ఆడుదాం ఆంధ్ర అందరి ఆట ● ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు

● క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్లో గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పండగ వాతావరణంలో క్రీడాసంబరాలు

● గుంటూరు జిల్లా నల్లపాడు వద్ద ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్లో ఆడుదాం ఆంధ్రా 2023 పోటీలను లాంఛనంగా ప్రారంభించిన సీఎం వైయస్.జగన్

● పోటీలు ప్రారంభ సూచికగా గాల్లో బెలూన్లు ఎగరేసిన ముఖ్యమంత్రి ● క్రీడాకారులతో ప్రమాణం చేయించిన ముఖ్యమంత్రి వైయస్.జగన్

● సచివాలయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రికెట్, బ్యాడ్మింటిన్, వాలీబాల్ బేసిక్ కిట్స్ అందించిన సీఎం



### ప్రతిభావంతుల ప్రోత్సహించేదిశగా...

ప్రభుత్వ ఉద్దేశం గ్రామాల్లో ఉన్న ఆణిముత్యాలను వెతకడం ఒకవేళ అలాంటి ప్రతిభావంతులు గ్రామ స్థాయిలో ఉంటే వారిని ఎవరూ పట్టించుకోకుండా వదిలే పరిస్థితి లేకుండా వారిని బాగా సానబెట్టి వజ్రంగా మలచి దేశానికి, అంతర్రాష్ట్రీయంగా మన పిల్లలను పరిచయం చేయడమే ముఖ్యమైన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయికి ఆ తర్వాత నియోజకవర్గ స్థాయికి టీమ్లు వస్తాయో ఆ స్థాయి నుంచి మన టీమ్లను చూసేందుకు, ఆణిముత్యాలను వెతికేందుకు ఏకంగా ప్రొఫెషనల్ లీగ్లో ఉన్న టీములన్నీ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తాయి. ఆ పిల్లలకు తోడ్పాటు ఇచ్చేందుకు, సాయంగా ఉండేందుకు వెతికే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడుగా ఉంటూ ఆణిముత్యాలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి టీములు ముందుకొచ్చాయి.

### అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్...

మీ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ విషెస్ మీ అన్నగా తెలియజేస్తూ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ, దేవుడి చల్లని దీవెనలు రాష్ట్రానికి, మనందరి ప్రభుత్వానికి, నా తమ్ముళ్లందరికీ ఉండాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అని సీఎం తన ప్రసంగం ముగించారు.

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్ర' ను గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్ లో సీఎం జగన్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులకు పంపిణీ చేయబోయే కిట్లను పంపిణీ చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. మొదలవుతున్న ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒకమైలు రాయిగా నిలబడిపోతుందని చెప్పడానికి గర్వపడుతున్నా. ఈరోజు నుంచి జరిగే ఈ కార్యక్రమం మరో 47 రోజులపాటు ఫిబ్రవరి 10వ తేదీ దాకా ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుంది. ఇవి అందరూ పాల్గొనే ఒక గొప్ప పండుగగా చరిత్రలో నిలబడిపోతుంది అని సీఎం జగన్ అన్నారు. ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం వెనుక మన ప్రభుత్వానికి రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయని సీఎం జగన్ చెప్పారు. గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే.. వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతాయనేది రెండో ఉద్దేశమని సీఎం జగన్ చెప్పారు. ఈ రెండు ప్రధానమైన ఉద్దేశాలను అచీవ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం వివరించారు.

**ఆడుదాం ఆంధ్రా – రెండు ముఖ్య ఉద్దేశాలు** : ఈ కార్యక్రమం ద్వారా రెండు ప్రధానమైన ఉద్దేశాలు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా అచీవ్ చేయాలని ప్రయత్నిస్తోంది. ఒకటి ప్రతి ఊరిలోనూ జరిగే ఈ కార్యక్రమం. ప్రతి ఊర్లోనూ వ్యాయామం, క్రీడలు వల్ల ప్రతి మనిషి ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుంది, ఇది ఎంత అవసరం అన్న విషయాన్ని ప్రతి గ్రామంలోనూ ఒక అవేర్నెస్ ప్రోగ్రామ్గా ఉపయోగపడుతుంది. ఇవాళ ఆరోగ్యం సరిగా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడలు ఎంత అవసరం అని తెలియజెప్పడానికి ఒక క్యాంపెయిన్గా ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా కచ్చితంగా ఎక్సర్సైజులు చేయడం వల్ల బ్లడ్ ప్రెజర్లాంటివి కంట్రోల్లో ఉంచగలుగుతాం. టైప్2 డయాబెటిస్ లాంటివి నిరోధించడంలో క్రీడలు క్రియాశీలకంగా పని చేస్తాయి. వ్యాయామం అన్నది ఎంత ముఖ్యమో ప్రతి అడుగులోనూ కనిపిస్తుంది. విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ హెల్త్ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా గ్రామ స్థాయిలోనే ప్రివెంటివ్ కేర్మీద దేశం మొత్తం గర్వపడేలా ఎప్పుడూ పడని అడుగులు మన రాష్ట్రంలో పడుతున్నాయి. దులో భాగంగానే వ్యాయామం ఎంతో అవసరం అన్నది కూడా గ్రామస్థాయిలోకి మెసేజ్ తీసుకొనిపోయే ఒక గొప్ప కార్యక్రమం ఇది. ఈ రోజు బీపీ ఎక్కువయిందంటే గుండెకు సంబంధించిన వివిధ రకాల రోగాలు వస్తాయి. షుగర్ ఎక్కువైనా కిడ్నీకి సంబంధించిన రకరకాల రోగాలు వస్తాయి. బ్లడ్ ప్రెజర్ ఎక్కువగా ఉంటే న్యూరాలజీకి సంబంధించిన రోగాలు వస్తాయి. ఇటువంటివన్నీ కంట్రోల్లో ఉండాలి అంటే, రాకుండా జాగ్రత్తలు పడాలంటే కచ్చితంగా గ్రామ స్థాయిలో వ్యాయామం, క్రీడలు అన్నవి ఎంతో అవసరమైన కార్యక్రమంగా ప్రభుత్వం గట్టిగా భావిస్తోంది. కాబట్టే గ్రామ స్థాయి నుంచే ఈ కార్యక్రమానికి అడుగులు వేగంగా వేయిస్తున్నాం. ప్రభుత్వం యొక్క రెండో ఆబ్జెక్టివ్.. స్పోర్ట్స్ ఆడించే కార్యక్రమం సచివాలయం నుంచి మొదలు పెడితే.. మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, దాని తర్వాత జిల్లా స్థాయి, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పోటీలన్నీ నిర్వహించడం జరుగుతుంది.

**ప్రఖ్యాత సంస్థలూ భాగస్వామ్యంగా** : క్రికెట్కు సంబంధించి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకొచ్చింది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు వాళ్లు కూడా ముందుకొచ్చారు. నియోజకవర్గ స్థాయి నుంచి మనం ఆడే ఆటను చూసేందుకు వీళ్లంగా ప్రొఫెసనల్ లెవల్లో పార్టిసిపేట్ చేస్తారు. ప్రతిభావంతులను వెదికి, అలా వెదికిన వారిని ఇంకా పై స్థాయిలో మెరుగులు దిద్ది వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీసుకునిపోయేందుకు తోడుగా ఉంటూ అడుగులు వేయిస్తారు. బ్యాడ్మింటన్కు సంబంధించి నాతోపాటు ఇక్కడే శ్రీకాంత్ ఉన్నాడు. సింధు కూడా ఇందులో భాగం కావడానికి ముందుకొచ్చింది. వీళ్లకు మన రాష్ట్రంలో ఒకరికి విశాఖలో ల్యాండ్, ఇంకొకరికి తిరుపతిలో ఇచ్చాం. బ్యాడ్మింటన్ అకాడమీస్ కూడా అక్కడ వీళ్లు స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోంది. వీళ్లు కూడా మెంటార్లుగా మన ట్యాలెంట్ను గుర్తించడంలో, అలా గుర్తించిన వారిని సానపట్టి వజ్రాలుగా మలచడంలో మన పిల్లలందరికీ తోడుగా ఉండేందుకు ముందుకు రావడం సంతోషకరం. వాలీబాల్కు సంబంధించి ప్రైమ్ వాలీబాల్, కబడ్డీకి సంబంధించి ప్రో కబడ్డీ ఆర్గనైజర్లు ముందుకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో వీళ్లంతా కలిసి పని చేస్తారు. టాలెంట్ హంట్లో వీళ్లంగా భాగస్వామ్యులవుతారు. ఈ కార్యక్రమం ఇక మీదట నుంచి ప్రతి సంవత్సరం కూడా జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఇదే మాసాల్లో ఇదే మాదిరిగా గ్రామస్థాయి నుంచి మొదలై, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఇదే రకమైన పోటీలు జరుగుతాయి. దీనివల్ల గ్రామాల్లో అవేర్నెస్ క్రియేట్ అవుతుంది. ఒకవైపు ఆరోగ్యపరమైన అవేర్నెస్, మరో రకంగా టాలెంట్ హంట్ కార్యక్రమం కూడా గ్రామస్థాయిలో చర్చనీయాంశమవుతుంది. దీనివల్ల మరిన్ని ఆణిముత్యాలు మన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన రాష్ట్రం నుంచి కనిపించే కార్యక్రమం జరుగుతుంది. సచివాలయం స్థాయి, మండల స్థాయి నుంచి కిట్లు ఇవ్వడం జరుగుతోంది. మండలస్థాయిలో గెల్చిన వారికి నియోజకవర్గ స్థాయిలో ఆడడం కోసం వీరికి....నియోజకవర్గ స్థాయి నుంచి ప్రొఫెషనల్ కిట్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఇకపై ప్రతి సంవత్సరం జరుగుతుంది. ఇదే మాదిరిగా ప్రతి సంవత్సరం కిట్లు ఇస్తూ మన పిల్లల్ని ప్రోత్సహించే కార్యక్రమం జరుగుతుంది.

## మంగళగిరి నియోజకవర్గంలో లోకేష్ పర్యటన



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ యువనేత నారా లోకేష్ గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని ఉండవల్లి నివాసానికి లోకేష్ బయల్దేరారు. బుధవారం నుంచి మంగళగిరి నియోజకవర్గంలో లోకేష్ పర్యటించనున్నారు. మంగళగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేతల విస్తృాఎత స్థాయి సమావేశం జరగనుంది. తాడేపల్లిలోని ఫంక్షన్ హాల్లో టీడీపీ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

## మితిమీరిన అహంకారంతో ప్రజల తిరుగుబాటు

**టీడీపీ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : నిశ్శబ్ద విప్లవం బహిరంగ విప్లవమవుతోందని టీడీపీ మాజీ మంత్రి యనమల రామకృాఎష్ణుడు అన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా నిశ్శబ్దంగా ఉన్నారని భావించారని, జగన్ రెడ్డి దోపిడీ, మితిమీరిన అహంకారంతో ప్రజల తిరుగుబాటు బహిరంగమవుతోందన్నారు. తొలుత జగన్ రెడ్డి చేతకాని పాలనపై సొంత ఎంపీ రఘురామకృాఎష్ణమ రాజు బయటపెట్టారని, తర్వాత ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగరేశారని యనమల విమర్శించారు. పంచాయతీల్లోని సమస్యలపై ఎంపీటీసీలు, సర్పంచులు గళం విప్పి నిలదీశారని, అభ్యర్థుల మార్పు నిర్ణయాలతో ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సైతం ధిక్కార స్వరం వినిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వ అరాచకాలు, ధరల బాదుడు, పన్నుల మోత, ఇసుక, మద్యం వంటి అంశాలపై నిశ్శబ్దంగా ఉన్న సామాన్యులు గేరు మార్చి స్వరం విప్పుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసినందుకు అంగన్వాడీ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, వాలంటీర్లు, మున్సిపల్ ఉద్యోగులు రోడ్డెక్కి సమరశంఖం పూరించారని యనమల పేర్కొన్నారు.

## అంగన్వాడీల సమ్మెపై జగన్ ప్రభుత్వం స్పందించాలి

**మాజీ మంత్రి పీతల సుజాత**



తూర్పుగోదావరి జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : అంగన్వాడీల సమ్మెపై జగన్ ప్రభుత్వం స్పందించాలని టీడీపీ మాజీ మంత్రి పీతల సుజాత డిమాండ్ చేశారు. రంగంపేట మండలంలో అంగన్వాడీ టీచర్ వుష్పకుమారిని లైంగికంగా వేధించిన వైసీపీ ఎంపీటీసీ గోలి వెంకట కృాఎష్ణను కఠినంగా శిక్షించాలని పీతల సుజాత అన్నారు. బాధితురాలు వుష్పకుమారికి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. వైసీపీ పాలనలో దళితులకు, మహిళలకు రక్షణ కరువైందని ఆమె మండిపడ్డారు.

## నమ్మకద్రోహానికి ప్రతిరూపం జగన్

**మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



పల్నాడు జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : నమ్మకద్రోహానికి ప్రతిరూపం జగన్ రెడ్డి అని మాజీ మంత్రి ప్రత్తిపాటి వుల్లారావు పేర్కొన్నారు. వాడుకుని వదిలేయడం జగన్ నైజమన్నారు. 57 నెలల పాలనలో అన్ని వర్గాలనూ జగన్ రెడ్డి మోసం చేశారన్నారు. చిన్నాన్నను చంపినవాళ్లను.. కాపాడుతున్న జగన్ను ఏం అనాలని ప్రశ్నించారు. జగన్ను నమ్మిన ఉద్యోగులు, కార్మికుల అందరికీ మిగిలింది నయవంచనేనని ప్రత్తిపాటి వుల్లారావు అన్నారు. చివరకు తనవెంట నడిచిన ఎమ్మెల్యేలను కూడా మోసం చేసిన ఘనుడు జగన్ అని పేర్కొన్నారు. అమరావతి రైతుల్ని నమ్మించి జగన్ రోడ్డు పాలు చేశాడన్నారు. పేద ప్రజలు, నిరుద్యోగుల్ని మోసం చేసి, ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారన్నారు. దళితులు, బీసీలను నమ్మించి గొంతుకోసి వాళ్లకు అన్యాయం చేశారని ప్రత్తిపాటి వుల్లారావు విమర్శించారు.

## శ్రీకాకుళంలో యువగళం విజయోత్సవ బైక్ ర్యాలీ



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎంపీ కింజరావు రామ్మోహన్ నాయుడు అధ్వర్యంలో మంగళవారం యువగళం విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. 10 వేలకు పైగా ద్విచక్ర వాహనాలతో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. కోటబొమ్మాళి నుంచి నందిగాం మండలం కావుతెంబూరు వరకు ర్యాలీ నిర్వహించారు. సుమారుగా 6 కిలోమీటర్ల మేర పసువు మయమైంది. కావుతెంబూరు వేదికగా అచ్చెన్నాయుడు, రాంమోహన్ నాయుడు సమక్షంలో టీడీపీలో ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు చేరారు.

## ఏపీలో అస్సలు ప్రభుత్వం ఉందా?

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శలు గుప్పించారు. ఏపీలో అస్సలు ప్రభుత్వం ఉందా? అంటూ సీఎం జగన్పై సీపీఎం నేత శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో అస్సలు ప్రభుత్వం ఉందా? అనే అనుమానం వస్తుంది. సీఎం జగన్ నా అక్కచెల్లెమ్మలు అంటుంటారు. 15 రోజులుగా అంగన్ వాడీ ఆడబిడ్డలు రోడ్డు ఎక్కితే పట్టించుకోరు. ఏపీలో 30 లక్షల మంది తల్లులు, పిల్లలకి పౌష్టికాహారం అందడం లేదు. మా నమ్మకం నువ్వే అంటారు. ఇదేనా నమ్మకం. అన్ని విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులు సమ్మెలకు దిగుతున్నా పట్టించుకోరు. ప్రభుత్వం వద్ద డబ్బులు ఉన్నాయి. లేకుంటే రూ.20 వేల కోట్లతో స్మార్ట్ మీటర్లు ఎలా పెడుతున్నారు. అది కూడా అదానీకి అప్పగించారు. కరెంటు బిల్లులకంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తూ జనం మాడు పగులగొడుతున్నారని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులు సమ్మె సైరన్



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది నిరవధిక సమ్మెకు దిగారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలువునిచ్చారు. దాదావు 50 వేల మంది సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ. 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ గుంటూరు జిల్లా మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఆందోళనకు దిగారు. మంగళగిరి, తాడేపల్లిలోని నగరపాలక సంస్థ కార్యాలయాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళగిరిలో బలవంతంగా చెత్తను తరలించేందుకు అధికారులు యత్నిస్తుండగా కార్మికులు అడ్డుకున్నారు. ట్రాక్టర్లోని చెత్తను రోడ్డుపై పడేసి నిరసన తెలిపారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ తమకు ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇవ్వడం వల్లే ఆయనకి ఓట్లు వేసి గెలిపించామని, మాట తప్పితే ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తామని కార్మికులు హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులంటే ఎంతో ప్రేమాభిమానాలు కురిపించి, వారు చేస్తున్న వృాఎత్తిపట్ల ఎంతో గౌరవం ప్రదర్శించిన సీఎం జగన్ గత నాలుగున్నరేళ్లలో తమకు ఏం చేశారని వాళ్లు ప్రశ్నిస్తున్నారు. కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తులు అరణ్యరోదనగానే మిగిలాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. వురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో చుట్టూ ఉన్న గ్రామాలను విలీనం చేయడంతో నగరాల, పట్టణాల విస్తీర్ణం పెరిగింది. అదే స్థాయిలో కార్మికుల సంఖ్యను పెంచడం లేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్రమైన పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. కార్మికుల సంఖ్యను పెంచాలన్న వారి డిమాండ్ను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పెరిగిన పని ఒత్తిడి మేరకు వేతనమైనా పెంచారా అంటే అదీ లేదు. ఒక్కో కార్మికుడికి రూ.15 వేల వేతనం ఇస్తున్నారు. ఆరోగ్య భత్యం (హెల్త్ ఎలవెన్స్) కింద ఇచ్చే రూ.6 వేలను కరోనా తరువాత ప్రభుత్వం నిలిపి వేయడంతో కార్మికులు ఆందోళన చేసి తిరిగి సాధించుకోవాల్సి వచ్చింది.

## ఏపీలో అంబేద్కర్ మెచ్చిన పాలన

● డిప్యూటీ సీఎం రాజన్న దొర ● రాష్ట్ర చరిత్రలో సామాజిక సాధికార యాత్ర నిలిచిపోతుంది : మంత్రి మేరుగ నాగార్జున

● కోవూరు నియోజకవర్గంలోని నార్తురాజుపాలెంలో సామాజిక సాధికార బస్సు యాత్ర

● టీడీపీ కళ్లకు కనిపించడం లేదా? : ఎమ్మెల్సీ పోతుల సునీత



నెల్లూరు జిల్లా నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం జగన్ బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసి భరోసా కల్పించారు. చేసిన మేలును వివరించేందుకు మంగళవారం కోవూరు నియోజకవర్గంలోని నార్తురాజుపాలెంలో సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహించారు. సామాజిక సాధికార యాత్ర మధ్యాహ్నం టపాతోపు వద్ద నుంచి ప్రారంభమైంది. అక్కడ నుంచి రాజుపాలెం సెంటర్కు చేరుకుంది. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. రీజినల్ కో–ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, ఉపముఖ్యమంత్రి పీ రాజన్నదొర, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, నెల్లూరు నగర ఎమ్మెల్యే పీ అనిల్కుమార్యాదవ్, ప్రముఖ సినీనటుడు అలీ, ఇతర నేతలు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా స్ఫూర్తిని కొనసాగిస్తాం

● ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా ● జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

● విజయవాడలో రంగా వర్ధంతి సందర్భంగా నివాళి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వంగవీటి మోహన్ రంగా 35వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం చెరువు సెంటర్ వద్ద జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ నిర్వహించిన ఈ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని రంగా విగ్రహానికి వూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు మరియు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా అని, నిత్యం పేద సామాన్య ప్రజల అభివృాఎద్ధి సంక్షేమం కోసం కృాఎషి చేశారన్నారు. పదవులు కన్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అధిక ప్రాధాన్యత ఇచ్చారని, వారి స్ఫూర్తితో పేద సామాన్య వర్గాల అభివృాఎద్ధి కోసం తప్పక కృాఎషి చేస్తామని తెలియజేశారు. 'ప్రజలకు అంకితమై సమాజానికి మేలు చేయాలన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సమాజం కోసం, ప్రజల కోసం ఆయన నిలబడిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సమాజంలోని ప్రతి పేదవాడిలో సంతోషం నింపే విధంగా జనసేన పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. అనంతరం పేదలకు వస్త్రాలు, పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, పోతిన వెంకట మహేష్, సెంట్రల్ నియోజకవర్గ సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బొలిశెట్టి వంశీకృాఎష్ణ, డివిజన్ అధ్యక్షులు మల్లెపు విజయలక్ష్మి ,బొమ్మ రాంబాబు ,తిరుపతి అనూష ,తమ్మిన లీలా కరుణాకర్ ,ఏలూరు సాయి శరత్ ,కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, సోమీ గోవింద్, నల్లబెల్లి కనకారావు ,రెడ్డిపల్లి గంగాధర్ ,సయ్యద్ ముబీనా, కూరాకుల సురేష్, వి హరిప్రసాద్ ,చందు శివరామకృాఎష్ణ ,నాగరాజు, నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాదం వెన్నా శివశంకర్, నగర కమిటీ శనివారపు శివ గన్ను శంకర్ బొట్టా సాయి చిరంజీవి యువత లక్కం శ్యాంప్రసాద్ సోడిశెట్టి కృాఎష్ణ ప్రసాద్ వులిచేరి రమేష్, లీగల్ సెల్ గంజి పవన్ కుమార్, కేసన్ మూర్తి నాంచారయ్య బొప్పన శాంసంగ్ పైల పవన్ బొబ్బురి కొండ చిట్టి నగర్ శ్రీ నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ సభ్యులు పోతిన సాంబశివరావు కోకా సాయి పిల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

## రంగా పేరుతో రాజకీయాలా

**మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : మాజీమంత్రి పేర్ని నానిపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హాట్ కామెంట్స్ చేశారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా వర్ధంతికి రాజకీయ రంగు వులిమారని పేర్ని నానిపై మండిపడ్డారు. రంగా అభిమానులు డీజే పర్మిషన్ అడిగితే ఇవ్వరా అని ప్రశ్నించారు. పేర్ని నాని కొడుకు డీజేతో ఊరంతా తిరగి రంగా విగ్రహాలకు దండలు వేస్తాడా అని నిలదీశారు. పేర్ని నాని ఏ నాడైనా రంగా విగ్రహానికి వూలమాలలు వేసి నివాళులర్పించాడా అని ప్రశ్నించారు. నాడు రంగా మరణాంతరం నవకళా సెంటర్ ప్రస్తుతం ఉన్న రంగా విగ్రహ ఏర్పాటుని అడ్డుకున్నది ఎవరని నిలదీశారు. రంగా విగ్రహ దిమ్మను తొలగించినది మీ తండ్రి పేర్ని కృాఎష్ణమూర్తి కాదా అని నిలదీశారు. నేడు రంగా పేరుతో రాజకీయం చేస్తుండటం సిగ్గుగా లేదా అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 27 డిసెంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 66

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహళ పాడ్యమి తె.5.33, ఆర్ద్ర రా 11.05, వర్జ్యం 6.53 నుంచి 8.33 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.35 నుంచి 12.19 వరకు

# ప్రధాని మోడీతో సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారి ప్రధానితో సమావేశం
- విభజన హామీలు, పెండింగ్ నిధులపై చర్చ?
- వివిధ అంశాలపై ప్రధానికి నివేదిక ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

7లో



తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తొలిసారిగా దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను వారు ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి తమిళసై?

- తెలంగాణ గవర్నర్‌గా తప్పించే అవకాశాలు
- బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం
- తమిళసై స్థానంలో గవర్నర్‌గా రిటైర్డ్ ఐపీఎస్
- తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా తమిళసైకి అవకాశం

తెలంగాణ గవర్నర్‌గా 2019 సెప్టెంబరులో తమిళిసై నియామకం అయ్యారు. అంతకుముందు ఆమె వ్యవహరించారు. ఈ నెల ప్రారంభంలో వెలువడిన ఎన్నికల్లో సంచలనం ఫలితం వచ్చిన తెలంగాణలో మరో కీలక మార్పు చోటుచేసుకోనుందా..? రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై డేగ కన్ను వేసేందుకు కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయేనుందా..? వచ్చే లోక్ సభ ఎన్నికల ముందు కీలక పరిణామం జరగనుందా? ఇదే తరహా ఊహాగానాలు వెలువడుతున్నాయి. అనూహ్యంగా రాష్ట్ర గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా, తమిళిసై నాలుగేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. మరోవైపు 2024 ఏప్రిల్ లో జరిగే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆమె భావిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకనే తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేయాలనుకుంటున్నారని అంటున్నారు.

6లో




# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ

- ఖైబర్ పఖ్తుంఖ్వా నుంచి సవీరా పర్కాశ్ పోటీ
- ఈసీ 5శాతం మహిళల పోటీకి అవకాశం
- దీంతో పీకే-25 స్థానానికి నామినేషన్ దాఖలు
- ఎవరీ డా.సవీరా పర్కాశ్? అంటూ నెటిజన్ల ఆరాలు
- అనూహ్యంగా పెరుగుతున్న మద్దతు వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు

6లో




# నేడే సింగరేణి ఎన్నికలు



- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- రెండు సంఘాల మధ్యనే ప్రధాన పోటీ
- ఐఎన్‌టియూసీకి టీబీజీకేఎస్ అడ్డుకట్ట..?

7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఆణిముత్యాలను అందిస్తాం

## ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలు




2లో

- ఆడుదాం ఆంధ్ర అందరి ఆట
- క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్
- పండగ వాతావరణంగా క్రీడాసంబరాలు ఆంధ్రా 2023 పోటీలను
- లాంఛనంగా ప్రారంభించిన సీఎం వైయస్.జగన్
- పోటీలు ప్రారంభ సూచికగా గాల్లో బెలూన్లు ఎగరేసిన ముఖ్యమంత్రి
- క్రీడాకారులతో ప్రమాణం చేయించిన సిఎం వైయస్.జగన్
- క్రీడాకారులకు కిట్లు అందించిన సీఎం

దేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్ర' ను గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్ లో సీఎం జగన్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులకు పంపిణీ చేయబోయే కిట్లను పంపిణీ చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. మొదలవుతున్న ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒకమైలు రాయిగా నిలబడిపోతుందని చెప్పడానికి గర్వపడుతున్నా. ఈరోజు నుంచి జరిగే ఈ కార్యక్రమం మరో 47 రోజులపాటు ఫిబ్రవరి 10వ తేదీ దాకా ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుంది. ఇవి అందరూ పాల్గొనే ఒక గొప్ప పండుగగా చరిత్రలో నిలబడిపోతుంది అని సీఎం జగన్ అన్నారు.

## అంతా ఇంతే!





గ్యారెంటీలు వాళ్లవి నిధులేమో మనవి సార్

# ప్రైమరీ హెల్త్ సెంటర్లను బలోపేతం చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు సమర్థవంతంగా కృషి చేయాలి
- పల్లె దవాఖాన, బస్తీ దవాఖానల పనితీరు మెరుగుపరుచుకోవాలి
- మాత శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలి
- అర్హులైన నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇచ్చి సహజ డెలివరీలు జరిగేలా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చొరవ చూపాలి
- టీబీ , కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలి
- గ్రామ సభల ద్వారా అవగాహన నిర్వహించాలి
- నేషనల్ హెల్త్ మిషన్‌పై ఉన్నత స్థాయి సమీక్షలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు ఆదేశం

7లో



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమీక్షలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు.



స్థానిక అన్నమయ్య భవనంలో మంగళవారం ధర్మకర్త మండలి సమావేశం అనంతరం శ్రీ భగవద్గీత, స్థానిక ఆలయాల క్యాలెండర్లు, గోవింద కోటి పుస్తకాలను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
27 డిసెంబర్ 2023



సంపాదకీయం
editpage@suryaa.com

# దేశీయ విశ్వవిద్యాలయాల పునరుజ్జీవనం అసాధ్యమా!

ప్రపంచవ్యాప్తంగా 23,625 యూనివర్సిటీలు ఉన్నత విద్యాబోధనలో నిమగ్నమై ఉండగా, మన భారతావనిలో 1,114 విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యా వితరణ సేవలో పుణీతం అవుతున్నాయి. ప్రపంచ స్థాయి నాణ్యమైన 1,000 యూనివర్సిటీ ర్యాంకింగ్‌ల జాబితాలో మన దేశానికి చెందిన 91 యూనివర్సిటీలకు మాత్రమే చోటు దక్కడం గమనించాలి. దేశంలోని ఐఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఎన్ఐటీలు లాంటివి మినహాయిస్తే అధిక శాతం విశ్వవిద్యాలయాలు నాణ్యాతాలోపంతో ఉన్నత విద్యాబోధనలో నీళ్లు నములుతున్నాయి. దేశీయ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన బోధనలు, పరిశోధనలు, సృజనశీల ఆవిష్కరణలు, విలక్షణ ఆలోచనలు మృగ్యం అయ్యాయనే వాదనలు నానాటికీ బలపడుతున్నాయి. డిజిటల్ యుగంలో భూగోళమే కుగ్రామమైన వేళ మన యువత అంతర్జాతీయ స్థాయి విజ్ఞానం, నైపుణ్యాలను పొందడానికి మన విశ్వవిద్యాలయాలు ఇకనైనా మొద్దు నిద్రనుమాని యువభారతాన్ని నైపుణ్య అండగా మార్చాలని విద్యాధికులు కోరుతున్నారు.

నాణ్యతలోపంతో మూర్ఛబోయిన మన ఉన్నత విద్యా సంస్థలను పునరుజ్జీవింపజేయడానికి ఉన్నతాధికారులు వీరహనుమలుగా మారి సంస్కరణల సంజీవనిని తెచ్చి ఉపయోగించాల్సిందే. నాణ్యమైన అధ్యాపకులు/శాస్త్రవేత్తలు, డిజిటల్ బోధనాపరమైన పద్ధతులు, ప్రయోగశాల నైపుణ్యాల పెంపు, ప్రమాణాలతో కూడిన పరిశోధనలు, సృజన పోషణలు, ఇన్నోవేషన్ కొత్త కాంతులు, సమకాలీన పాఠ్యాంశాల నిర్ణయం లాంటి అంశాల్లో సకారాత్మక మార్పులు తక్షణమే తీసుకురావాలి. యూనివర్సిటీ విద్యను పూర్తి చేసిన విద్యార్థులే మన విశ్వవిద్యాలయాల ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్స్ కావాలి. ప్రాంగణ నియామకాలకు బహుళజాతి కంపెనీలు యూనివర్సిటీ ద్వారాల వద్ద క్యూ కట్టాలి. కొన్ని మినహా అధిక శాతం మన దేశీయ విశ్వవిద్యాలయాలు అర్హత కలిగిన బోధనా సిబ్బంది కొరత, మౌళిక వనరుల లేమి, ప్రయోగశాలల దుస్థితులు, పరిశోధనలకు మంగళం పాడడం లాంటి పలు సమస్యల వలయంలో చిక్కి సతమతం అవుతున్నాయి.

నేడు సాంప్రదాయ బోధనా పద్ధతులకు బదులుగా డిజిటల్ టెక్నాలజీ బోధనలు, ప్రపంచ పోటీ తట్టుకునే యువ మేధను తయారు చేయడం, ప్రయోగశాల నైపుణ్యాలకు పెద్ద పీట వేయడం, యూనివర్సిటీ ప్రాంగణాలనుఅంతర్జాతీయ స్థాయి సంస్థలుగా పునరుజ్జీవింపజేయడం, నాణ్యత కలిగిన పరిశోధనా పత్రాలను ప్రచురించడం, క్రియేటివిటీ కిటికీలు తెరవడం, ఇన్నోవేషన్‌ను ఆహ్వానించడం, క్రిటికల్ థింకింగ్‌కు పట్టం కట్టడం, అనలిటికల్ స్కిల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఆధునిక టెక్నాలజీ వాడకంలో ముందు నిలపడం లాంటి పలు సంస్కరణలు సత్వరమే తీసుకురావాలి. అర్హతలేని అవుట్‌డేటెడ్ అధ్యాపకులను పక్కకు నెట్టి, నవ్య నైపుణ్యశీలురైన డిజిటల్ యుగపు ఆచార్యులను ఆహ్వానించి యూనివర్సిటీలను సరస్వతి కోవెలలుగా మార్చడానికి తొలి అడుగు నేడే పడాలి. జ్ఞాపక శక్తితో పాటు విశ్లేషణాత్మక సామర్థ్యం, సృజనశీల చిరునామా కలిగిన యువ మేధను తయారు చేసే కేంద్రాలుగా యూనివర్సిటీలు మారాలి. ప్రపంచం గర్వించే పరిశోధ నాలయాలుగా మన యూనివర్సిటీలు పేరు తెచ్చుకోవాలి. విదేశీ విద్యార్థులు మన యూనివర్సిటీల్లో చేరడానికి పోటీ పడాలి. అర్థవంతమైన, అత్యాధునిక, విలక్షణ, అవసర పరిశోధనలు మేధో హక్కులను (పేటెంట్స్) పొందే స్థాయికి మన యూనివర్సిటీలు చేరాలి. మన పరిశోధనా పత్రాలకు ప్రపంచ శాస్త్రజ్ఞులు సలాం కొట్టే స్థాయి రావాలి.

ప్రైవేట్ యూనివర్సిటీలు, కళాశాలలు పుట్టగొడుగుల్లా రావడంతో వ్యాపార ధోరణి పెరుగుతూ లాభాల్లో పోటీ పడుతున్నాయి. విద్యా విలువలు వెనుక వరసకు చేరాయి. యూనివర్సిటీలు లాభాల పంట పండించే పరిశ్రమలుగా మారాయి. సామాజిక చైతన్యం తీసుకురావలసిన యూనివర్సిటీలు, నిరుద్యోగులను తయారు చేసే కార్మాగారాలుగా మారుతున్నాయి. నిధుల కొరత పేరుతో బాధ్యతలను మరిచి సర్దుకు పోవలసిన దుస్థితి రావడం రేపటి యువభారతానికి శాపంగా మారనుంది. పరిశ్రమలతో అనుసంధానం కావలసిన యూనివర్సిటీలు అనాథలుగా మారుతుండడం విచారకరం. డిజిటల్ రంగంలో రాణించడంతో, విద్యా బోధనలో అప్‌డేటెడ్ సంస్కరణలు తేవడం, నాణ్యమైన పరిశోధనా కేంద్రాలుగా మారడానికి, సమాజ సమస్యలకు తగు పరిష్కారాలు ప్రతిపాదించడం, రేపటి టెక్నోక్రాట్లను తయారు చేయడం, ప్రపంచ యువత మన యూనివర్సిటీల్లో అడ్మిషన్లకు ఉవ్విళ్లూరడానికి అవసరమైన సంస్కరణలు తీసుకువచ్చి మన అవుట్‌డేటెడ్ విశ్వవిద్యాలయాలను సత్వరమే పునరుజ్జీవన దిశగా వడివడిగా అడుగులు పడాలి. మన యువభారతానికి నాణ్యమైన నైపుణ్య యూనివర్సిటీ విద్య అందితేనే ప్రపంచ యవనికపై భారత యూనివర్సిటీలు జ్ఞానకాంతులు పంచే కేంద్రాలుగా మారతాయని కళ్లు తెరిచి యువభారతాన్ని నైపుణ్య భారతంగా మార్చుదాం.

# కోవిడ్ భయం వీడాలి....జాగ్రత్తలు పాటించాలి

ఆరోగ్యశాఖ వర్గాల పేర్కొన్న ప్రకారం దేశవ్యాప్తంగా గురువారం వారం వరకు 22 కొత్త జెయన్.1 కేసులు నమోదయ్యాయి.గోవాలో 21 మరియు కేరళలో ఒకటి నమోదయ్యాయి. ఆందోళన చెంద వలసిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా పెరుగుతున్న కోవిడ్ వేరియంట్ జె.యన్1 గురించి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు డిసెంబర్ 20 తేదీ నాడు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) సలహా ఇచ్చింది. ఇప్పటికే జెయన్.1 కేసులు భారతదేశం, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్‌తో సహా అనేక దేశాలలో బయటపడ్డాయి. ఈ వేరియంట్ కోవిడ్-19 వ్యాధికి కారణమయ్యే వైరస్ ఒమిక్రన్ లేదా సార్స్-కోవ్-2 యొక్క బి.1.1.529 రూపాంతరంగా బిఎ.2.86 వర్గానికి చెందిందని దాని మాతృ వంశం బిఎ.2.86తో పోల్చితే జెఎన్.1 స్పైక్ ప్రోటీన్‌లో అదనపు మ్యుటేషన్ (యల్ 455యస్ మ్యుటేషన్)ని కలిగి ఉందని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా జెయన్.1 ద్వారా ప్రపంచ ప్రజారోగ్యానికి ఎదురయ్యే ప్రమాదం ప్రస్తుతం తక్కువగా ఉందని డబ్ల్యు హెచ్ ఒ అంచనా వేసింది. ప్రస్తుత వ్యాక్సిన్‌లు తీవ్రమైన వ్యాధుల నుండి మరియు జెయన్.1 మరియు సార్స్-కోవ్-2 యొక్క ఇతర సర్క్యులేటింగ్ వేరియంట్‌ల నుండి రక్షణను కొనసాగిస్తున్నాయని మరణాలు తగ్గిస్తాయని తెలిపింది. కోవిడ్-19 అనేది శ్వాసకోశ వ్యాధి మాత్రమే కాదని ఇన్ఫ్లుఎంజా, ఆర్.యస్.వి (రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్) మరియు సాధారణ బాల్య న్యుమోనియా కేసులు పెరగొచ్చని తెలిపింది. కోవిడ్-19కి కారణమయ్యే కరోనావైరస్ యొక్క జెయన్.1 అనే కొత్త ఉప-వేరియంట్, కేరళలోని ఒక మహిళలో గుర్తించబడింది, ఆందోళనలను లేవనెత్తింది మరియు వైరల్ వ్యాధికి వ్యతిరేకంగా పోరాటంలో నిరంతరం అప్రమత్తంగా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ఈ వైరస్ సార్స్-కొవ్-2 యొక్క ఓమిక్రాన్ సబ్‌వేరియంట్ బిఎ.2.86, (పిరోలా అని కూడా పిలుస్తారు) యొక్క రూపాంతరం. జెయన్.1 అనేది బిఎ.2.86 వేరియంట్‌తో దగ్గరి సంబంధం కలిగి ఉంది.ఇది ఇటీవల అమెరికా మరియు చైనాలో కనుగొనబడింది. దాని స్పైక్ ప్రోటీన్‌పై అదనపు మ్యుటేషన్‌ను కలిగి ఉంటుంది. వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందడానికి మరియు రోగనిరోధక శక్తిని తప్పించుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంది, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న పరిస్థితులకు ప్రతిస్పందనగా నిరంతర పర్యవేక్షణ మరియు జాగ్రత్త అవసరాన్ని నొక్కి చెప్పుతుంది. తాజా కరోనావైరస్ సబ్‌వేరియంట్ జెయన్.1 గురించి ఐయంఎ కోవిడ్ టాస్క్ ఫోర్స్ డాక్టర్ రాజీవ్ జయదేవన్ గురువారం మాట్లాడుతూ వృద్ధాప్యం, బహుళ కోమోర్బిడిటీలు ఉన్నవారికి ఈ కొత్త జాతి సమస్యాత్మకంగా ఉంటుందని అన్నారు. రాజస్థాన్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ వైస్, ఛాన్సలర్ డా. సుధీర్ భండారీ దేశంలో బలమైన టీకా కార్యక్రమం కారణంగా కొత్త వేరియంట్ జెయన్.1 గురించి భయపడవద్దని తోటి పౌరులను కోరారు. కోవిడ్-19 లక్షణాలు అన్ని రకాలుగా స్థిరంగా ఉంటాయి. అమెరికన్ హెల్త్ ఏజెన్సీ సిడిసి యొక్క సూచన ప్రకారం, జెయన్.1 కరోనావైరస్ వేరియంట్ ఇతర వైవిధ్యాలతో పోలిస్తే విభిన్న లక్షణాలను ప్రేరేపించవచ్చు లేదా ప్రేరేపించకపోవచ్చు. దీని యొక్క లక్షణాలు జ్వరం, ముక్కు కారటం, గొంతు నొప్పి, తలనొప్పి మరియు తేలికపాటి జీర్ణశయాంతర సమస్యలు ఉంటాయి. భారతదేశంలో కరోనావైరస్ ఇన్ఫెక్షన్ల పెరుగుదల మధ్య ప్రయాణికుల కోసం విమానాశ్రయాలలో కోవిడ్ -19 కోసం ఆర్టీ-పిసియార్ పరీక్షను తప్పనిసరి చేయడానికి ఇప్పటివరకు ఎటువంటి ప్రణాళిక లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు గురువారం తెలిపాయి.

**జనక మోహన రావు, 8247045230**

# శ్వేదపత్రం కాదు ఆత్మవిమర్శ ఎంతో ముఖ్యం

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్**
**9290826988**

■ ప్రజాస్వామ్యంలో ప్రజలను భాగస్వాములను చేయడానికి శ్వేత పత్రం ■ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం, నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం ■ డి.ఎస్సీ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూపులు ■ భాష పండితులకు పదోన్నతులు హామీకి ఆరు సంవత్సరాలు ■ సంవత్సరాలు గడిచినా కనిపించని బదిలీలు, పదోన్నతులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అప్పుల మీద శ్వేత పత్రం విడుదల చేసింది. ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలోని ఖజానా లో ఉన్న ఆస్తులు ( మిగుల బడ్జెట్), అప్పులు ఎంత ఉన్నాయో తెలియజేయడానికి, ప్రజలకు జవాబుదారీగా ఉండడానికి శ్వేత పత్రం విడుదల చేసింది. కొత్తగా వచ్చిన ఏ ప్రభుత్వ మైన ప్రజాస్వామ్యంలో ప్రజలను భాగస్వాములను చేయడానికి శ్వేత పత్రం విడుదల చేయడం ప్రజలందరి చేత ప్రశంసలు, అభినందనలు అందుకున్నారు.

గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తనయుడు తెలంగాణ మున్సిపల్,ఐ.టి మాజీ మంత్రి కెటిఆర్ శ్వేత పత్రం పై ఆత్మవిమర్శ చేసుకోకుండా శ్వేద పత్రం విడుదల చేయడం ఎంతో మందిని ఆశ్చర్య చకితులను చేసింది.

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం, నిర్వీర్యం చేసి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసకుల, ఆచార్యుల పోస్టులను నింపకుండా ప్రయివేటు విశ్వవిద్యాలయం లకు అవకాశం ఇవ్వడం శ్వేదపత్రం లో పేర్కొనక పోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు.ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఎన్నో ఖాళీలు ఉన్నప్పటికీ డి.ఎస్సీ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూసిన భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేయలేకపోయిన విషయాన్ని శ్వేదపత్రం లో పేర్కొనక పోవడం ఆశ్చర్యం.తెలంగాణ రాష్ట్రం లోని ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక పన్నెండు, పదమూడు సంవత్సరాలు గడిచినా బదిలీలు లేక ఐదు సంవత్సరాల ఆరు నెలలు గడిచినా పదోన్నతులు, బదిలీల విషయంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలు తీసుకున్న దాఖలాలు లేవు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేసుకోవడం చేతకాదనీ విమర్శలు చేసిన దానికి సరైన జవాబు చెప్పుకోలేని పరిస్థితి ఎందుకు



ఏర్పడిందనే విషయం శ్వేదపత్రం లో పేర్కొన లేదు.

2017 డిసెంబర్ లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా మన దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రపంచదేశాల తెలుగు ప్రతినిధుల ముందు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న భాష పండితుల అప్‌గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి భాష పండితులకు పదోన్నతులు కల్పస్తామనే హామీని ఆరు సంవత్సరాలు కావొస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది అనే విమర్శను శ్వేదపత్రం లో పేర్కొన లేదు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు, పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఏరకంగా ఆదుకోలేని విషయాన్ని శ్వేదపత్రం లో తెలుపలేదు.తెలంగాణ కోసం తొలి దశ ఉద్యమం లో పాల్గొని విద్యకు దూరమై భవిష్యత్తును వదులుకున్న నాయకుల సమస్యలపై ఏ విధంగా స్పందించలేని విషయాన్ని శ్వేదపత్రం లో తెలుపలేదు.తెలంగాణ రాష్ట్ర మంత్రులను, శాసనసభ సభ్యులను, శాసన మండలి సభ్యులను, ఉన్నతాధికారులను, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, మహిళ, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులను కలవడానికి ఏ మాత్రం అపాయింట్మెంట్ ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురించి శ్వేద పత్రం లో ఎక్కడ పేర్కొన లేదు.

తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను 317 జీ.వో పేరిట స్థానికులను స్థానికేతరులుగా మార్చి మారుమూల ప్రాంతాలకు బదిలీ చేసే కన్నవారిని, కనుకున్న వారిని కట్టుకున్న వారిని అందరిని దూరం చేసిన విషయాన్ని శ్వేదపత్రం లో పేర్కొన లేదు.

హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ సమీపంలో ఉన్న ధర్నా చౌక్ ను తొలగించి నిరసన తెలియజేయడానికి అవకాశం ఇవ్వకుండా నిరంకుశ,నియంత,నయా నిజాం నవాబు పాలనను మరిపించిన విషయాన్ని శ్వేదపత్రం లో తెలుపలేదు.

ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసిన మూడు డి.ఏ లు పెండింగ్ లో ఉన్న,పి.ఆర్సీ గడువు దాటిన కొత్త పి.ఆర్సీ కమీషన్ ను ఏర్పాటు చేయకపోవడం కేవలం 5 శాతం ఐ.ఆర్ ను ప్రకటించి ఉపాధ్యాయ, " ఉద్యోగులను లైట్ తీసుకోండి" అంటూ ప్రకటనలు ఎందుకు చేయాల్సి వచ్చిందనే విషయాన్ని శ్వేదపత్రం లో పేర్కొన లేదు.

కే.జి నుండి పి.జి వరకు ఉచిత విద్య అంటూ, అనాథ పిల్లలను దత్తత తీసుకుంటానని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో చదువుతున్న పేద, హరిజన, గిరిజన,బి.సి.బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను స్వంత భవనాలు లేని గురుకులాల్లో చేర్పించి ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను ఎందుకు తగ్గించాలి వచ్చిందో శ్వేదపత్రం లో పేర్కొన లేదు.

ప్రతిపక్ష నాయకులు గా ప్రతిది విమర్శ చేయకుండా అధికార పార్టీకి సలహాలు, సూచనలు ఇస్తూ తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

శ్వేదపత్రం విడుదల చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకొని అన్ని విషయాలను పేర్కొని ఉంటే సమంజసం గా ఉంటుంది.

# ఏకాకులుగా మారుతున్న ఇజ్రాయిల్, అమెరికాలు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

■ చితికి పోతున్న ఇజ్రాయిల్, గాజా స్ట్రిప్ ఆర్థిక పరిస్థితులు ■ కాల్పుల విరమణపై ఎటూ తేల్చుకోలేక పోతున్న ఇజ్రాయిల్ ■ కాల్పుల విరమణ ఒప్పందం పాటించింది నాలుగు రోజులే ■ తాజాగా తిరిగి గాజాలో యుద్ధ వాతావరణం ■ ఇజ్రాయిలీ సైన్యం తొలగినంత పోరాటం చేస్తామంటున్న హమాస్ ■ హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ప్రకటించిన ఇజ్రాయిల్

07 అక్టోబర్ 2023న ఇజ్రాయిల్ పౌరసమాజంపై విచక్షణారహితంగా, ఆకస్మికంగా ప్రారంభమైన హమాస్ దాడితో మొదలైన యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో గత రెండున్నర నెలలుగా అపార ప్రాణ ఆస్తి నష్టాలను నమోదు చేస్తున్నది. ఆకస్మిక దాడి నుంచి తేరుకొన్న ఇజ్రాయిల్ 09 అక్టోబర్‌న ప్రతి దాడులు తీవ్రతరం చేయడం, 13 అక్టోబర్‌న గాజా సిటీతో సహా ఉత్తర గాజా ప్రాంతాల్లో ఇజ్రాయిల్ సైన్యం కవాతులు చేయడం, 27 అక్టోబర్‌న గాజా నగరాన్ని ఆక్రమించడం, 02 నవంబర్‌న గాజాను ఆక్రమించడం, 24 - 30 నవంబర్‌ల మధ్య నాలుగు రోజులపాటు కాల్పుల విరమణ ఒప్పందం పాటించడం, తిరిగి యుద్ధ వాతావరణం కొనసాగడం చూస్తున్నాం. ఇప్పటి వరకు 20,000లకు పైగా పాలస్తీనియన్లు, అందులో 8,000నకు పైగా పిల్లలు ప్రాణాలు కోల్పోగా 52,586 మంది గాయపడడం, 8,000లకు పైగా కనిపించకుండా పోవడం చూస్తున్నాం. ఇజ్రాయిల్ పక్షాన 1,416కు పైగా మరణించడం, 8,800న మంది గాయపడడం, 250 మంది బందీలుగా హమాస్ చేతుల్లో చిక్కడం, 07 మంది కనిపించకుండా పోవడం లాంటి వివరాలను చూస్తున్నాం.

గాజా నగరాన్ని ఆక్రమించిన ఇజ్రాయిలీ సైన్యం తొలగిపోనంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హమాస్ పేర్కొనడంతో యుద్ధ మేఘాలు ఇప్పట్లో సమసిపోయేలా కనిపించడం లేదు. రోజురోజుకు ఇజ్రాయిలీ సైన్యం భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నది. గత వారం ఒక్క రోజులోనే 10 మంది ఇజ్రాయిలీ సైనికులు ప్రాణాలను కోల్పోవడాన్ని చూస్తే అక్కడి ప్రస్తుత భీకర పరిస్థితులకు అద్దం పడుతున్నది. హమాస్ సమూహాన్ని మట్టు పెట్టడమే తమ అంతిమ లక్ష్యమని (అసాధ్యంగా కనిపిస్తున్నప్పటికీ) ఇజ్రాయిల్ కాలుదువ్వుతున్నది. పాలస్తీనియన్ అథారిటీ పాలన కొనసాగాలనే ఇజ్రాయిల్ వాదనకు పాలస్తీనియన్లు, హమాస్ అంగీకరించడం లేదు. క్రమంగా హమాస్‌కు పాలస్తీనియన్ల సపోర్ట్ పెరుగుతోంది. అదే క్రమంలో ఇజ్రాయిల్ వాదనలు బలహీన పడడం, అంతర్జాతీయంగా అమెరికా మినహా ఇతర దేశాలు యుద్ధ విరమణను సమర్థించడంతో ఇజ్రాయిల్-అమెరికా ద్వయం దిక్కుతోచని పరిస్థితులకు చేరుతున్నాయి. ఇటీవల నిర్వహించిన ఐరాస సర్వసభ్య సమావేశంలో 153 దేశాలు కాల్పుల విరమణకు ఓటు వేయగా కేవలం 10 దేశాలు మాత్రమే ఇజ్రాయిల్ పక్షాన నిలిచాయి. ఇజ్రాయిల్, అమెరికాలు క్రమంగా ఏకాకులుగా మిగిలి పోతున్నారు.




యుద్ధానికి కాలుదువ్వుతున్న ఇజ్రాయిల్, హమాస్‌లు దేశ ఆర్థిక పరిస్థితులు క్రమంగా బలహీన పడుతున్నాయి. ఇజ్రాయిల్ దాడులతో 1.3 మిలియన్ల పాలస్తీనియన్లు ఇండ్లను కోల్పోయి నిరాశ్రయులు అయ్యారు. ఈ పోరులో సామాన్య పౌరసమాజం ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని అమానవీయ బతుకులు ఈడ్చుతున్నట్లు సమాచారం వస్తున్నది. ఇజ్రాయిల్ వెనుక అమెరికా, పాలస్తీనాకు వెనుక ఇరాన్-ఇరాక్‌లు భీకరపోరు కొనసాగడానికి ఆజ్యం పోస్తున్నారు. ఉగ్రవాద సంస్థగా హమాస్ సమూహంతో యుద్ధ విరమణ చర్చలు జరిగే అవకాశం కనిపించడంతో లేదు. ఇజ్రాయిలీ పౌరులు హమాస్ బందీలుగా ఉండడంతో వారి విడుదలకు ఇజ్రాయిల్ పట్టుబడుతోంది. హమాస్ నాయకత్వం మారిపోయి హమాస్ 2.0 చేతుల్లోకి మారితే యుద్ధ తీవ్రత మరింత పెరగవచ్చని కూడా వాదనలు వింటున్నాం. ప్రస్తుతం హమాస్‌ను మట్టుపెట్టడంలో ఇజ్రాయిల్ సఫలం అయినప్పటికీ ఇది తాత్కాలిక గెలుపు అవుతుందని ఇజ్రాయిల్ తెలుసుకోవాలి. గాజా నగరంలో ఇజ్రాయిలీ బలగాలు తిష్ట వేయడం కొనసాగితే వారి సైనికులు గాయపడడం లేదా ప్రాణాలను కోల్పోవడం కొనసాగవచ్చని తెలుసుకోవాలి. ఇప్పటి వరకు ఇజ్రాయిల్ వెంట ఉన్న అరబ్ దేశాలు (గాజా నగరాన్ని ఆక్రమించడం ఇష్టపడని కారణంగా) క్రమంగా దూరం జరగడం కూడా గమనిస్తున్నాం.

ఇజ్రాయిల్ ఏకపక్షంగా కాల్పుల విరమణకు అంగీకరిస్తే అది హమాస్‌కు ప్రత్యక్ష విజయంగా మారుతుందనే వాదన కూడా ఇజ్రాయిల్‌ను కలిచి వేస్తున్నది. ప్రస్తుతం ఇజ్రాయిల్ పరిస్థితి ముందు నువ్వి వెనుక గొయ్యిలా మారింది. యుద్ధం కొనసాగిస్తే సైనికుల ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలుకావడం పెరుగుతుందని ఇజ్రాయిల్‌కు తెలుసు. ఒకవేళ ఏకపక్షంగా కాల్పుల విరమణను అంగీకరిస్తే హమాస్ పరోక్ష గెలుపు అవుతుందని మదన పడడం చూస్తున్నాం. ఇజ్రాయిల్ దాడులతో పాలస్తీనీయన్లు ఎదురు తిరగడం, ఇతర తీవ్రవాద సమూహాలు బలపడి పోరాటం కొనసాగించడం కూడా జరగవచ్చనే విషయం ఇజ్రాయిల్‌కు మింగుడు పడడం లేదు. గాజాలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ తొలగనంత వరకు అక్కడి ప్రజలకు స్వేచ్ఛ దొరకదని, ఆర్థిక పరిస్థితులు కుదుట పడవని అర్థం అవుతున్నది. దౌత్యపరమైన యుద్ధ విరమణ చర్చలు జరగడం కూడా సానుకూలంగా జరిగే పరిస్థితులు కనిపించకపోవడంతో సంకట పరిస్థితుల్లోకి నేటి యుద్ధం చేరడం విచారకరం. ఇజ్రాయిల్ పోరు కొనసాగితే వ్యతిరేక ఉగ్రవాద గ్రూపులు బలపడి దాడులు తీవ్రతరం చేయడం జరగవచ్చనే భయం కూడా ఇజ్రాయిల్‌ను వెంటాడుతున్నది.

నేడు ఇజ్రాయిల్ గెలిచినా అది తాత్కాలిక ఉపశమనమే అని, హమాస్ ఓడినా అది మరో భయంకర ఉగ్ర సంస్థ ఉద్భవించడానికి ఊతం ఇస్తుందని తెలుసు కోవాలి. ఈ విషమ పరిస్థితుల్లో తటస్థ దేశాలు, ఐరాస లాంటి సంస్థలు చొరవ తీసుకొని సత్వరమే కాల్పుల విరమణకు తలుపులు తీయడం, సానుకూల వాతావరణంలో శాంతియుత చర్చలు జరగడం తక్షణమే జరగాలి. యుద్ధాలు గాయాలను మిగిల్చి, అనేకుల ప్రాణాలను మింగుతుందని తెలుసుకొని గెలుపోటములను పక్కనబెట్టి మానవత్వాన్ని గెలిపించడానికి పూనుకోవాలి. ఇజ్రాయిల్ బేషరతుగా వెంటనే కాల్పుల విరమణకు అంగీకరించి మరో మారణహోమానికి చరమ గీతం పాడాలని కోరుకుందాం.

# ఆడుదాం ఆంధ్రకి గమ్యం ఆరోగ్య సమాజం



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్ర. రేపటి నుండి అంటే 26 నుండి ఫిబ్రవరి 10 వరకూ వివిధ దశల్లో జరిగే ఈ ఆటల పండుగ దేశంలోనే వినూత్నం.అభినందనీయ బృహత్ ప్రయత్నం.రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో ఆసక్తి ఉన్న పౌరులందరూ పాల్గొనే అవకాశం కల్పించిన ఆటల పోటీల ద్వారా లక్షలాది మంది పాలు పంచుకోవడం బహుశా ఏ దేశం లోనూ జరిగి ఉండదు.ఆరోగ్య సమాజం ఏర్పాటు ధ్యేయం సాధనలో ఈ కార్యక్రమం కీలకం కానుంది. మన దేశంలో క్రీడా సంస్కృతి రానురాను తగ్గిపోతోంది. గ్రామీణ,పట్టణ ప్రాంతాల తారతమ్యం లేకుండా త్వరితంగా మాయమవుతుంది.ఫలితంగా ఎంతో క్రీడా శక్తి నిరుపయోగం గా మారుతోంది. నూరు కోట్ల ప్రజలున్నా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు వేళ్ళ మీద లెక్కించే సంఖ్యలో ఉండడం దీనికి సాక్ష్యం.ఇది ఒక వైపు.సమస్య మరో కోణంతో కూడా ఉంది. అదేమిటంటే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి లోపిస్తోంది.ఫలితంగా ఓటమిని తట్టుకోలేకపోవడం,టీమ్ మెంబర్ గా వ్యవహరించలేకపోవడం యువతలో సాధారణమైంది.పోటీ పరీక్షలకు చదువుల రాజధానిగా ఉన్న రాజస్తాన్ కోట,విద్యార్థుల బలవన్మరణాలకు కూడా దేశ రాజధానిగా మారడం ఓ విషాదం.ఈ ఏడు 30 మంది విద్యార్థులు ప్రాణాల్ని తీసుకున్నారు. కార్పొరేట్ చదువుల్లో క్రీడలకు కనీస ప్రాముఖ్యత ఇవ్వకపోవడం వల్ల భౌతికంగా,మానసికంగా వారు బలహీనులుగా తయారవుతున్నారు.ఇక మూడో కోణం.ప్రజల్లో శారీరక ఆరోగ్యం పట్ల,ఫిట్ నెస్ పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఉండ డం.ఎందుకంటే జీవన శైలి వ్యాధులు దేశంలో ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయి.చక్కెర వ్యాధికి దేశం ప్రపంచ రాజధానిగా మారింది.వాటి నియంత్రణలో ఫిజికల్ ఫిట్ నెస్ ది కీలక పాత్ర.ప్రజల్లో శారీరక ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఆడుదాం ఆంధ్ర తోడ్పడగలదు.క్రీడా సంస్కృతిని,క్రీడా స్ఫూర్తిని గ్రామ స్థాయి నుండి పెంచడానికి తద్వారా ఆరోగ్యకర జీవన శైలి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఆడుదాం ఆంధ్ర కన్నా గొప్ప వేదిక ఉండబోదు.మిగతా రాష్ట్రాలకు కూడా ఈ ప్రోగ్రాం అనుసరణీయం కాబోతుంది.రాష్ట్ర ప్రభుత్వం,గౌరవ ముఖ్యమంత్రి అభినందనీయులు. ఇది అందరి పండుగ. సమిష్టి గా అందరూ విజయవంతం చెయ్యాల్సిన బృహత్ యజ్ఞం.

**- డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ, పార్వతీపురం. 94408 36931.**

# లౌకికవాదాన్ని కాపాడాలి

మనదేశంలొ భిన్నమతాలు , భిన్న ఆచారాలు , భిన్న సంస్కృతులు ఉన్నాయి .అందుకె రాజ్యాం గములో లౌకికవాదం అని వ్రాసుకున్నాము .లౌకికవాదం అంటే ప్రభుత్వపరంగా మతపరమైన పూజలు , ముహుర్తాలు , దేవుళ్లు వీటికీసంభందించిన ఆచారాలు పాటించరాదు. వాటిని వ్యక్తిగతంగానే ఉం చుకోవాలి.అధికారకంగా, ప్రజాధనాన్ని వాటికి ఉపయోగించరాదు.అపుడె సరిఅయిన పాలన అందించగలుగుతారు. అందుకె లౌకికవాదాన్ని అమితంగా ఇష్టపడే మనదేశ తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రు 1955 డిసెంబరు 10 న నాగార్జునసాగర్ డాం శంఖుస్థాపన సమయంలొ పూజలు, ముహుర్తం, పురోహితులు, టెంకాయలు లేకుండా ఒక జ్యోతి వెలిగించి ఈ అధునిక దేవాలయాన్ని జాతికి అంకితం చేస్తున్నానని ప్రకటించాడు .రాజ్యాంగపీఠికలో లౌకికవాదం అనేపదం ఉన్నాకూడా 1977లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 42వ రాజ్యాంగసవరణద్వారా సెక్యులరిజం అనేపదాన్ని చేర్చి , దానితోపాటు 51లో ప్రశ్నించేతత్వము, శాస్త్రీయ అలోచన, మానవవాదం పెంచటం ప్రతిపౌరుని బాధ్యత అన్న సూత్రాన్నికూడా చేర్చటం జరిగింది . ఇలాంటి సూత్రము ఎదేశంలోను లేదనికూడా చెప్పుకోవచ్చు .ఈ అర్టికల్ చేర్చడం వెనుక అప్పటి సీసీఎంబీ డైరెక్టర్ పీఎం .భార్గవా పాత్ర చాలావున్నదన్న విష యాన్ని గ్రహించాలి.ఐతే ఈరొజు ఆలౌకికవాదాన్ని కాపాడావలసిన ముఖ్యంగా న్యాయమూర్తులు సైతం , తమవిధులను మరచి మొన్న హైకోర్టు ఆవరణలో యేసుప్రార్ధనలు చెయ్యటం విచారకరం."ఆవుచేలోమేస్తే దూడ గట్టునమేస్తుందా " అన్నచందంగా, ఈరకమైన చేష్టలు సామాన్యజనానికి ఏరకమైన సంకేతాలు అందించినట్లు?అంతేకాదు ఈమధ్య పార్లమెంటు నూతనభవనం ప్రారంభంభోత్సవ సమయంలో భేతాళ మాంత్రికులకు సన్మానాలు , మోడీ వారికి సాష్టాంగపడటాలు కూడా ప్రతివక్కరు కూడా ఆలోచించాలి .ముఖ్యమంత్రులు యజ్ఞయాగాలపేరుతో ప్రజాదనాన్ని దుర్వినియాగం చెయ్యటం ఇవన్ని రాజ్యాంగ విరుద్దం.కనుక ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడచుకొవాలి. గాడితప్పిన పాలకులను గాడిలోపెట్టవలసిన న్యాయవ్యవస్థకూడా భవిషత్తులో మొన్నజరిగిన తప్పిదాలలాంటివి జరక్కుండా చూచుకోవాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య. 9290617819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## హార్ట్ మిత్ర జాగృతి వాకథాన్ కోసం చేతులు కలిపిన కిమ్స్

గుండె ఆరోగ్యంపై అవగాహనను వృద్ధి చేసే లక్ష్యంతో హైదరాబాద్లో హార్ట్ మిత్ర జాగృఎతి వాకథాన్ను నిర్వహించేందుకు సైన్స్ ఆధారిత బయోఫార్మాస్యూటికల్ కంపెనీ ఆస్ట్రాజెనెకా ఇండియా ఫార్మా లిమిటెడ్ మరియు సికింద్రాబాద్లోని కిమ్స్ హాస్పిటల్ ఒక్క తాటిపైకి వచ్చాయి. ప్రత్యేకంగా నగరాన్ని ప్రభావితం చేస్తున్న హృఎదయ సంబంధిత సమస్యలలో ప్రమాదకరమైన వృఎద్ధిని పరిగణనలోకి తీసుకుని గుండె ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే దిశలో ఈ వాకథాన్ను నిర్వహించనున్నారు. ఆస్ట్రాజెనెకా ఇండియాలో ఉపాధ్యక్షుడు- మెడికల్ అఫైర్స్ రెగ్యులేటరీ, డాక్టర్ అనిల్ కుక్రేజా మాట్లాడుతూ, గుండె ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం కేవలం నిబద్ధత మాత్రమే కాదు; అది భాగస్వామ్య బాధ్యత. యువతలో పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించాలన్న బాధ్యతతో, ఆస్ట్రాజెనెకాలో మేము ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నాము. ప్రపంచ పోకడలను అవలోకిస్తే, అభివృఎద్ధి చెందిన దేశాలలో హృఎదయ సంబంధ వ్యాధుల మరణాలలో క్షీణత ఉంది.







## తమిళనాడు కోక్ పవర్ లిమిటెడ్ ఎన్ఈసీతో ఎమర్జ్

హైదరాబాద్, డిసెంబర్ 26, 2023: తమిళనాడు కోక్ పవర్ లిమిటెడ్ లో యాష్ మెటలర్జికల్ ( కోక్ యొక్క ప్రముఖ తయారీదారు, ఎన్ఈసీ ఎమర్జ్తో తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్లో 64,14,000 ఈక్విటీ షేర్ల తాజా జారీ ఉంటుంది, ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10. బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా నియమించబడింది మరియు లింక్ ఇన్టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇష్యూకి రిజిస్ట్రార్గా ఉంది. భూమిని సేకరించేందుకు 5 కోట్లు, రూ. 8.63 కోట్లతో 1581 కెడబ్ల్యుపి కెపాసిటీతో కొత్త సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు. తమిళనాడు కోక్ పవర్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ అయాన్ అహుజా మాట్లాడుతూ, మెటలర్జికల్ కోక్ తయారీ మరియు పవర్ జనరేషన్ వర్టికల్స్లో ఒకదానికొకటి పూర్తి చేసే కార్యాచరణ సామర్థ్యాన్ని సాధించడంపై దృఎష్టి సారిస్తూ, మేము అన్వేషిస్తున్నాము. కొత్త ఉత్పత్తి 'ఫెర్రోసిలికాన్'ను ప్రతిపాదించడం ద్వారా కొత్త మార్కెట్లు మరియు ఉత్పత్తి విభాగాలు, ఇది ప్రధానంగా స్టెయిన్లెస్ స్టీల్ మరియు కార్బన్ ఉత్పత్తిలో ఉపయోగించబడుతుంది. ఐపిఓ ద్వారా వచ్చే ఆదాయాన్ని మేము 25 ఎంవిఏసామర్థ్యంతో ఫెర్రోసిలికాన్ సదుపాయాన్ని నిర్మించడం కోసం 5.43 ఎకరాల భూమిలో ప్రస్తుత ప్లాంట్ ప్రాంగణంలో వినియోగిస్తాము. అదనంగా, మేము మా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలను మరింత పెంచడానికి 1581 కిలోవ్వాటర్ సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్తో ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాము అనిఅన్నారు.

### తమిళనాడు స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీకి

## హ్యుందాయ్ 2 కోట్ల విరాళం




చెన్నై : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ , ఈ నేపథ్యంలో కొనసాగుతున్న సహాయక చర్యలకు మద్దతుగా తమిళనాడు రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీకి రూ 2 కోట్ల అదనపు విరాళాన్ని ప్రకటించింది. తమిళనాడులో మిచాంగ్ తుఫాను కారణంగా సంభవించిన వరదలు మరియు నష్టం. ఆహారం, ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ మరియు పారిశుధ్యం వంటి రంగాలలో కీలకమైన సహాయాన్ని అందించడానికి ఈ నిధి ఉపయోగించబడుతుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ట్రస్టీ చీఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫీసర్,గోపాల కృఎష్ణన్ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోంగ్ హూన్ లీ, ప్రొడక్షన్, హ్యుందాయ్ మోటార్ ఇండియా టి. శరవణన్, వైస్ ప్రెసిడెంట్ ఫైనాన్స్, హ్యుందాయ్ మోటార్ ఇండియా ట్రస్టీ తమిళనాడు గౌరవనీయ ముఖ్యమంత్రి ఎంకేస్టాలిన్ను కలుసుకుని రూ 2 కోట్ల చెక్కును అందజేసి, ఈ సవాలు సమయాల్లో తమిళనాడుకు మద్దతుగా హ్యుందాయ్ మోటార్ ఇండియా యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తూ, ఈ ప్రాంతాన్ని వునరుద్ధరించడానికి మరియు వునర్నిర్మించడానికి సహాయం చేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ్రా మిస్టర్ ఉన్ సూ కిమ్ మాట్లాడుతూ, తమిళనాడు, మన సొంత రాష్ట్రం, మైచాంగ్ తుఫాను యొక్క తీవ్రతను ఎదుర్కొంది మరియు దాని తర్వాత అనేక మందిని మిగిల్చింది. బాధలో. ప్రతికూల పరిస్థితుల్లో తమిళనాడు ప్రజలు ప్రదర్శించిన దృఎఢత్వం మరియు ఐక్యత నిజంగా స్పూర్తిదాయకం. వునరుద్ధరణ ప్రయత్నాలకు స్పష్టమైన సహకారం అందించడానికి, హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ తమిళనాడు రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీకి రూ 2 కోట్ల అదనపు నిధిని విస్తరించింది, ఇది అవసరమైన వరద సహాయం మరియు బాధిత వర్గాలకు మద్దతు అందించడానికి ఉపయోగించబడుతుంది.

### ఉత్తర్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ నుండి

## టాటా మోటార్కు 1350 బస్ ఛాసిస్ల ప్రతిష్ఠాత్మక ఆర్డర్



ముంబై : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, టాటాఎల్పిఓ 1618 డీజిల్ బస్ ఛాసిస్ యొక్క 1,350 యూనిట్లను సరఫరా చేయడానికి ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నుండి ప్రతిష్టాత్మకమైన ఆర్డర్ను పొందినట్లు ఈ రోజు ప్రకటించింది. ఇంటర్సిటీ మరియు సుదూర ప్రయాణాల కోసం అభివృఎద్ధి చేయబడిన, టాటా ఎల్పిఓ 1618 బిఎస్6 ఉద్గార ప్రోటోకాల్లకు అనుగుణంగా ఉంటుంది, అత్యుత్తమ పనితీరును అందిస్తుంది, అద్భుతమైన ప్రయాణీకుల సౌకర్యాన్ని అందిస్తుంది మరియు యాజమాన్యం యొక్క ఉత్తమ-తరగతి మొత్తం ఖర్చు అందిస్తుంది. ప్రభుత్వ టెండర్ ప్రక్రియ ద్వారా నిర్వహించిన పోటీ ఇ-బిడ్డింగ్ ప్రక్రియను అనుసరించి టాటా మోటార్స్ ఈ ఆర్డర్ను గెలుచుకుంది మరియు బస్ ఛాసిస్ దశలవారీగా సరఫరా చేయబడుతుంది. ఈ ఉత్తర్వును స్వీకరిస్తూ, టాటా మోటార్స్, సివి ప్యాసింజర్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్, . రోహిత్ శ్రీవాస్తవ, మాట్లాడుతూ ప్రజా రవాణాను మరింత ప్రభావవంతంగా మరియు సమర్థవంతంగా చేయడమే మా లక్ష్యం మరియు మేము మరోసారి ఉత్తర్రపదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి యుపిఎస్ఆర్టిసికి కృఎతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ఇండియా ఎనర్జీ వీక్కు ఆతిథ్యమివ్వడానికి గోవా రెడీ



డైనమిక్ మరియు వైబ్రంట్ గోవా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎనర్జీ ఈవెంట్లలో ఒకటైన ఇండియా ఎనర్జీ వీక్ 2024 రెండవ ఎడిషన్ను ఫిబ్రవరి 6-9 మధ్య రాష్ట్రంలోని దక్షిణ భాగంలోని ఐపిఎస్హెచ్ఈఎం- ఓఎన్జిసి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో నిర్వహిస్తుంది. దీనితొలి ఎడిషన్ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇండియా ఎనర్జీ వీక్ 023లో, మంత్రులు, సిఈఓలు మరియు ఇంధన నాయకులు భారతదేశ ఇంధన రంగంలో స్థితిస్థాపకతను మరియు రాబోయే డిమాండ్ కేంద్రంగా దాని సామర్థ్యాన్ని గుర్తించారు. తమ ప్రజలకు ఇంధన భద్రతకు భరోసానిస్తూ, ఇంధన పరివర్తన కోసం రోడ్మ్యాప్ను రూపొందించడంలో భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను కూడా వారు అభినందించారు.

ఇండియా ఎనర్జీ వీక్2023 యొక్క గ్రాండ్ స్కేల్ దీనిని 149 దేశాల నుండి దాదావు 37,000 మంది హాజరైన ఒక ప్రముఖ శక్తి ఈవెంట్గా నిర్ధారించింది. అంతేకాకుండా, 326 కంపెనీలు ఎగ్జిబిషన్లలో పాల్గొన్నాయి మరియు 80కి పైగా కాన్ఫరెన్స్ సెషన్లలో 315 వక్తలు తమ అంతర్దృఎష్టులను పంచుకున్నారు. ఈ ఇండియా ఎనర్జీ వీక్2024కి 100 కంటే ఎక్కువ దేశాల నుండి 35,000+ మంది హాజరీలు, 350+ ఎగ్జిబిటర్లు, 400+ స్పీకర్లు మరియు 4,000+ మంది ప్రతినిధులు వస్తారని అంచనా.

ఈ కార్యక్రమం విస్తృఎతమైన ఎగ్జిబిటర్ల శ్రేణిని నిర్వహిస్తుంది, కోర్ ఆయిల్ ఫీల్డ్ సేవలను విస్తరించి, వాతావరణానికి చైతన్యాన్ని ఇస్తుంది.

## గోల్కొండకోటపై హిస్టరీ హంటర్ ఎపిసోడ్




వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ వారి 'హిస్టరీ హంటర్' సిరిస్ లో భాగంగా మనీష్ పాల్ తో భారతదేశంలోని వురాతన ఇతిహాసాలు మరియు కథలను వెలికితీసే ఉత్తేజకరమైన ప్రయాణం కొనసాగుతుంది. ముఖ్యంగా రాబోయే ఎపిసోడ్ లో, కోహినూర్, హోప్ డైమండ్ మరియు దరియా-ఇ-నూర్తో సహా ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ వజ్రాల జన్మస్థలమైన హైదరాబాద్ లోని గోల్కొండ కోట రహస్యాలను వెల్లడించనున్నారు. ఈ కోట 16వ శతాబ్దంలో అద్భుతమైన శాస్త్రీయ నైవుణ్యానికి మరియు చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సిబ్బందిని చాకచక్యంగా మోహరించడంతో తిరుగులేనిదిగా పరిగణించబడింది. గోల్కొండ అంటే గొల్ల కొండ అని అర్థం. దీని మూలాలు 1186లో ఒక గొర్రెల కాపరి ఈ కొండపై ఒక విగ్రహాన్ని కనుగొనడంతో ప్రారంభమయ్యాయి. 16వ శతాబ్దంలో ప్రపంచ వజ్రాల రాజధానిగా పరిగణించబడిన ఈ కోట తూర్పు మరియు పశ్చిమ తీరలా మధ్య వాణిజ్య కేంద్రంగా పనిచేసింది.

ఈ కోటలో 8 ద్వారాలు, 87 అష్టభుజి ఆకారవు చిన్నకోటలు, కుతుబ్ షాహీ రాజవంశం వారు వ్యూహాత్మకంగా నిర్మించిన 100 ఫిరంగులు ఉన్నాయి. ఇది అధునాతన రక్షణ వ్యవస్థ మరియు అసాధారణమైన నీటి సరఫరా ప్రణాళికతో ఆ కాలంలో ఒక గొప్ప సుల్తానేట్ గా పరిగణించబడింది. ఇవే కాకుండా రాబోయే ఎపిసోడ్ లో ఈ కోటలోని బాల హిస్సార్ గేట్. ఇది 400 సంవత్సరాల క్రితం ప్యాలెస్ లోపల ఎన్మోజర్ల వెంట చప్పట్ల శబ్దంతో కమ్యూనికేషన్ జరిగే 'క్లాపింగ్ పోర్టికో' విధానాన్ని దాని శాస్త్రీయ నైవుణ్యం వెనుక ఉన్న రహస్యాలను ప్రేక్షకులు తెలుసుకోనున్నారు.

హిస్టరీ హంటర్ 1 జనవరి 2024 రాత్ర 9 గంటలకు డిస్కవరీ+ మరియు డిస్కవరీ ఛానెల్లో ప్రసారమయ్యే ఎపిసోడ్లో గోల్కొండ కోట విజయాలను మరియు పతనానికి దారితీసిన మైలురాయి సంఘటనలను వీక్షించవచ్చు.


## కొత్త ఉత్పత్తులను ప్రారంభించిన గ్రేటిప్తై



గతంలో టీచ్జీగా పిలువబడే గ్రేటిప్తై,, ఇప్పుడు అనేక కొత్త ఉత్పత్తులు మరియు సేవలను ప్రారంభించింది, కృఎత్రిమమేథ తో విద్యా వేదికను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం లో, సంస్థ యొక్క థీమ్ పేపర్లెస్ క్యాంపస్లను రూపొందించడం మరియు విద్యా సంస్థలకు డిజిటల్-ఫస్ట్ సొల్యూషన్లను అందించడం అని విడుదల చేసింది. గ్రేటిప్తై పేపర్లెస్ ఎగ్జామ్స్ 'ఎగ్జామ్ఎక్స్': ఐప్యాడ్లు లేదా ఆండ్రాయిడ్ టాబ్లెట్లు మరియు స్టైలస్లను ఉపయోగించి, సురక్షితమైన మరియు సమర్థవంతమైన పరీక్షా ప్రక్రియలను నిర్ధారిస్తూ, సబ్జెక్టివ్ పరీక్షలతో సహా డిజిటల్ పరీక్షలను నిర్వహించడానికి ఒక పరిష్కారం గా కనిపిస్తోంది. గ్రేటిప్తై ప్లేస్మెంట్స్ 'ప్లేస్ఎక్స్': ఈ ప్లాట్ఫారమ్ క్యాంపస్ ప్లేస్మెంట్లను ఆటోమేట్ చేస్తుంది, విద్యార్థులను దేశవ్యాప్తంగా ఉన్న యజమానులతో కలువుతుంది మరియు కేంద్రీకృఎత ప్రొఫైల్ మరియు బ్యాక్గ్రౌండ్ వెరిఫికేషన్ సిస్టమ్లను అందిస్తుంది.

ఈ సేవలు కాకుండా, విడుదల ప్రకారం, విద్యా సంస్థల కోసం దాని పరిష్కారం, వారి కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం మరియు అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడం వంటి వాటి గురించి ప్రేక్షకులకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. గ్రేటిప్తై సర్వీసెస్ 'సర్వీస్ఎక్స్' ప్లాట్ఫారమ్ విద్యాసంస్థల కోసం కన్సల్టెన్సీ మరియు సేవలను అందించడం, డిజిటల్ పరివర్తనకు సహాయం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. స్కోప్లో పేపర్లెస్ కార్యకలాపాలు, స్మార్ట్బోర్డ్ ఇంటిగ్రేషన్, రోబోటిక్ ల్యాబ్ సెటవ్ మరియు వర్చువల్ మరియు ఇన్ పర్సన్ క్లాస్రూమ్ల కోసం ఐటి ఆప్టిమైజేషన్ ఉన్నాయి. ఈ పరిష్కారాలు సౌలభ్యాన్ని నిర్ధారిస్తాయి, విద్యార్థుల చేరువను విస్తృఎతం చేస్తాయి మరియు సాంప్రదాయ అభ్యాస పద్ధతులకు ఖర్చుతో కూడుకున్న విధానాన్ని అందిస్తాయి. మేము సిస్టమ్లోని ప్రతి మాడ్యూల్ను అభివృఎద్ధి చేసిన ఒక ఏకీకృఎత పరిష్కారాన్ని అందిస్తాము మరియు సేకరించిన మొత్తం డేటా అన్ని వాటాదారులకు మెరుగైన ఫలితాలను అందించడానికి సంస్థకు అంతర్దృఎష్టిని అందిస్తుంది. మానవ జాతిగా మనం ఆవిష్కరణ మరియు వురోగతి వైవు దూసుకుపోవాలని నేను ఎప్పుడూ నమ్ముతున్నాను. జ్ఞానమే ముందున్న ఏకైక మార్గం మరియు అభ్యసనమే సుసంపన్నమైన భవిష్యత్తుకు కీలకం అనిడఅన్నారు.

## సోమాని మ్యాక్స్ కవర్ స్టోన్ 15 లాంచ్





ప్రపంచవ్యాప్తంగా సెరామిక్ టైల్స్ మరియు దానికి అనుబంధ ఉత్పత్తుల రంగంలో అగ్రగామి సంస్థగా ఉంది సోమాని సెరామిక్స్ లిమిటెడ్. ఇప్పటికే ఈ సంస్థ నుంచి ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులు వచ్చాయి. ఇప్పుడు తాజాగా సోమాని సగర్వంగా సమర్పిస్తోంది... అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 15ఎమ్ ఎమ్ కలెక్షన్ లగ్జరీ స్లాబ్స్ కవర్ స్టోన్ 15. ఈ కవర్ స్టోన్ 15ను తన కొత్త బ్రాండ్ సోమాని మ్యాక్స్ ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తోంది. ఇందుకు సంబంధించిన గ్రాండ్ ఈవెంట్ ముంబయిలో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సోమాని సెరామిక్స్ లిమిటెడ్. మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ శ్రీ అభిషేక్ సోమాని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు సరికొత్త ఆవిష్కరణలపై మాకు నమ్మకం ఉంది. ఆ నమ్మకమైన నిబద్ధతతోనే మేము ఎఫ్.సి.ఎస్ టెక్నాలజీతో అత్యాధునిక కవర్స్టోన్ 15 శ్రేణిని పరిచయం చేశాం. దీనిద్వారా భారతదేశంలో మొదటిసారి మంచి, ఆకట్టుకునే ఆకారాలు, చూడచక్కని ఫినిషింగ్ లు వస్తాయి. ఇవి అద్భుతమైన సౌందర్యాన్ని తీసుకువస్తాయి, గ్రౌట్ లైన్లను తగ్గించాము.

అదే విధంగా కిచెన్ టాప్లు, కౌంటర్టాప్లు, మెట్లు, ఫ్లోరింగ్, వాల్ క్లాడింగ్, ఫర్నీచర్ ఎలిమెంట్స్, కిటికీ మరియు లిఫ్ట్ సీలింగ్ల కోసం లేటెస్ట్ డిజైన్స్ ను పరిచయం చేస్తాయి. ఇది పాలిష్ చేసిన పాలరాయి యొక్క సంపన్నమైన మెరువు, అలాగే పాతకాలవు వుడ్ యొక్క ఆకర్షణ అయినా, లేదా సహజ రాయి యొక్క కఠినమైన ఆకర్షణ అయినా... అవన్నీ అదే రూవుతో, అంతకంటే ఎక్కువ నాణ్యతతో 'సోమాని మ్యాక్స్' లో మీకు అందుబాటులో ఉంటాయి. సోమాని మ్యాక్స్ అపరిమితమైన సృఎజనాత్మకతను ఆహ్వానిస్తుంది, అంతకు మించి ఆలోచించేలా చేస్తుంది. కవర్స్టోన్ 15లో ఉత్పత్తులన్నీ పూర్తి బాడీ స్లాబ్లతో కూడిన సాంకేతిక పింగాణీ శ్రేణిని కలిగి ఉంటుంది. అయితే సమకాలీన ముగింపుల శ్రేణి భారతదేశంలో మొదటిసారి ప్రారంభించిన అద్భుతమైన ముగింపుల శ్రేణిని కవర్ చేస్తుంది.

8002400 మిమీ మరియు అంతకంటే ఎక్కువ స్లాబ్ సైజులతో లగ్జరీ పాలిష్ ఫినిషింగ్ల శ్రేణిని కలిగి ఉంటుంది. ఈ లాంచ్ ద్వారా, టీవీ, డిజిటల్, రేడియో మరియు అవుట్డోర్ మీడియాను కలిగి ఉన్న బ్రాండ్ అంబాసిడర్ సల్మాన్ ఖాన్తో కలిసి సోమాని 360-డిగ్రీల అధిక ఆక్టేన్ మార్కెటింగ్ ప్రచారాన్ని కూడా ప్రారంభించింది.

## ఇన్ఫ్లుఎన్సర్లతో కలర్ఫుల్ సెలబ్రేషన్ను నిర్వహించిన గో కలర్స్



హైదరాబాద్ ... గో కలర్స్, డైనమిక్ ఫ్యాషన్ బ్రాండ్, దాని ఆకర్షణీయమైన కలెక్షన్ ను సెలబ్రేట్ చేసుకోవడంలో భాగంగా, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న తమ స్టోర్లో ఇటీవలి తమ ఇన్ఫ్లుయెన్సర్ కమ్యూనిటీ బిల్డింగ్ ఈవెంట్ను ప్రకటించింది. ఇది నగరవాసులకు దాని ప్రత్యేక శైలి మరియు సౌకర్యాల కలయికను అందిస్తూ, బ్రాండ్కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ కార్యక్రమం డిసెంబర్ 23వ తేదీన జరిగింది మరియు స్థానిక ఫ్యాషన్ మరియు జీవనశైలి దృఎష్టాంతంతో 20 మందికి పైగా గౌరవప్రదమైన ఇన్ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యంతో ఆకర్షణీయంగా కొనసాగింది. ప్రముఖ ద్వయం జో ఉర్గెన్ స్వరాల్లో లీనమై గో కలర్స్ యొక్క రంగుల ప్రపంచంలో మునిగిపోయిన ఈవెంట్ గచ్చిబౌలిలో జరిగింది . స్టోర్ గో కలర్స్ యొక్క విస్తృఎతమైన అత్యుత్తమ ఉత్పత్తులను ప్రదర్శించింది, ఇది అన్ని వయసుల మరియు సైజుల మహిళలకు అనువైన ఉత్పత్తులను అందిస్తుంది. ట్రెండీ లెగ్గింగ్ల నుండి స్టైలిష్ జెగ్గింగ్లు మరియు మరిన్నింటి వరకు, స్టోర్ ఒకే ప్రదేశంలో విభిన్నమైన కలెక్షన్ ను అందిస్తుంది, ఎత్నిక్ వేర్, వెస్ట్రన్ వేర్, ఫ్యూజన్ వేర్, యాక్టివ్వేర్ మరియు డెనిమ్స్ వంటి వివిధ కేటగిరీలలో విస్తరించి ఉంది. కొత్త ప్రోడక్టులకు విలువనిచ్చే బ్రాండ్గా, గో కలర్స్ అన్ని వయసుల వారికి మరియు వివిధ సైజుల్లో మహిళలు మరియు బాలికలకు డిజైన్ చేస్తుంది మరియు అందిస్తూ దాని పోర్ట్ఫోలియోను విశ్వవ్యాప్తం చేస్తుంది. 120కి పైగా రంగుల్లో 50కి పైగా లెగ్వేర్ స్టైల్స్ అందుబాటులో ఉండటంతో, కస్టమర్లు ప్రతి సందర్భం మరియు బాడీ రకానికి తగిన దుస్తులను ఎంపిక చేసుకోవడానికి చక్కని శ్రేణిని కలిగి ఉన్నారు. ఈ ఈవెంట్ హాజరైన ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా డాక్యుమెంట్ చేయబడింది, పండుగల లుక్ మరియు గో కలర్స్ అందించే వైబ్రెంట్ కలెక్షన్ను లోపల చూడవచ్చు.



### సింప్లిసిటీ బ్లడ్ ప్రెజర్ ప్రొసీజర్ను

## ప్రారంభించిన మెడ్ట్రానిక్

ముంబై 3: మెడ్ట్రానిక్ పిఎల్సి ) పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన ఇండియా మెడ్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్, అధిక రక్తపోటు చికిత్స కోసం సింప్లిసిటీ స్పైరలినల్ డినర్వే షన్ సిస్టమ్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఆర్డీఎన్ అనేది మినిమల్లీ ఇన్వేసివ్ థెరపీ. అతి చురుగ్గా మారి అధిక రక్తపోటుకు కారణమయ్యే కిడ్నీ సమీపంలోని నరాలను ఇది లక్ష్యం చేసుకుంటుంది. మెడ్ట్రానిక్ ఇటీవలే సిస్టమ్ కు యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదాన్ని పొందింది. ఇది పది సంవత్సరాల క్లి నికల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఫలితం. అంతేగాకుండా ఈ సిస్టమ్కు భారతీయ నియంత్రణ సంస్థల ఆమో దం కూడా ఉంది. మెడ్ట్రానిక్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ మైఖేల్ బ్లాక్వెల్ మాట్లాడుతూ, సింప్లిసిటీ బ్లడ్ ప్రెజర్ ప్రొసీజర్ తో మేం ఆరోగ్య సంరక్షణ నివుణులను శక్తివంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అనియంత్రిత రక్తపోటు నిర్వహణకు సమగ్ర విధానాన్ని అందిస్తున్నాం. ఆర్డీఎన్ సిస్టమ్ కు ఇటీవలే లభించిన యుఎస్ఎఫ్డిఏ ఆమోదం, ఈ సంవత్సరం ప్రారంభంలో యూరోపియన్ హైపర్టెన్షన్ సొసైటీ మార్గదర్శకాల నవీకరణ, రక్తపోటు సంరక్షణ మార్గంలో ఆర్డీఎన్ పాత్రను చాటిచెప్పింది. భారతదేశంలోని అర్హులైన రోగులందరికీ ఈ చికిత్సను అందించడానికి మేం సంతోషిస్తున్నాం. కార్డియోవాస్కులర్ థెరపీలలో అగ్రగామిగా రోగుల జీవితాల ను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అందించడానికి మెడ్ట్రానిక్ కట్టుబడి ఉంది అని అన్నారు. మెడ్ట్రానిక్ ఆర్డీఎన్ ప్రోగ్రామ్కు ప్రపంచవ్యాప్తంగా 25,000 కంటే ఎక్కువ మంది రోగులకు చికిత్స అందించిన అనుభవం ఉంది. ఇది 4,000 కంటే ఎక్కువ మంది రోగులలో ఔషధాల ఉనికి మరియు వాటి పరోక్షంలో, అదే విధంగా అధిక బేస్ లైన్ కార్డియోవాస్కులర్ రిస్క్ ఉన్న రోగులలో లేదా కొమొర్బిడిటీలతో కూడా అధ్యయనం చేయబడింది. ఇది అనియంత్రిత రక్తపోటు ఉన్న రోగులలో రక్తపోటులో గణనీయమైన, నిరంతర తగ్గింపులను ప్రదర్శించింది. ఇంకా, ఈ విధానం చాలా తక్కువ ప్రతికూల సంఘటనలతో సురక్షితమైందిగా నిరూపించబడింది.

### ఇన్ఫ్రాకాన్కు 360 కోట్లు

## ఉత్తరాఖండ్ ప్రభుత్వ లెటర్ ఆఫ్ అవార్డు



న్యూఢిల్లీ, : ఘజియాబాద్కు చెందిన మల్టీ డిసిప్లినరీ ఇపిసి కంపెనీ ఇఎంఎస్ లిమిటెడ్ (గతంలో ఇఎంఎస్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్) ఉత్తరాఖండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ నుండి మొత్తం రూ.358.56 కోట్ల విలువైన లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్ఓఏ)ని పొందింది. మురుగునీటి వ్యవస్థల అభివృఎద్ధి మరియు సెప్టేజీ నిర్వహణ. ఎల్ఓఏలో భాగంగా, ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్లో ఐదు సంవత్సరాల ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్తో పాటు జోన్ 9లో జోన్ 9లో రాయ్పూర్లో మురుగునీటి వ్యవస్థను అభివృఎద్ధి చేయడంతోపాటు సెప్టేజీ నిర్వహణ చేపట్టేందుకు ఈఎంఎస్ సహాయం చేస్తుంది. కంపెనీ ఇప్పుడు ఎల్ఓఏ రూ. రూ.20.85 కోట్ల తాత్కాలిక మొత్తంతో కలిపి 358.56 కోట్లు అని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన నోటిఫికేషన్లో తెలిపింది. ఈఎంఎస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ తోమర్ మాట్లాడుతూ, మురుగునీటి వ్యవస్థల అభివృఎద్ధి మరియు సెప్టేజీ నిర్వహణ కోసం ఉత్తరాఖండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ నుండి దాదావు 360 కోట్ల రూపాయల విలువైన ఈ ఎల్ఓఏ ని పొందడం మాకు చాలా ఆనందంగా ఉంది. జనవరి 2024 నాటికి పనులు ప్రారంభించి 42 నెలల్లో పూర్తి చేసే అవకాశం ఉంది. కేంద్రం మరియు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు పట్టణాలు మరియు నగరాల అభివృఎద్ధిపై ఎక్కువగా దృఎష్టి సారిస్తున్నాయి మరియు మురుగునీటి మౌలిక సదుపాయాల కల్పన మరియు సమర్థవంతమైన నిర్వహణ ఈ దిశలో విపరీతమైన వృఎద్ధికి తోడ్పడటానికి కీలకం. నీటి సరఫరా మరియు మురుగునీటి అవస్థాపన ప్రాజెక్టులను అమలు చేయడంలో మా నైవుణ్యంతో, మా ఆర్డర్ బుక్ను గణనీయంగా పెంచడం గురించి మేము బుల్లిష్గా ఉన్నాము. మా వృఎద్ధి పైప్లైన్కు మద్దతుగా మా ప్రస్తుత నగదు ప్రవాహం మరియు బ్యాలెన్స్ షీట్ ఆరోగ్యంగా కొనసాగుతుందన్నారు.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి

## రూ. 200 కోట్లు సమీకరించిన ముత్తూట్ ఫిన్కార్ప్

హైదరాబాద్ : 136 ఏళ్ల ముత్తూట్ పప్పాచన్ గ్రూప్ (ముత్తూట్ బ్లూ) యొక్క ప్రతిష్టాత్మక కంపెనీ అయిన ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ , రూ. 200 కోట్ల రూపాయల పెట్టుబడిని ఎన్సిడిలలో ప్రైవేట్ ప్లేస్మెంట్ కింద ఒక్కో ఎన్డిసికి రూ. 1లక్ష ముఖ విలువ తో దేశంలోని అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పొందినట్లు వెల్లడించింది. ఈ ఇష్యూ యొక్క మెచ్యూరిటీ/కాల పరిమితి ఐదు సంవత్సరాలుగా ఉంటుంది, వడ్డీ చెల్లింపు యొక్క ఫ్రీక్వెన్సీ అర్ధ సంవత్సరం. సురక్షితంగా జారీ చేయబడిన స్టేబుల్ గా క్రిసిల్ ద్వారా రేట్ చేయబడ్డాయి మరియు బిఎస్ఈ యొక్క డెట్ మార్కెట్ విభాగంలో జాబితా చేయబడ్డాయి. ముత్తూట్ ఫిన్కార్ప్కు నమ్మకం మరియు సమగ్రత ప్రధానమైనవి. జారీ చేయబడినఎనఃసిడిలలో భారతదేశంలోని అతిపెద్ద బ్యాంక్ పెట్టుబడి పెట్టడం మాకు సంతోషంగా ఉంది మరియు దీని ద్వారా వచ్చే ఆదాయం తదుపరి రుణాలు, వ్యాపార కార్యకలాపాలు మరియు మరింత విస్తరణ మరియు వృఎద్ధి ప్రణాళిక కోసం ఉపయోగించబడుతుంది. మా కస్టమర్ల జీవితచక్ర అవసరాలను తీర్చడానికి వినూత్న ఉత్పత్తులు మరియు సేవలను తీసుకురావడానికి మేము మరింత కృఎషి చేస్తాము. ఈరోజు, మా మిలియన్ల మంది కస్టమర్లు తమ నమ్మకాన్ని అందించినందుకు మరియు ఈ సంవత్సరాల్లో మాకు మద్దతునిస్తూ, సామాన్యుల అవసరాలను తీర్చడంలో మరియు ఆర్థిక సమ్మిళితతను ఎనేబుల్ చేయడంలో మాకు సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ముత్తూట్ ఫిన్కార్ప్ సీఈఓ షాజీ వర్గీస్ అన్నారు.

## వాహనదారులకు షాక్..

### 80 శాతం పెరగనున్న పీయూసీ సర్టిఫికేట్ చార్జీలు

న్యూఢిల్లీ.... భారతదేశంలో వాయుకాలుష్యం భారీగా పెరిగిపోతున్న తరుణంలో రవాణా శాఖ 'పొల్యూషన్ అండర్ కంట్రోల్' (పియుసి) సర్టిఫికేట్ల కోసం చార్జీలను పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లు ప్రకటించింది. పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పియుసి) సర్టిఫికేట్ల కోసం రవాణా శాఖ ఛార్జీలను పెంచనున్నట్లు, దీనికి సంబంధించిన ఒక ప్రతిపాదన రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించినట్లు సీనియర్ డిపార్ట్మెంట్ అధికారి వెల్లడించారు. 2011 నుంచి పీయూసీ చార్జీలు పెంచలేదని.. రానున్న కొత్త రేట్లు ద్రవ్యోల్బణం రేటుపై ఆధారపడి ఉంటాయని స్పష్టం చేసారు.కొత్త రేట్లు అమల్లోకి వస్తే ధరలు మునుపటి కంటే దాదావు 80 శాతం పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు రవాణా మంత్రి కైలాష్ గహ్లోట్' తెలిపారు. కొత్త ధరలు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనేది త్వరలోనే తెలుస్తుంది.సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ 1989 ప్రకారం, ప్రతి వాహనం నిర్ణీత వ్యవధి ముగిసిన తర్వాత తప్పకుండా పీయూసీ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. ప్రస్తుతం ఢిల్లీలో పీయూసీప్రూఫ్ పీజు ద్విచక్ర వాహనాలకు రూ.60, పెట్రోల్ ఫోర్ వీలర్ల కోసం రూ. 80, డీజిల్ ఫోర్ వీలర్స్ కోసం రూ. 100. ఈ రేటుపైన 18 శాతం జీఎస్టి కూడా వసూలు చేస్తారు. పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు రూ.10000 జరిమానా లేదా ఆరు నెలలు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. ఢిల్లీలో సుమారు 85 శాతం టూ వీలర్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండానే తిరుగుతున్నట్లు సమాచారం. ఇందులో సుమారు 27.8 లక్షల కార్లకు, 69.8 లక్షల టూ వీలర్లకు పీయూసీ సర్టిఫికేట్ లేకుండా తిరుగుతున్నాయని తెలుస్తోంది. రానున్న రోజుల్లో సంబంధిత శాఖ ఇలాంటి వాహనాల మీద కఠినమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సమాచారం.



# మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి తమిళిసై?



చెన్నై...తెలంగాణ గవర్నర్‌గా 2019 సెప్టెంబరులో తమిళిసై నియామకం అయ్యారు. అంతకుముందు ఆమె వ్యవహరించారు. ఈ నెల ప్రారంభంలో వెలువడిన ఎన్నికల్లో సంచలనం ఫలితం వచ్చిన తెలంగాణలో మరో కీలక మార్పు చోటుచేసుకోనుందా..? రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై దేగ కన్ను వేసేందుకు కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయేనుందా..? వచ్చే లోక్ సభ ఎన్నికల ముందు కీలక పరిణామం జరగనుందా? ఇదే తరహా ఊహాగానాలు వెలువడుతున్నాయి.

● తెలంగాణ గవర్నర్‌గా తప్పించే అవకాశాలు ● బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం
● తమిళసై స్థానంలో గవర్నర్‌గా రిటైర్డ్ ఐపీఎస్.. ● తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా తమిళసైకి అవకాశం

అనూహ్యంగా రాష్ట్ర గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ గవర్నర్ గా 2019 సెప్టెంబరులో తమిళిసై నియామకం అయ్యారు. అంతకుముందు ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. స్వతహాగా గైనకాలజిస్ట్ డాక్టర్ అయిన తమిళిసై వైద్యురాలిగా విశేష పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. బీజేపీ తమిళనాడు చీఫ్ అనంతరం ఈమె తెలంగాణ గవర్నర్ గా వచ్చారు. తమిళిసై స్థానంలో రిటైర్డ్ ఐపీఎస్ అన్నామలైను తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా నియమించారు. ఆయన హయాంలో బీజేపీ తమిళనాడులో బలపడింది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కాగా, తమిళిసై నాలుగేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. మరోవైపు 2024 ఏప్రిల్ లో జరిగే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆమె భావిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకనే తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేయాలనుకుంటున్నారని అంటున్నారు. ఇందుకు అనుమతి తీసుకునేందుకు తమిళిసై ఢిల్లీ వెళ్తున్నారు. – పీకే ఎంట్రీ : వైసీపీ టీడీపీ లిస్ట్ లేట్ అవుతుందా....!? పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గానూ.. తమిళిసై.. తమిళనాడు పక్కనే ఉండే కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్ కూడా. లెఫ్టినెంట్ గవర్నర్ గా ఉన్న మాజీ ఐపీఎస్ కిరణ్ బేడీని తొలగించి తమిళిసైని నియమించారు. కేంద్ర పాలిత ప్రాంతం. వాస్తవానికి ఇక్కడ గవర్నర్ కు సీఎం కన్నా ఎక్కువ అధికారాలు ఉంటాయి. అయినప్పటికీ ఈ రెండు పదవులను వదులుకుని తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి వెళ్లనున్నట్ల చెబుతున్నారు. ఎంపీగా గెలవాలన్న లక్ష్యంతో ఉన్నారు. గతంలో మూడు సార్లు అసెంబ్లీకి. రెండుసార్లు పార్లమెంట్ కు పోటీ చేసి ఓడిపోయారు. ఒక్కసారి మాత్రమే డిపాజిట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో తూత్తుకూడిలో కరుణానిధి కుమార్తె కనిమొళిపై పోటీచేసి పరాజయం పాలయ్యారు. తెలంగాణ గవర్నర్ గా తమిళిసైను తప్పించాలన్నది బీజేపీ హైకమాండ్ నిర్ణయం అనే వాదన కూడా వస్తోంది. తమిళిసై స్థానంలో రిటైర్డ్ ఐపీఎస్ ను నియమించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. బీజేపీ.. తెలంగాణలో పది పార్లమెంటు సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు ఈ రిటైర్డ్ ఐపీఎస్ ఎవరా? అనేది తేలాల్సి ఉంది. ఇప్పుడు బీజేపీ తమిళనాడు చీఫ్ గా ఉన్న అన్నామలై రిటైర్డ్ ఐపీఎస్ కావడం గమనార్హం. కొసమెరువు: ఉమ్మడి రాష్ట్రంలో 2010లో గవర్నర్ గా నియమితులైన నరసింహన్ ఐపీఎస్ అధికారే. ఆయన సుదీర్ఘ కాలం అంటే.. దాదావు 9 ఏళ్లు పైగా గవర్నర్ గా కొనసాగారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ గవర్నర్ గా కొనసాగారు.

### సముద్రంలో ఎక్కడ దాక్కున్నా..

# వారిని వేటాడతాం!

● వాణిజ్య నౌకలపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించాం
● కఠిన చర్యలు తీసుకుంటామన్న రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
● ఎంవీ కెమ్ ప్లూటో వాణిజ్య నౌకపై డ్రోన్ దాడి నిజమేనన్న భారత నేవీ



ముంబయి: భారత్కు వస్తోన్న వాణిజ్య నౌకలపై ఇటీవల జరిగిన దాడులను కేంద్రం తీవ్రంగా పరిగణించినట్లు రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. నౌకలపై వరుస దాడుల నేపథ్యంలో సముద్ర జలాల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. ఈ దాడులకు పాల్పడిన వారు సముద్రం లో ఎక్కడ దాక్కున్నా.. వేటాడి, పట్టుకుంటామని స్పష్టం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధనౌక ఐఎన్ఎస్ ఇంఫాల్ ను ముంబయి వేదికగా నౌకాదళంలో ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి ఈమేరకు మాట్లాడారు.గుజరాత్ తీరానికి సమీపంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తోన్న వాణిజ్య నౌక ఎంవీ కెమ్ ప్లూటోపై డిసెంబర్ 23న డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సమాచారం అందుకున్న భారత నౌకాదళం వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. ఐసీజీఎస్ విక్రమ్ రక్షణలో ఆ వాణిజ్య నౌక ముంబయి పోర్టు ప్రాంతానికి చేరుకుంది. ఈ దాడి ఇరాన్ భూభాగంపై నుంచే జరిగిందని అమెరికా రక్షణశాఖకు చెందిన పెంటగాన్ వెల్లడించింది. అయితే, అమెరికా ఆరోపణను ఇరాన్ ఖండించింది. అంతకుముందు ఎంవీ సాయిబాబాపైనా దాడి జరిగింది. ఈ పరిణామాల నడుమ భారత హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మోడీనే మళ్లీ ప్రధాని కావాలి

● అత్యధికంగా కోరుకుంటున్న ఏపీ ప్రజలు ● ఏబీపీ సీఓటర్ సర్వేలో వెల్లడి! ● 56 శాతం మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల మొగ్గు మోదీ వైపు ● కాంగ్రెస్ నేత రాహుల్‌కు జనం మద్దతు తక్కువే
● మోడీకి ఉన్న మద్దతు బీజేపీకి లేదు ఎందుకో ?



అమరావతి.... : ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీకి అసలు బలం లేదు. మూడు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కొంత చరిత్ర ఉంది. అయితే ఏపీ ప్రజలు ఇప్పుడు ప్రధానిగా ఎవరు కావాలని అడిగితే.. మోదీనే కావాలని కోరుతున్నారు. 56 శాతం మంది ఏపీ ప్రజల చాయిస్ ప్రధాని మోదీనే. ఈ విషయం ఏబీపీ న్యూస్ – సీఓటర్ ఒపీనియన్ పోల్లో వెల్లడయింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రధానిగా ఎవరు ఉండాలని కోరుకుంటారనే ప్రశ్న సహజంగానే ఆసక్తి రేవుతంది. ఎందుకంటే ఏపీలో ప్రాంతీయ పార్టీల హవా ఉంది. సీఎం జగన్, మాజీ సీఎం చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ లు మాస్ లీడర్లుగా ఉన్నారు. ఏ ఎలాంటి పదవికైనా ఆయా పార్టీల సానుభూతిపరులు వారినే కోరుకుంటారు. అయితే వారు ప్రధాని పదవి రేసులో ఉండరు కాబట్టి.. ప్రధాని మోదీ, రాహుల్ చాయిస్ గా ఏపీ ప్రజల్లో ఉన్న ఆదరణ గురించి ఏబీపీ – సీఓటర్ ఒపీనియన్ పోల్ జరిపింది. ఇందులో దేశం మొత్తం ఎవరు ఉండాలని కోరుకుంటున్నారో వారినే ఏపీ ప్రజలు కోరుకుంటున్నారని తేలింది. తెలంగాణ కంటే ఏపీలోనే ఎక్కువ మంది ప్రధాని మోదీ పరిపాలనపై ఎంతో నమ్మకంగా ఉన్నారు. మూడో సారి కూడా ఆయనే ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. ఏపీ ప్రజల్లో 56 శాతం మంది ఆయన పాలనా తీరును సమర్థించి మళ్లీ ప్రధాని కావాలనుకుంటున్నారు. దేశంలో అత్యంత కీలకమైన, ఖచ్చితమైన సర్వేలు అందిస్తుందని రికార్డు సీఓటర్ సంస్థకు ఉంది. దీ పేరును 56 శాతం మంది అంగీకరించారు. తెలంగాణలో ఈ పర్సంటేజీ యాభై శాతం మాత్రమే ఉంది. అంటే.. . తెలంగాణ కంటే ఏపీలో మోదీకి ఎక్కువ మంది ఫ్యాన్స్ ఉన్నట్లు అన్నమాట. దక్షిణాదిలో మోదీకి మద్దతు లేదని కొంత మంది ప్రచారం చేస్తూ ఉంటారు. అయితే ప్రధానిగా మోదీకే ఎక్కువ మంది మద్దతు తెలువుతున్నారు. ఏపీలో 56, తెలంగాణలో 50 శాతం మంది మోదీకి మద్దతు తెలువుతూంటే.. రాహుల్కు మాత్రం ఏపీలో 34 శాతం.. తెలంగాణలో 40 శాతం మంది మాత్రమే అనుకూలంగా ఉన్నారు. ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా లోక్ సభ ఎన్నికలు.. కేంద్రం లో ఎవరు పరిపాలన చేయాలన్న దానిపై మోదీకే ఎక్కువగా మద్దతు తెలువుతున్నారు. ఏపీలో మోదీకి అంత భారీగా మద్దతు ఉంటే బీజేపీ ఎందుకు ఏపీలో ఎదగలేకపోతోందని కొంత మందికి డౌట్ వస్తుంది. మోదీని వ్యతిరేకించే పార్టీ ఏపీలో లేదు. మూడు ప్రాంతీయ పార్టీలు మోదీ పాలనను ఆకాశానికి ఎత్తేస్తూ ఉంటాయి. టీడీపీ, వైసీపీ, జనసేన మూడు పార్టీలు మోదీకి సపోర్టు చేస్తూ... వ్యూహాత్మకంగా వ్యవహరిస్తు న్నాయి. అందుకే ఏపీలోని పాతిక లోక్ సభ సీట్లలో ఎవరు గెలిచినా ఎన్డీఏ ఖాతాలోనే ఉంటాయని సెటైర్లు పడుతూ ఉంటాయి. అయితే ప్రాంతీయ పార్టీల వ్యూహమే బీజేపీని ఎదగకుండా చేస్తున్నని అనుకోవచ్చు.

### జేడీయూ అధ్యక్ష పదవికి

# లలన్ సింగ్ గుడ్‌బై

● బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కు రాజీనామా పత్రం అందజేత ● రాజీనామా ఇంకా ఆమోదించలేదంటున్న పార్టీ వర్గాలు ● పార్టీ భవిష్యత్ కార్యాచరణపై రాజకీయ చర్చలు? ● గత కొంత కాలంగా లలన్‌పై నితీష్ అసంతృప్తి



లక్నో .. బీహార్లోని అధికార పార్టీ జనతా దళ్–యునైటెడ్లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ మంగళవారంనాడు రాజీనామా చేశారు. జేడీయూలో కీలక వ్యక్తిగా పేరున్న లలన్ సింగ్ తన రాజీనామా పత్రాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్కు పంపినట్టు పార్టీ వర్గాల సమాచారం. పాట్నా: బీహార్లోని అధికార పార్టీ జనతా దళ్–యునైటెడ్ లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ మంగళవారం రాజీనామా చేశారు. జేడీయూలో కీలక వ్యక్తిగా పేరున్న లలన్ సింగ్ తన రాజీనామా పత్రాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్కు పంపినట్టు పార్టీ వర్గాల సమాచారం. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై రాజకీయ చర్చలు జరగనున్నట్టు ఊహాగానాల వినిపిస్తున్న నేపథ్యంలో పార్టీ పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. లలన్ సింగ్ రాజీనామాను నితిష్ కుమార్ వెంటనే ఆమోదించలేదని తెలుస్తోంది. లలన్ సింగ్ రాజీనామా నిర్ణయం వెనుక ఇతమిత్థమైన కారణం ఏమిటనేది కూడా ఇంకా తెలియలేదు. పార్టీలో అంతర్గతంగా చిక్కులు తలెత్తి ఉండవచ్చని, ఈ పరిణామంతో బీహార్ రాజకీయ ముఖచిత్రంలో అస్థిరత తలెత్తే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈనెల 29న జేడీయూ కీలక సమావేశం జరుగనున్నందున లలన్ సింగ్ రాజీనామా ఆమోదంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ను పార్టీ చీఫ్ పదవి నుంచి తప్పించే అవకాశం ఉందని పార్టీ అంతర్గత వర్గాల్లో ఇంతకుముందు కూడా వినిపించింది. లలన్ సింగ్ స్థానంలో స్వయంగా నితీష్ కుమార్ ఆ బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తకుండా ఉండేందుకు లలన్ సింగ్ను తప్పించాలని నితీష్ సన్నిహితులు ఆయనకు సూచించారని కూడా చెబుతున్నారు.కాగా, లలన్ సింగ్ ప్రవర్తనపై కూడా నితీష్ కుమార్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నట్టు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసలాద్ యాదవ్, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్కు లలన్ సింగ్ దగ్గరవుతుండటం నితీష్ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు.

# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ..

● ఖైబర్ పఖ్తుంఖ్వా నుంచి సవీరా పర్కాశ్ పోటీ
● ఈసీ 5శాతం మహిళల పోటీకి అవకాశం
● దీంతో పీకే-25 స్థానానికి నామినేషన్ దాఖలు
● ఎవరీ డా.సవీరా పర్కాశ్? అంటూ నెటిజన్ల ఆరాలు
● అనూహ్యంగా పెరుగుతున్న మద్దతు
● వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు




ఇస్లామాబాద్: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల కు సిద్ధమవుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అక్కడ జాతీయ అసెంబ్లీతో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ ) పోటీ చేస్తుండటం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వా లోని బునేర్ జిల్లా నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పీకే–25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్యర్థులు ఉండాలంటూ పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లాలోని జనరల్ స్థానం నుంచి పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టికెట్‌పై సవీరా పోటీ చేస్తున్నారు. బునేర్ నుంచి సార్వత్రిక ఎన్నికలకు పోటీ చేస్తున్న తొలి మహిళ కూడా ఈమే కావడం విశేషం.

**ఇంతకీ ఎవరీ సవీరా పర్కాశ్..?**

ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీ నుంచి సవీరా పర్కాశ్ 2022లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆమె తండ్రి ఓం పర్కాశ్ రిటైర్డ్ డాక్టర్. గత 35 ఏళ్లుగా ఓం పర్కాశ్.. బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సవీరా కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె.. బునేర్‌లో పీపీపీ మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 28,600 మంది పోటీ చేస్తుండగా ఇందులో దాదాపు 3000 మంది మహిళలున్నారు. అయితే, హిందూ కమ్యూనిటీకి చెందిన ఏకైక మహిళ సవీరానే. ముస్లిం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న బునేర్ నుంచి ఆమె పోటీ చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఆమెకు పలువురు హక్కుల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మద్దతు ప్రకటిస్తున్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

● తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలిసారి ప్రధానితో సమావేశం ● విభజన హామీలు, పెండింగ్ నిధులపై చర్చ? ● వివిధ అంశాలపై ప్రధానికి నివేదిక?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు మంగళవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. విభజన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై వారు చర్చించినట్లుగా తెలుస్తోంది. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు సహా వివిధ అంశాలపై సీఎం, డిప్యూటీ సీఎం... ప్రధానికి ఓ నివేదిక ఇచ్చారని తెలుస్తోంది. తెలంగాణలో ఆర్థిక శాఖను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి చూస్తున్నారు. ప్రధానితో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, కొత్త ప్రాజెక్టుల గురించి చర్చ, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇతర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీ అనంతరం ఏఐసీసీ అగ్ర నేతలను కలిసి మంత్రవర్గ విస్తరణ, ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించే అవకాశం ఉంది.

# లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ఫోకస్..

### హైదరాబాద్‌కు అమిత్ షా రాక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో ఎక్కువ సీట్లు సాధిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికల్లో ఆశించిన సీట్లు సాధించలేక పోయామన్నారు. అయితే 8 అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే గెలిచినా.. దాదావు 30 లక్షల ఓట్లతో 14 శాతం ఓట్లను సాధించడం సానుకూలమైన పరిణామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని మూడోసారి గెలిపించేందుకు దేశ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజానీకం ఎదురుచూస్తోందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ ను మరింత పెంచుకునేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు సాధించినా.. కానీ ఆ వెంటనే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 4 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సారికూడా అదే మాదిరిగా సాధ్యమైనని ఎంపీ సీట్లు గెలుచుకునే దిశగా పకడ్బందీ వ్యూహాలతో ముందుకెళ్లాలని జాతీయ నాయకత్వం రాష్ట్ర నేతలకు సూచిస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ బీసీ నినాదం ఎత్తుకుంది. అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎంను చేస్తామని ప్రకటించింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మద్దతు తెలిపింది. అయినా సరే కాషాయ పార్టీకి ఓట్లు, సీట్లు రాకపోవడంతో లోతైన విశ్లేషణ జరగాల్సి ఉందనే బీజేపీ అధిష్టానం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే లోక్సభ ఎన్నికలకు రాష్ట్ర స్థాయిలో పార్టీ శ్రేణులను సంసిద్ధం చేసేందుకు డిసెంబర్ 28న రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ సమీపంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి కేంద్రం హోంమంత్రి అమిత్ షా హాజరవుతారని వెల్లడించారు. రాష్ట్రంలోని పార్టీ, మండలశాఖ అధ్యక్షులు మొదలు రాష్ట్రస్థాయి నేతల వరకు హాజరవుతారని చెప్పారు. రానున్న ఎన్నికలకు 90 రోజుల కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. కొంగర కలాన్ లో నిర్వహించే కార్యకర్తల సమావేశంలో అసెంబ్లీ



ఎన్నికల ఫలితాల సమీక్ష చేస్తారు. వచ్చే లోక్ సభ ఎన్నికలకు ఎలా సన్నద్ధం కావాలి? ఏయే అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి? ఎలాంటి వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికలతో ముందుకెళ్లాలనే దానిపై రాష్ట్ర పార్టీ నేతలకు అమిత్ షా దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.

### సన్ బర్న్ ఈవెంట్ రద్దు : వెనక్కి తగ్గిన నిర్వాహకులు

హైదారాబాద్ లో సన్బర్న్ ఈవెంట్ ను ఆర్గనైజర్స్ క్యాన్సిల్ చేశారు. న్యూ ఇయర్ వేళ మదాపూర్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తొలుత ఏర్పాట్లు చేశారు. బుక్మై షోలో టికెట్ల విక్రయాన్ని కూడా ప్రారంభించారు. పోలీసులు అనుమతి ఇవ్వకముందే టిక్కెట్స్ విక్రయాలపై వివాదం రేగింది. సన్ బర్న్ ఈవెంట్ నిర్వాహకుడు సుమంత్పై కేసు నమోదైంది. అనుమతి తీసుకోకుండా టికెట్లు విక్రయించినందుకు గానూ బుక్ మై షోపై చర్యలు చేపట్టారు. బుక్ మై షోకు నోడల్ అధికారులు నోటీసులిచ్చారు. ఆ తర్వాత నుంచి బుక్ మై షోలో సన్ బర్న్ ఈవెంట్ టిక్కెట్స్ విక్రయాలను నిలిపివేశారు. సన్బర్న్ అనేది మెగా మ్యూజిక్ ఈవెంట్. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈవెంట్లు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మద్యం తాగేందుకు అనుమతి ఉంటుంది. అందువల్లే అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని ఈవెంట్ పైవిమర్శలున్నాయి.

## పరిశ్రమలకు అన్ని విధాలుగా సహకరిస్తాం

### ఫాక్స్ కాన్ ప్రతినిధులకు సీఎం రేవంత్ భరోసా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లక్షమందికి ఉపాధి కల్పించే ఫాక్స్ కాన్ సంస్థ బృందంతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫాక్స్ కాన్ కు చెందిన హాన్ హాయ్ ప్రెసిషన్ ఇండస్ట్రీస్ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం, రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సి ఎస్ శాంతి కుమారి, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీఎం. ప్రజల ఆకాంక్షలను కాపాడే బాధ్యత కొత్తగా ఏర్పడిన తమ ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని వర్గాలకు స్నేహపూర్వకంగా ఉండే విధానాన్ని అవలంభిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు కూడా పూర్తి సహాయ, సహకారాలందిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడంతోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు రేవంత్ రెడ్డి. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు కరోనా రోగుల మృతి?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు కరోనా పాజిటివ్ పేషంట్లు మృతి చెందారు. ఆసుపత్రిలో ఇతర ఆరోగ్య సమస్యలతో చికిత్సకు చేరారు వారిద్దరు. అనంతరం వారికి కరోనా నిర్ధారణ అయింది. వారిలో ఒకరికి 60, మరొకరికి 42 సంవత్సరాలు.వీరిద్దరిలో ఒకరు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చారని వైద్యులు చెప్పారు. పరిస్థితి విషమించి రోగి మృతిచెందినట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేంద్ర తెలిపారు. మరో రోగి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి, పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వారిద్దరికీ కరోనా ఉన్నట్లు అనంతరం తేలిందని చెప్పారు. ఆసుపత్రిలో ఇద్దరు పీజీ మెడికోలకు కూడా పాజిటివ్ వచ్చిందని, వారు ప్రస్తుతం హోం ఐసోలేషన్లో ఉన్నారని తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు అంటున్నారు. తెలంగాణలో కరోనా కేసులు ఇప్పటికే 50 దాటాయి. దేశంలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మళ్లీ మాస్కులు, భౌతిక దూరం వంటి నిబంధనలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా వేరియంట్ అంతగా ప్రమాదకరం కాకపోయినప్పటికీ ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.



# ఈ నెల 28 నుంచే ప్రజాపాలన

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: ప్రభుత్వానికి కళ్లు, చెవులు ప్రభుత్వ అధికారులే. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ చేపట్టాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ అన్నారు. మంగళవారం ప్రజాపాలనపై ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి. ప్రతి మండలంలో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకుకొని ప్రతి దరఖాస్తును స్వీకరించాలని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తు దారునికి 5 నిమిషాల నుంచి10 నిమిషాల సమయం కేటాయించాలి. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైందని, అధికారులు బాధ్యతాయితంగా పని చేయాలన్నారు. దరఖాస్తు దారునికి రూపాయి ఖర్చు లేకుండా చూడాలన్నారు. అలాగే తగిన్నన్ని కౌంటర్లు, ఏర్పాటు చేసి రశీదు అందజేయాలన్నారు. అనంతరం ప్రతి దరకాస్తు వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు రావలసిన హక్కులు..హామీలను

# త్వరితగతిన అమలు చేయాలి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణకు రావలసిన హక్కులు, హామీలను త్వరితగతిన అమలు చేయాలని ప్రధాని మోడీని కోరడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన తర్వాత తెలంగాణ భవన్ లో.. సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పరంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రజాస్వామ్య,ఫెడరల్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం మొట్ట మొదటిసారిగా దేశ ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా సీఎం హోదాలో రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం హోదాలో (భట్టి విక్రమార్క) కలవడం జరిగిందన్నారు. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి రావలసిన విభజన చట్టంలోని హక్కులు, ప్రయోజనాల గురించి దేశ ప్రధాని మోడీ దృష్టికి తీసుకు వెళ్ళాం. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి కోరి తెచ్చుకున్నదే..నీళ్లు, నిధులు, నియామకాల కోసం. వీటికి సంబంధించి విభజన చట్టంలో పేర్కొన్న హక్కులను సాధించడంలో పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. విభజన చట్టం ద్వారా బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ ప్రాజెక్టులను వెంటనే ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం. తెలంగాణ కావాలని ఏ నీళ్ల కోసం పోరాటం చేసామో...ఆ నీళ్లను ఈ రాష్ట్రానికి అందించడానికి విభజన చట్టంలో పొందు పరిచినట్టుగా సాగునీటి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని అందుకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పరిగణలోకి తీసుకొని సాంక్షన్ ఇవ్వాలని కోరారు. ఐఏఎం, సైనిక్ స్కూల్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా 14 రోడ్ల ప్రతిపాదనలు, విభజన చట్టం ప్రకారం బ్యాక్ డెవలప్మెంట్ ఫండ్ పెండింగ్ గ్రాంట్స్ విడుదలకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కి ఆదేశాలు ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. 2019 -20 నుంచి 2023- 24 వరకు పెండింగ్ లో ఉన్న దాదావు 1800 కోట్ల రూపాయలు విడుదల చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అద్భుతమైన తెలంగాణగా నిర్మించాల్సిన బిఆర్ఎస్ ఆర్థిక అరాచకంతో ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, మించిన అప్పులు తెచ్చి రాష్ట్రంపై పెనుబారం మోపిన విషయాన్ని ఈ సందర్భంగా మోడీ దృష్టికి తీసుకువెళ్ళాం. ఈ ఆర్థిక పరిస్థితి నుంచి బయటపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ భవిష్యత్తు ఆర్థిక అవసరాలను తీర్చేందుకు పెండింగ్ బకాయిలు ఇవ్వాలని ప్రధానిని కోరారు. 2019 -20,



2020-21 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్ బకాయిలు 450 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 2,250 కోట్ల రూపాయల గ్రాంట్స్ ను సాధ్యమైనం త వీలుగా విడుదల చేయాలని, రాష్ట్ర ప్రయోజనా ల దృష్ట్యా ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టడం కోసం సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం కోసం విద్యా వైద్య వ్యవస్థలను బలోపేతం చేయడం కోసం ఇతోధికంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయ సహకారాలను అందించాలని చేసిన తమ విజ్ఞప్తిని ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్రం ఒక రాష్ట్రానికి అందించాల్సిన సాయం ఏ విధంగా అందిస్తామో అదేవిధంగా అందిస్తామని ప్రధానమంత్రి స్పందించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన శ్వేతపత్రం వివరాల గురించి ప్రధానమంత్రి కి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.

## ఎర్ర జెండా నీడలో విశ్వం: కూనంనేని

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటుందని సీపీఐ తెలంగాణ కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు సీపీఐ కార్యాలయంలో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, నారాయణ, చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ 99వ వార్షికోత్సవ శుభాకాక్షలు. కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ప్రకటించుకున్న రోజు అనేక బలిదానాలను, అనేక త్యాగాలను ఎదుర్కొని 99 ఏళ్లుగా ముందుకు నడుస్తున్నా. 1849 కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్ట్ మేనిఫెస్టో రూపొందించారు అని కూనంనేని సాంబశివరావు తెలిపారు. రష్యా విప్లవం ప్రపంచానికి ఒక మార్గదర్శకాన్ని ఇచ్చింది. బలం ఉన్నోడిదే రాజ్యం కాదు.. శ్రమ పడ్డోడిదే రాజ్యమని కార్ల్‌మార్క్స్ నూతన మార్గాన్ని సూచించారు. ఆ వునాదుల మీదే భారతంలో సీపీఐ ఉద్భవించింది. కమ్యూనిస్ట్ పార్టీ ఉద్భవించిన తర్వాతే అనేక చట్టాలు, సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. దేశంలో ఔట్ సోర్సింగ్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. కోట్లాది మంది పేదరికంతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. పాలకుల ప్యారమీటర్స్ పేపర్ల వరకే పరిమితమవుతున్నాయి. ఎర్రజెండా పార్టీ నుంచి ఒక్క ఎమ్మెల్యేని తెలంగాణలో గెలిచాను. రోజుకొక పార్టీ మారే హీనులు కమ్యూనిస్టుల పార్టీలపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారు. 99 ఏళ్లలోకి అడుగు పెట్టాం. ఏడాది పాటు కమ్యూనిస్ట్ ఉత్సవాలు జరుకుంటాం అని కూనంనేని సాంబశివరావు ప్రకటించారు

## దేశాన్ని విచ్ఛిన్నం చేస్తే ఊరుకోం: నారాయణ

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః దేశాన్ని మోదీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ హెచ్చరించారు. మంగళవారం నాడు సీపీఐ కార్యాలయంలో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, నారాయణ, చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... బీజేపీ ప్రమాదకర సిద్ధాంతాలతో, ఆలోచనలతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. అయోధ్య రామమందిరానికి నాంది పలికిది ఎల్కే అద్వానీ.. కానీ అదే ఆద్వానిని రామ మందిర ప్రారంభోత్సవానికి రావొద్దని చెప్పారు అని నారాయణ తెలిపారు. బీజేపీ మోస్ట్ క్రిమినల్ గవర్నమెంట్. క్రిమినల్ గ్యాంగ్, మోదీ, అమిత్ షా, క్రిమినల్ గ్యాంగ్ దేశాన్ని పరిపాలిస్తోంది. దేశ సంపదను ఆదానీ చేతికి అప్పగించారు. లెఫ్ట్ వింగ్ ప్రమాదకరమని చెబుతున్నారు. ఉప చట్టాలను మరింత ప్రమాదకరగా తయారుచేస్తున్నారు. దేశానికి రైట్ వింగ్ ప్రమాదకరమా..? లెఫ్ట్ వింగ్ ప్రమాదకరమా అనేది తెల్సుకోవాల్సిన అవసరం ఉంది అని నారాయణ తెలిపారు.

## ప్రాజెక్టుల పేరుతో దోపిడీ: కోమటిరెడ్డి



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః బీఆర్ఎస్ పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణలో పాలనను గాడిలో పెడుతున్నామని, ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జీ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం డిజైన్ చేశానని చెప్పుకున్న కేసీఆర్ ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని, కనీసం కాలువలు తవ్వ లేదని విమర్శించారు. మేడిగడ్డ కుంగిపోవటం తెలంగాణకే తలవంపులని అన్నారు. మేడిగడ్డ కుంగటం విధ్వంస చర్య అని కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పేదవాడి ఆత్మగౌరవం నిలబెడతామని, నిజాయితో కూడిన పాలన ప్రజలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్లను బలోపేతం చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు సమర్ధవంతంగా కృషి చేయాలి
- పల్లె దవాఖాన, బస్తీ దవాఖానల పనితీరు మెరుగుపరుచుకోవాలి
- మాత శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలి
- అర్హులైన నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇచ్చి సహజ డెలివరీలు జరిగేలా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చొరవ చూపాలి
- టీబీ , కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలి. గ్రామ సభల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలి
- నేషనల్ హెల్త్ మిషన్‌పై ఉన్నత స్థాయి సమీక్షలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు అదేశం

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమీక్షలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సమీక్షలో మంత్రి సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువగా ఉండి వారి ఆరోగ్యానికి, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం పై అవగాహన కల్పిస్తూ, వారికి సరైన మందులు అందిస్తూ, బాలింత, శిశు మరణాలను తగ్గించేందుకు వారు చేస్తున్న కృషిని మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ను ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రులలో సహజంగా డెలివరీ లు జరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మాత



శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. చైల్డ్ హెల్త్ లో భాగంగా టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

తెలంగాణ దయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులు వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఈ సమీక్షలో అధికారులను ఆదేశించారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అమలవుతున్న పల్లె , బస్తీ దవాఖాన, ల పనితీరును మెరుగుపరచుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి సందర్భంగా ఆదేశించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల నివారణ కు తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ ల నివారణకు అవసరమైన మందులు, పరీక్షలను అందుబాటులో ఉంచాలి. టీబీ , కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలి. గ్రామ సభల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఈ సమీక్ష సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆర్.వి. కణ్ణన్, అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్, జేడీ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ రాజేశం, డాక్టర్ జాన్ బాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రసాద్ ,డాక్టర్ నందిత, డాక్టర్ శ్రీదేవి డాక్టర్ సుమిత్ర, సిఏఓ, సిఈఓ లు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తా : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి : జిల్లాలోని మారు మూల ప్రాంతంలో ఉన్న వెనకబడిన మండలాలు కొత్తగూడ, గంగారం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు. మంగళవారం మంత్రి కొత్తగూడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, ఐ.టి.డి.ఎ. పీఓ అంకిత్ తో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రెండు మండలాల్లో తాగునీటి కొరత అధికంగా ఉన్నందన నిరంతరంగా నీళ్లు అందించే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవనాలకు మరమ్మతులు ఉంటే నిధులు మంజూరు చేస్తానని, అన్ని వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలోని 14 వేల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తమ దృష్టిలో ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలియజేశారు. నిధులు మంజూరైన చోట త్వరితగతిన పనులు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు బ్యాంక్ అదనపు బ్రాంచికి కోరినందున త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలనను అంకిత భావంతో చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు

## 6 గ్యారంటీల అమలు

## ప్రభుత్వానికి సాధ్యమయ్యేనా?

- అధికారంలోకి రాగానే అమలుకు శ్రీకారం
- ఇప్పటికే ఉచితబస్సు, ఆరోగ్యభీమా అమలు

హైదరాబాద్ .. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చింది. దీంతో వాటి అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి తీసుకొచ్చింది. అలాగే రూ.10 లక్షల ఆరోగ్య బీమా అందుబాటులోకి తెచ్చింది. ఇంకా నాలుగు హామీలు నెరవేర్చాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వాటి అమలు అగ్నిపరీక్షగా మారింది. ముందు నుయ్యి వెనుక గొయ్యిలా ఆర్థిక వ్యవస్థ తయారయింది. సుమారు 7 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రం ఊబిలో కొట్టుమిట్టాడుతోంది. ఈనేపథ్యంలో ఆర్థిక రంగాన్ని గాడిలో పెట్టడం సవాలుగా మారింది. ఆరు గ్యారంటీల అమలు ఇప్పుడు కాంగ్రెస్ కు కష్టంగా కనిపిస్తోంది. హామీలు నెరవేర్చకపోతే ప్రజలు ఊరుకోరు. నెరవేర్చాలంటే నిధుల కొరత. ఇప్పుడు ఏం చేయాలో పాలుపోవడం లేదు.

## బర్దిపూర్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి దామోదర నర్సింహ

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని ఝరాసంఘం మండలం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన దత్తాత్రేయ జయంతి ఉత్సవాల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా పాల్గొన్నారు. ఆశ్రమ పీఠాదిపతి అవధూతగిరి మహారాజ్, వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజానర్సింహా మాట్లాడుతూ.. దత్తాత్రేయుని శుభాశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బర్దిపూర్ దత్తాత్రేయ ఆశ్రమానికి ఆనవాయితీగా ప్రతిసారి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని తెలిపారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## జర్నలిస్టులందరు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

హైదరాబాద్ : మేజర్‌న్యూస్ : టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా యు జె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, యూనియన్ నుసంస్థాగతంగా బలోపేతం చేసేందుకు, జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జి బాలరాజ్ గౌడ్, కార్యదర్శి డి. వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చేందుకు వెంటనే కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నియోజకవర్గాల వారీగా త్వరలోనే శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే మార్గాలపై చర్చించడంతో పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నీ కె.వి రంగారెడ్డి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ముందుకు సాగాలని నిర్ణయిం చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేడే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- రెండు సంఘాల మధ్యనే ప్రధాన పోటీ
- ఐఎన్‌టియూసీకి టీబీజీకేఎస్ అడ్డుకట్ట..?

మంచిర్యాల : సింగరేణిలో గుర్తింపు సం ఘం ఎన్నికలకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కేంద్ర కార్మికశాఖ ఆదేశాల మేరకు బుధవారం గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగనున్నాయి. ఆరేళ్ళుగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గుర్తింపు ఎన్నికల ఘట్టం ఎట్టకేలకు ముగియనుంది. ఇప్పటి వరకు గుర్తింపు సంఘంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పదవీకాలం పూర్తికావడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. నిర్ణీత 2 సంవత్సరాల కాలపరిమితి ముగిసి అదనంగా మరో నాలుగేళ్లు గడిచినా యాజమాన్యం స్పందించకపోవడంతో ఏఐటీయూసీ కోర్టును ఆశ్రయించడం ద్వారా ఎన్నికలకు మార్గం సుగం చేసింది. గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను సింగరేణి అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. ఈ నెల 27న ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. అనంతరం రాత్ర 7 గంటల నుంచి జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతను ప్రకటించనున్నారు. ఓట్ల లెక్కింపు కోసం శ్రీరాంపూర్లోని ఎస్సీఓఏ క్లబ్, మందమర్రిలోని సీఈఆర్ క్లబ్, బెల్లంపల్లిలోని గోలేటి సీఈఆర్ క్లబ్లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో మొత్తం 14,985 మంది ఓటర్లు ఉన్నారు. శ్రీరాంపూర్లో 9124 మంది ఉండగా, మందమర్రిలో 4876, బెల్లంపల్లిలో 985 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల కోసం మూడు ఏరియాల పరిధిలో మొత్తం 31 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, మందమర్రిలో 11 కేంద్రాలు, బెల్లంపల్లి ఏరియాలో 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ప్రధానంగా రెండు జాతీయ సంఘాలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ, సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ మధ్య నువ్వా నేనా అనే చందంగా పోటీ నెలకొంది. వరుసగా రెండు పర్యాయాలు గుర్తింపు సంఘంగా కొనసాగిన బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఈసారి నామమాత్రంగానే తలపడ నుంది. తొలుత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు గుర్తింపు ఎన్నికల్లో పాల్గొనవద్దని నిర్ణయించగా, నిరుత్సాహానికి గురైన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజీనామాలు చేశారు. ఇదే బాటలో సంఘ సభ్యులు అనేక మంది సంఘం నుంచి వెళ్లిపోయి ఇతర సంఘాల్లో చేరారు. దీంతో అప్రమత్తమైన టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత గుర్తింపు ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా సూచించారు. అయితే అప్పటికే సంఘం నుంచి ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీల్లోకి పెద్ద మొత్తం లో వలసలు పెరగడంతో జరగాల్సిన నష్టం జరిగింది. ఇదిలా ఉండగా, ఎన్నికల ప్రచారంలోనూ ఆ సంఘం నుంచి పెద్దగా స్పందన కనిపించ లేదు. దీనికితోడు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముగ్గురూ ఓటమి పాలుకావడంతో గుర్తింపు ప్రచారంలో పాల్గొనలేదు. ఈ కార ణంగా టీబీజీకేఎస్ నాయకుల్లో తీవ్రమైన నిరాశ నిస్ప్రహలు అలుము కున్నాయి. ఇదిలాఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలే గెలుపొందడంతో దాని అనుబంధ ఐఎన్టీయూసీలో ఉత్సాహం నెలకొంది. దీనికి తోడు మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఐఎన్టీయూసీకి సంపూర్ణ మద్దతు ప్రకటించడంతోపాటు ప్రచారంలోనూ పాల్గొన్నారు. దీంతో కార్మికుల మద్దతు తమకే లభిస్తుందన్న నమ్మకంతో ఐఎన్టీయూసీ నాయకులు ఉన్నారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు మొదటి నుంచి గట్టి ప్రయత్నం చేస్తున్న ఏఐటీయూసీ సైతం గుర్తింపు పీఠం తనకే దక్కుతుందన్న నమ్మకంతో ఉంది.

## గురుగోవింద్ సింగ్ పోరాటం చాలా గొప్పది: కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: గురుగోవింద్ సింగ్ పోరాటం చాలా గొప్పదని.. వారి కుమారుల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు వీర్ బాల్ దినోత్సవం సందర్భంగా అమీర్‌పేటలోని గురుద్వార్‌ను సందర్శించి ప్రత్యేక వూజలు చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పదో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా జోరావర్ సింగ్ (9 ఏళ్లు), బాబా ఫతే సింగ్ (6 ఏళ్లు) ధర్మ కోసం బలిదానం అయ్యారని.. వారి పెద్ద కుమారులు సైతం మొఘల్ సైన్యంతో పోరాటం చేసి ధర్మం కోసం బలిదానం చేశారని చెప్పారు. చివరకు గురు గోవింద్ సింగ్ ఇద్దరు పుత్రులు కూడా ఔరంగజేబు సైన్యం బంధించి సిక్కు మతం నుంచి ఇస్లాం మతంలోకి మారాలని ఒత్తిడి చేసిందన్నారు. ఇస్లాంను స్వీకరించాలి, సిక్కు మతాన్ని వదిలేయాలని అనేక రకాలుగా వేధింపులకు, దౌర్జన్యాలకు గురిచేశారని కిషన్‌రెడ్డి తెలిపారు.

# సమాచార శాఖలో అక్రమ పదోన్నతులను ఆపండి

- అధికారులు, సిబ్బంది సీఎస్‌కు మెమోరాండం ద్వారా విజ్ఞప్తి
- తెలంగాణ అధికారులకు మొండి చేయి
- విద్యార్హతలు ఉన్న అధికారిలకే పదోన్నతులు ఇవ్వాలని జీవోలు
- జీవోలు, నిబంధనలు పక్కన పెట్టే ప్రయత్నం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సమాచార శాఖలో అక్రమ పదోన్నతి ప్రయత్నాలను ఆపాలని సమాచార శాఖ తెలంగాణ అధికారులు, సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారు. సమాచార శాఖలోని పోస్ట్‌కు జర్నలిజం, విద్యార్హతలు అవసరమని, కేవలం డబ్బులు, పైరవీలు ఆధారంగానే డిపార్ట్‌మెంట్‌లో అక్రమ పదోన్నతిలు పొందటానికి ప్రయత్నం చేయరాదని, తెలంగాణ అధికారులు, సిబ్బందికి తీవ్రస్థాయిలో అన్యాయం జరుగుతున్నదని సిఎస్‌కు విన్నవించారు. నిబంధనలకు విరుద్ధమైన పదోన్నతిని సమీక్షించి రివర్షన్ చేయాలని ఎంప్లాయిస్ అసోసియేషన్ సిఎస్‌కు విజ్ఞప్తి చేశారు. అధికార వ్యామోహంతో అవినీతి అధికారుల అండదండలతో తెలంగాణ రాష్ట్రంలో ఆధిపత్యం కోసం వెంపర్లాడడం తెలంగాణ అధికారుల మనోస్థైర్యం దెబ్బతింటుందని తెలంగాణ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జర్నలిజంలో ఏమాత్రం అనుభవం ,అర్హతలు లేనివారికి సమాచార శాఖలో పోస్ట్ కోసం ప్రయత్నాలు చేస్తుంటే తెలంగాణ అధికారులు ఆవేదన చెందుతున్నారు. సమాచార శాఖలో పనిచేసే ప్రతి అధికారి డిగ్రీ, పిజి డిప్లమా విద్యార్హతలు కలిగి ఉండాలి. అంతేకాకుండా ప్రెస్ నోట్సు, విజయ గాథలు, వ్యాసాలు, అనర్గళంగా వ్రాయగలిగి ఉండాలి. దేశంలో చాలా రాష్ట్రాలలో సమాచారశాఖ సంబంధాల శాఖలో ఇంజనీరింగ్ విభాగం లేదు. నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం కోసం, ఆనాటి చైర్మన్ సోనియా గాంధీ 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. ప్రమోషన్‌లలో తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం జరిగితే మేము పనిచేయలేము అని తెలంగాణ అధికారులు, ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు.

## హిందూ క్షేత్రాలను ఎందుకు వివాదం చేస్తున్నారు

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: కేరళకు అయ్యప్ప భక్తులు వెళ్లకుండా కుట్రలు చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అయ్యప్ప భక్తుల ఇబ్బందులు పాలకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హిందూ క్షేత్రాలను ఎందుకు వివాదం చేస్తున్నారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని నాశనం చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. తబ్లీగీ జమాత్‌ను ఇస్లామిక్ దేశాలు నిషేధించాయని... ఆ సంస్థని రాష్ట్రానికి ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. కొవిడ్‌ను తెలంగాణ రాష్ట్రానికి తెచ్చిందే తబ్లీగీ జమాత్ సంస్థనేనని చెప్పారు. తిరుపతిలో వులులు వస్తే భక్తులకు కర్రలు ఇస్తారా అని ఎద్దేవా చేశారు. తిరుమలకు భక్తులు రాకుండా కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




# ఆకాశ దేశాన ఇస్రో విజయకేతనాలు

**భారత్ చేస్తున్న ప్రయోగాలను చూసి అంతరిక్ష ప్రయోగాల్లో సక్సెస్ గా నిలిచిన దేశాలు అపహాస్యం చేశాయి. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రపంచ దేశాలు ముక్కున వేలేసుకునేలా అత్యంత క్లిష్టమైన, కీలక ప్రయోగాల్లో ఇస్రో తన సత్తా చాటింది. 2023లో విజయాలే పరమావధిగా ఇస్రో దూసుకుపోయిందనే చెప్పాలి. చంద్రయాన్ -3తో పాటు ఏకంగా సూర్యుడిపైనే తన దృష్టి సారించి ఆదిత్య ఎల్ 1 ప్రయోగంతో తనదైన సక్సెస్ అందుకుని భారత జాతి ఘన కీర్తిని యావత్ ప్రపంచానికి చాటి చెప్పి, భారతీయుడు రొమ్ము విరుచుకుని నిలబడేలా చేసింది.**

**ఈ క్రమంలో 2023లో ఇస్రో ప్రయోగాల గురించి నెమరు వేసుకుంటే....**

## చంద్రయాన్-3

ఇస్రో తన మూడవ చంద్ర అన్వేషణ మిషన్ చంద్రయాన్-3ని జూలై 14, 2023న మధ్యాహ్నం 2:35 గంటలకు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి ఇస్రో యొక్క అతిపెద్ద మరియు బరువైన రాకెట్ ఎల్‌వి 3 మిషన్‌ను మోసుకెళ్లిన తర్వాత చంద్రయాన్-3 అంతరిక్ష నౌక చంద్రుని వైపు ప్రయాణం ప్రారంభించింది. చంద్రయాన్-3 ఆగస్టు 23న చంద్రుని దక్షిణ ధృవం మీద విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసింది. చంద్రుని దక్షిణ ధ్రువంపై అంతరిక్ష నౌకను మృదువుగా దింపిన మొదటి దేశంగా భారత్ అవతరించింది మరియు యునైటెడ్ స్టేట్స్ తర్వాత చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించిన నాల్గవ దేశం. సోవియట్ యూనియన్, మరియు చైనా. చాలా లూనార్ మిషన్లు చంద్రుని దక్షిణ ధృవం మీద ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నిస్తాయి ఎందుకంటే ఈ ప్రాంతం శాస్త్రీయ రహస్యాలు మరియు విశ్వ రహస్యాల నిధి ప్రపంచానికి తెలియజేసింది.

అంతరిక్ష ప్రయోగాలకు శ్రీకారం చుట్టిన భారత ప్రభుత్వం 1969లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)ను ఏర్పాటు చేసింది. మొదట్లో తలపెట్టిన ప్రయోగాల్లో విజయాల కంటే అపజయాలే ఎక్కువ. భారత్ చేస్తున్న ప్రయోగాలను చూసి అప్పటికే అంతరిక్ష ప్రయోగాల్లో సక్సెస్ గా నిలిచిన దేశాలు అపహాస్యం చేశాయి. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రపంచ దేశాలు ముక్కున వేలేసుకునేలా అత్యంత క్లిష్టమైన, కీలక ప్రయోగాల్లో ఇస్రో తన సత్తా చాటింది. చంద్రుడి దక్షిణ ఉపరితలంపై ల్యాండింగ్ అనేది ఇప్పటి వరకు ఎవరికి సాధ్యపడలేదు. అలాంటి చోట ఇస్రో గ్రాండ్ విక్టరీ కొట్టింది. అయితే ఇదంతా ఒక్క సారిగా సాధ్యపడలేదనే చెప్పాలి గత ఐదేళ్లుగా ఏడాదికి 12 ప్రయోగాలు తక్కువ కాకుండా ఉండేలా క్యాలెండర్‌ను సిద్ధం చేసుకుని లక్ష్యం దిశగా వెళుతోంది. అయితే కోవిడ్ కారణంగా రెండేళ్లు ఇస్రో లక్ష్యాలను పూర్తిగా ఇబ్బంది పెట్టింది. 2020, 2021 లో ప్రయోగాలపై తీవ్ర ప్రభావం చూపింది. 2020 లో కేవలం రెండు ప్రయోగాలు మాత్రమే జరిగాయి. ఇక, 2021లో కూడా టార్గెట్ ఎక్కువగానే ఉన్నా అతి కష్టం మీద రెండు ప్రయోగాలను చేపట్టగలిగింది ఇస్రో. ఇక. 2022లో ఐదు ప్రయోగాలు చేపట్టి విదేశాలకు సంబంధించిన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి తన సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసేలా చేసింది. 2023 లో ప్రయోగాల సంఖ్యతో పాటు రికార్డులు సైతం తన ఖాతాలో వేసుకుంది ఇస్రో. చంద్రయాన్ -1 తో చంద్రుడిపై నీటి జాడని కనుగొన్న ఇస్రో. చంద్రయాన్ -2 పాక్షిక విజయంతో అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేక పోయింది. ఆ కొరతను 2023 తీర్చింది. చంద్రుడి ఉపరితలంపై అది కూడా దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాడర్ ల్యాండింగ్ విజయవంతం చేయడంతో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు ఆసక్తిగా చూసేలా చేసింది ఇస్రో.

### అగ్ర రాజ్యాలకు ధీటుగా చంద్రునిపైకి

ఇప్పటి వరకు రష్యా, జపాన్, అమెరికా లాంటి దేశాలు చంద్రుడిపై ప్రయోగాలు చేపట్టినా, దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్ చేయలేక పోయాయి. అలాంటి చోట ల్యాండింగ్ కావడం అక్కడి విశేషాలను ప్రపంచానికి తెలియజెప్పడంలో ఇస్రో సక్సెస్ కొట్టింది.ఇక, చిన్న ఉపగ్రహాలను నింగిలోకి తక్కువ ఖర్చుతో పంపేందుకు ఇస్రో సరికొత్త వాహక నౌక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రూపొందించింది. 2022 లోనే దీన్ని ప్రయోగించిన అనుకున్నంతగా సక్సెస్ కాలేదు. 2023 ఫిబ్రవరిలో లోలను సవరించి విజయవంతం చేసింది.

### 2023 లో 8 ప్రయోగాలు

ఇక చంద్రయాన్- 3 జరిగిన నెలల వ్యవధిలోనే సూర్యుడిపై ప్రయోగం కోసం ఆదిత్య ఎల్ 1 ప్రయోగం చేపట్టింది. ప్రస్తుతం నిర్దేశిత గమ్యం దిశగా ఆదిత్య ప్రయాణం కొనసాగుతోంది. ఇలా 2023 లో మొత్తం 8 ప్రయోగాలను చేపట్టింది ఇస్రో. ఆరు దశాబ్దాల ఇస్రో ప్రయాణంలో 2023 కీలకమనే చెప్పాలి.



## ఎస్ఎస్ఎల్వి-డి2

ఎస్ఎస్ఎల్వి-డి2 15 నిమిషాల విమానం, మరియు ఉపగ్రహాలను భూమి పరిశీలన ఉపగ్రహం-07 , జానస్-1 మరియు అజాదీ సాట్ -2లను 450 కిలోమీటర్ల కక్ష్యలో ఉంచింది. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రెండవ అభివృద్ధి విమానాన్ని ఫిబ్రవరి 10, 2023న ఉదయం 9:18 గంటలకు ఇస్రో ప్రారంభించింది. ఎస్ఎస్ఎల్వి ఇస్రో యొక్క అతి చిన్న ప్రయోగ వాహనం. ఎస్ఎస్ఎల్వి-డి2, లేదా ఈఓఎస్-07 అని పిలువబడే మిషన్, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుండి ప్రయోగించబడింది.

## ఆర్ఎల్వి ఎల్ఈఎక్స్



మొదటిసారిగా ఆర్ఎల్వి ఎల్ఈఎక్స్ రెక్కలున్న హెలికాప్టర్ ద్వారా 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకువెళ్లి, రన్‌వేపై స్వయంప్రతిపత్తి ల్యాండింగ్ కోసం విడుదల చేసింది. ఏప్రిల్ 2న, అంతరిక్ష సంస్థ యొక్క పునర్వినియోగ ప్రయోగ వాహన నమూనా యొక్క స్వయంప్రతిపత్త ల్యాండింగ్ పరీక్ష లేదా ఎయిర్-డ్రాప్ ల్యాండింగ్ ప్రయోగాన్ని ఇస్రో విజయవంతంగా నిర్వహించింది. ఇస్రో తన రీయూజబుల్ లాంచ్ వెహికల్ - టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ మొదటి ప్రయోగాత్మక మిషన్‌ను మే 23, 2016న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి నిర్వహించింది. .ఇస్రో ప్రదర్శించాల్సిన క్లిష్టమైన సాంకేతికతలలో ఒకటి రన్‌వేపై పునర్వినియోగ ప్రయోగ వాహన నమూనా విధానం మరియు స్వయంప్రతిపత్తి ల్యాండింగ్. ఆర్ఎల్వి ఎల్ఈఎక్స్ మిషన్‌లో భాగంగా భారత అంతరిక్ష సంస్థ ఈ మైలురాయిని సాధించింది.

## ఆర్ఎల్వి-టిడి




ఆర్ఎల్వి-టిడిని భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ అండర్‌స్లంగ్ లోడ్‌గా తీసుకువెళ్లి సగటు సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరింది. ముందుగా నిర్ణయించిన పారామితులను పొందిన తర్వాత, ఆర్ఎల్వి-టిడి గాలి మధ్యలో విడుదల చేయబడింది. విడుదల పరిస్థితులలో స్థానం, వేగం, ఎత్తు మరియు శరీర రేట్లు వంటి 10 పారామీటర్‌లు ఉన్నాయి.

ఆర్ఎల్వి-టిడి స్వయంప్రతిపత్తితో విడుదలైంది. విడుదలైన తర్వాత, ఇది దాని ఇంటిగ్రేటెడ్ నావిగేషన్, గైడెన్స్ మరియు కంట్రోల్ సిస్టమ్‌ని ఉపయోగించి అప్రోచ్ మరియు ల్యాండింగ్ విన్యాసాలను ప్రదర్శించింది. ఎయిర్ స్ట్రిప్‌లో స్వయంప్రతిపత్త ల్యాండింగ్‌ను పూర్తి చేసింది. దీనితో, ఇస్రో అంతరిక్ష వాహనం యొక్క స్వయంప్రతిపత్త ల్యాండింగ్‌ను విజయవంతంగా సాధించింది. ఈ వాహన వేగం అంతరిక్షం నుండి వచ్చేటపుడు ఎలా ఉంటుందో అదే విధంగా పరిస్థితులు అనుకరించబడ్డాయి.

## గగన్యాన్ డ్రోగ్ పారాచూట్ పరీక్షలు



గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో మూడు డ్రోగ్ పారాచూట్ విస్తరణ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ఆగస్టు 8 నుండి 10, 2023 వరకు చండీగఢ్‌లోని టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లాబొరేటరీలోని రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్ ఫెసిలిటీ వద్ద విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ ఈ పరీక్షలను నిర్వహించింది. సీరియల్ డెలివరీ రీసెర్చ్ సహకారంతో ఈ పరీక్షలను నిర్వహించింది. రైలు ట్రాక్ రాకెట్ స్లెడ్ వద్ద నిర్వహించబడే సంక్లిష్ట పరీక్షా పద్ధతులు గగన్‌యాన్ ప్రోగ్రామ్‌లోని చిన్న పారాచూట్‌ల పనితీరును పరీక్షించడానికి ఉద్దేశించబడ్డాయి. రాకెట్ స్లెడ్ అనేది ఒక టెస్ట్ ప్లాట్‌ఫారమ్, ఇది రాకెట్‌ల ద్వారా నడిచే పట్టాల సమితి వెంట జారిపోతుంది మరియు పేలోడ్‌లు, ఎయిర్‌క్రాఫ్ట్ మరియు క్షిపణులు వంటి కథనాల కోసం అధిక-వేగం ప్రభావం, ఏరోడైనమిక్ మరియు యాక్సిలరేషన్ పరీక్షల కోసం నియంత్రిత వాతావరణాన్ని అందిస్తుంది.



## జిఎస్ఎల్వి-ఎఫ్ 12

భారతదేశపు మొదటి రెండవ తరం ఉపగ్రహాన్ని ఇస్రో మే 29, 2023న ప్రయోగించింది. ఎన్‌విఎస్ -01 అని పిలువబడే ఈ ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మీదుగా ఉ. 10:42 , సెకండ్ లాంచ్ ప్యాడ్, సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట. నుంచి ఈ మిషన్‌కు ఉపయోగించే జిఎస్ఎల్వి-ఎఫ్ 12 లాంచ్ వెహికల్ తో పంపారు. ఎన్‌విఎస్-01 అనేది నావిగేషన్ ఉపగ్రహం మరియు నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్సే వలలో భాగంగా ఉంటుంది. ఉపగ్రహం బరువు 2,232 కిలోగ్రాములు మరియు స్వదేశీ అణు గడియారాన్ని కలిగి ఉంది. దాదాపు 19 నిమిషాల ఫ్లైట్ తర్వాత ఎన్‌విఎస్-01 ఖచ్చితంగా జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇంజెక్ట్ చేయబడింది.

## గగన్యాన్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ టెస్ట్



జూలై 19, 2023న గగన్‌యాన్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ ని ఇస్రో విజయవంతంగా పరీక్షించింది, మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ఐదు లిక్విడ్ అపోజీ మోటార్ ఇంజన్‌లతో పరీక్ష నిర్వహించారు. లిక్విడ్ అపోజీ మోటార్ ఇంజిన్‌లు అనేవి ఒక వ్యోమనౌకలో ప్రధాన ఇంజిన్‌గా ఉపయోగించే రసాయన రాకెట్ ఇంజన్లు. అటువంటి ఇంజన్ థ్రస్ట్‌ను అందించే రెండు విద్యుత్తుతో నడిచే వాల్వ్‌లచే నియంత్రించబడుతుంది. గగన్యాన్ సర్వీస్ మాడ్యూల్ రెండు రకాల ప్రొపెల్లెంట్లను ఉపయోగిస్తుంది. సర్వీస్ మాడ్యూల్ గగన్‌యాన్ వ్యోమనౌక కక్ష్య ఇంజెక్షన్ మరియు విన్యాసాలను నిర్వహించడానికి సహాయపడుతుంది మరియు ఆరోహణ దశలో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మిషన్‌ను నిలిపివేయడానికి అనుమతిస్తుంది. క్విడ్ అపోజీ మోటార్ ఇంజిన్‌ల సహాయంతో సర్వీస్ మాడ్యూల్ ఆరోహణ దశలో ప్రధాన ప్రొపల్షన్ ఫోర్స్‌ను అందుకుంటుంది.

## ఆదిత్య-ఎల్1

ఆదిత్య-ఎల్‌ని సెప్టెంబర్ 2, 2023న ఉదయం 11:50 గంటలకు ప్రయోగించింది. ఆదిత్య-ఎల్1 శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ పిఎస్ఎల్వి- ఎక్స్ ఎల్ రాకెట్ మీదుగా బయలుదేరింది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుండి ఇది రెండవ ప్రయోగం. పిఎస్ఎల్వి-సి57 అని కూడా పిలుస్తారు, ఈ మిషన్ పిఎస్ఎల్వి యొక్క 59వ విమానాన్ని సూచిస్తుంది. ఆదిత్య-ఎల్ సూర్యుని వైపు ప్రయాణం సంక్లిష్టమైనది మరియు అనేక దశలను కలిగి ఉంటుంది. అంతరిక్ష నౌక ప్రయోగించిన 125 రోజులలో తుది గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఆదిత్య-ఎల్ సూర్యుడిని అధ్యయనం చేస్తుంది సౌర వ్యవస్థలోని ఏకైక నక్షత్రాన్ని అర్థం చేసుకోవడం శాస్త్రవేత్తలకు పాలపుంత గెలాక్సీలోని ఇతర నక్షత్రాల గురించి మరింత తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

## పిఎస్ఎల్వి - సి 56 డిఎస్-ఎస్ఏఆర్



ఇది పిఎస్ఎల్వి 58వ విమానం, ఏడు ఉపగ్రహాలను 535 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలోకి మరియు ఐదు డిగ్రీల వంపులో ప్రవేశపెట్టింది. భారత అంతరిక్ష సంస్థ 90వ మిషన్ అయిన పిఎస్ఎల్వి - సి 56 మిషన్‌ను జూలై 30, 2023న ఉదయం 6:30 గంటలకు ప్రయోగించింది. మిషన్ కోసం ప్రాథమిక ఉపగ్రహం డిఎస్-ఎస్ఏఆర్ సహా ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. కాబట్టి, పిఎస్ఎల్వి - సి 56 మిషన్‌ను డిఎస్-ఎస్ఏఆర్ మిషన్ అని కూడా పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ఉపగ్రహాలను ప్రయోగించారు. ఎన్ఎస్ఐఎల్ సహకారంతో ఈ మిషన్‌ను నిర్వహించారు. డిఎస్-ఎస్ఏఆర్ ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ అభివృద్ధి చేసిన సింథటిక్ ఎపర్చరు రాడార్ పేలోడ్‌ను కలిగి ఉంటుంది. సింథటిక్ ఎపర్చరు రాడార్ యొక్క పని ఏమిటంటే, రోజంతా వాతావరణాన్ని పర్యవేక్షించడం మరియు ఒక-మీటర్ రిజల్యూషన్‌లో చిత్రాలను తీయడం. ఈ ఉపగ్రహ చిత్రాలు సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీల ప్రయోజనాలకు ఉపయోగపడతాయి.

## గగన్‌యాన్ టివి-డి1




గగన్‌యాన్ ప్రోగ్రామ్ యొక్క మొదటి అన్‌క్రూడ్ ఫ్లైట్ మిషన్‌ను అక్టోబర్ 21, 2023, ఉదయం 10:00 గంటలకుఇస్రో ప్రారంభించింది. టెస్ట్ వెహికల్ డెవలప్‌మెంట్ ఫ్లైట్ లేదా టెస్ట్ వెహికల్ అబార్ట్ ఫ్లైట్ అని పిలుస్తారు, ఈ మిషన్, సిబ్బంది లేని క్రూ మాడ్యూల్ మరియు క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను మోసుకెళ్లి, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి బయలుదేరింది. గగన్‌యాన్ టివి-డి1 అనేది ఒక ముఖ్యమైన మిషన్, ఎందుకంటే ఇది క్రూ ఎస్కేప్ సిస్టమ్ పనితీరును ప్రదర్శించింది మరియు ఇది గగన్‌యాన్ యొక్క అన్‌క్రూడ్ ఫ్లైట్ టెస్ట్‌లలో మొదటి మిషన్. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వ్యోమగాముల ప్రాణాలను కాపాడేందుకు క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను క్రూ మాడ్యూల్ నుండి సమర్థవంతంగా వేరు చేయగలదా. భవిష్యత్తులో మరిన్ని టెస్ట్ ఫ్లైట్ మిషన్లను నిర్వహించాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది.




## పిఎస్ఎల్ వి- సి55



పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఏప్రిల్ 22, 2023న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, శ్రీహరికోట నుండి 14:19 సమయంలో టెలియో-2 మరియు లుమిలైట్ -4 అనే మరో ఉపగ్రహాన్ని ప్రయోగించింది. పిఎస్-ఎల్ వి- సి55 మిషన్‌లో భాగంగా ఈరెండు సింగపూర్ ఉపగ్రహాలను ప్రయోగించింది. లుమెలైట్-4ను సహ ప్రయాణీకుల ఉపగ్రహంగా ప్రయోగించారు. వరుసగా 741 కిలోగ్రాములు మరియు 16 కిలోగ్రాముల బరువున్న టెలియో-2 మరియు లుమిలైట్ -4రెండూ తూర్పు వైపు తక్కువ వంపు ఉన్న కక్ష్యలో ఉంచబడ్డాయి.

# రోహిత్ శర్మ బలహీనత ఏంటో చెప్పిన సంజయ్ మంజ్రేకర్



పరిమిత ఓవర్ల క్రికెట్లో టీమిండియా సారథి రోహిత్ శర్మ ఎంతటి విధ్వంసకర ఆటగాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల వరల్డ్ కప్ లో రోహిత్ శర్మ బ్యాటింగ్ వేరే లెవెల్లో సాగింది. కానీ, టెస్టు క్రికెట్లో రోహిత్ శర్మ కొన్నిసార్లు పేలవంగా అవుటవడం తెలిసిందే. ఇవాళ దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో కేవలం 5 పరుగులకే అవుటైన రోహిత్ శర్మ తీవ్రంగా నిరాశపరిచాడు. రబాడా బౌలింగ్ లో పుల్ షాట్ కొట్టబోయిన 'హిట్ మ్యాన్' ఫైన్ లెగ్ లో దొరికిపోయాడు. దీనిపై భారత మాజీ క్రికెటర్, ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర విశ్లేషణ చేశాడు. రోహిత్ శర్మకు వన్డేలు, టీ20ల్లో ప్రధాన అస్త్రంగా ఉన్న పుల్ షాట్... టెస్టు క్రికెట్లో మాత్రం శత్రువుగా మారుతోందని అభిప్రాయపడ్డాడు. ఇది అనేక సందర్భాల్లో నిరూపితమైందని తెలిపాడు. "రోహిత్ శర్మ వైట్ బాల్ క్రికెట్లో పుల్ షాట్ ఆడడం మొదలుపెడితే ప్రత్యర్థి జట్లు వెనుకంజ వేస్తుంటాయి. కానీ టెస్టు క్రికెట్ కు వచ్చేసరికి అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. ఆ పుల్ షాటే రోహిత్ శర్మ బలహీనతగా మారుతోంది. గత రెండేళ్లుగా ఆడిన టెస్టులు చూస్తే ఏడు పర్యాయాలు పుల్ షాట్ కొట్టే ప్రయత్నంలోనే రోహిత్ అవుటయ్యాడు. ఇవాళ మాత్రం రోహిత్ ను అవుట్ చేసిన క్రెడిట్ బౌలర్ కు ఇవ్వాల్సిందే. అతడు (రబాడా) చాలా బాగా బౌలింగ్ చేశాడు" అని మంజ్రేకర్ వివరించాడు.



## తల్లి గర్భంలోనే ఫిక్స్ అయ్యా

భారత మహిళా జట్టు స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన క్రికెట్ లవర్స్కు సుపరిచితమే. స్టైలిష్ షాట్లతో పరుగుల వరద పారిస్తూ గత కొన్నేళ్లుగా టీమిండియా విజయాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇటీవల ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాపై భారత్ టెస్టు విజయాల్లో స్మృతిది ప్రధాన పాత్ర. అయితే బిగ్ బి అమితాబ్ బచ్చన్ నిర్వహించే ఫేమస్ ప్రోగ్రామ్ కౌన్ బనేగా కరోడ్పతికి స్మృతి మంధాన వెళ్లింది. తాను క్రికెటర్గా కావడానికి గల కారణాలు వివరించింది. అలాగే రైట్ హ్యాండర్ అయిన తాను లెఫ్ట్ హ్యాండర్గా ఎలా మారిందనే ఆసక్తికర విషయాలు ప్రోగ్రామ్లో పంచుకుంది. " మా నాన్న, నా సోదరుడు క్రికెటర్లు. అయితే క్రికెట్ను కెరీర్గా ఎంచుకునే అవకాశం మా తండ్రికి దక్కలేదు. కాబట్టి తన పిల్లలను క్రికెటర్లను చేయాలని మా నాన్న నిర్ణయించుకున్నాడు. ఒకరినైనా దేశం తరవున టీమిండియాలో చూడాలనుకున్నాడు. కాబట్టి చిన్నప్పటి నుంచే కాదు, తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి నేను క్రికెట్ గురించి విన్నాను"

నేర్చుకున్నా. " మా బ్రదర్తో కలిసి ప్రాక్టీస్కు వెళ్లేదానిని. అతడికి బంతులు అందిస్తూ సాయం చేశాను. నెట్స్లో అతడి వెనుక నిలబడి చూస్తూ బ్యాటింగ్ నేర్చుకున్నా. అయితే అతడు లెఫ్ట్ హ్యాండర్, నేను కుడిచేతి వాటం బ్యాటర్ని. అతడిని చూస్తూ బ్యాటింగ్ నేర్చుకోవడంతో లెఫ్ట్ హ్యాండర్గా మారిపోయా" అని స్మృతి మంధాన చెప్పింది.

# నిషేధం అంచున ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజ జట్టు?

- రేపటి నుంచే సఫారీ.. ఈసారైనా అందేనా మరి?
- ఫుట్ బాల్ ప్రపంచ విజేతగా పోర్చుగల్ ఒక్కసారి నిలవడమే కష్టం
- క్రిస్టియానో రొనాల్డో వంటి సూపర్ స్టతార్ ఉన్నా దక్కని ఫలితం
- మహా స్ట్రిక్టు ఫుట్ బాల్ అసోసేయషన్ మరిన్ని కఠిన నియమాలు



ప్రపంచంలో ఎన్ని జట్లయినా ఫుట్ బాల్ ఆడొచ్చు.. కానీ ఆ జట్టు మైదానంలో ఉంటే.. ఆ కళే వేరు.. వారు పాస్ లు ఇచ్చుకునే విధానం.. సమన్వయంతో కదిలే తీరు.. గోల్స్ చేసే పద్ధతి.. గెలుపు అనంతరం సంబరాలు.. అన్నిటికి మించి పసువు రంగు జెర్సీల్లో వారు కదులుతుంటేనే అదో పండుగ... కానీ, అలాంటి జట్టు వచ్చే ప్రపంచ కప్ లో కనిపించకపోవచ్చు.. అభిమానులను అలరింకచకపోవచ్చు.. ఇది వంద శాతం జరుగుతుందని చెప్పలేం కానీ.. పరిస్థితులు అలాగే ఉన్నాయి.. ఒలింపిక్ అసోసియేషన్.. అంతర్జాతీయ క్రికెట మండలి.. ఇలా ఏ క్రీడ తీసుకున్నా.. వాటి సంఘాలు నిబంధనల విషయంలో చాలా కఠినంగా ఉంటాయనే సంగతి తెలిసిందే. టీవల ప్రపంచ కప్ పరాజయం అనంతరం శ్రీలంక బోర్డు విషయంలో ఆ దేశ ప్రభుత్వం ప్రవర్తించిన తీరును అంతర్జాతీయ క్రికెట్ మండలి తీవ్రంగా తప్పుబడుతూ లంక టీమ్ పై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అయితే, వీటికి మించి స్ట్రిక్టుగా వ్యవహరిస్తుంది అంతర్జాతీయ ఫుట్ బాల్ సంఘం (ఫిఫా). ఏదైనా దేశ ఫుట్ బాల్ సంఘం వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఎక్కువైతే ఏమాత్రం సహించదు. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రపంచ మాజీ చాంపియన్ బ్రెజిల్ పై చర్యలు తీసుకోనున్నట్లు కనిపిస్తోంది. అత్యంత ఆదరణ. ఫుట్ బాల్ ప్రపంచ విజేతగా ఒక్కసారి నిలవడమే కష్టం. క్రిస్టియానో రొనాల్డో వంటి సూపర్ స్టతార్ ఉన్నప్పటికీ పోర్చుగల్ రెండు దశాబ్దాలుగా చాంపియన్ కాలేకపోతోంది. కానీ, బ్రెజిల్ మరే జట్టుకూ సాధ్యం కానట్లుగా ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ గా నిలిచింది. అర్జెంటీనా, జర్మనీ సహా మరే జట్టు కూడా దీనికి దగ్గరగా లేవనేది నిజం. అలాంటి బ్రెజిల్ ఫుట్బాల్ జట్టు నిషేధం ముప్పు అంచున నిలిచింది. బ్రెజిల్ ఫుట్బాల్ వ్యవహారాల్లో బయటి జోక్యాన్ని ప్రశ్నిస్తూ ఫిఫా లేఖ రాసింది. సమాఖ్యలో సంక్షోభాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించుకోకపోతే బ్రెజిల్ జాతీయ జట్లు, క్లబ్ లు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనకుండా నిషేధం విధిస్తామని హెచ్చరించింది.

ఫుట్ బాల్ ఎన్నికల్లో అక్రమాలతో.. నిరుడు జరిగిన బ్రెజిల్ ఫుట్బాల్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై కోర్టు కేసులు నమోదయ్యాయి. చివరకు ఈ నెల 7న సమాఖ్య అధ్యక్షుడు ఎడ్నాల్డో రోడ్రగ్స్ను బ్రెజిల్ రాజధాని రియో డిజనీరో కోర్టు తొలగించింది. జనవరి 7 (30 రోజుల్లో) లోగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై బ్రెజిల్ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లగా.. కింది కోర్టు తీర్పునే సమర్థించింది. ఆ కారణంగానే బ్రెజిల్ను ఫిఫా హెచ్చరించింది. కాగా, సభ్య దేశాల సంఘాల్లో ప్రభుత్వంతో పాటు బయటివారు ఎవరు జోక్యం చేసుకున్నా ఫిఫా సహించదు. ఒకవేళ బ్రెజిల్ సమాఖ్యను సస్పెండ్ చేస్తే.. అయిదుసార్లు విజేత బ్రెజిల్ జట్టు, సంక్షోభానికి తెరపడే వరకు ప్రధాన టోర్నీలకు దూరం కావడం ఖాయం.

# రికార్డ్ సష్టించిన విరాట్ కోహ్లీ!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అరుదైన ఘనతను అందుకున్నాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టో ఫైటింగ్ నాక్ ఆడిన విరాట్ కోహ్లీ.. డబ్ల్యూటీసీ చర్త్రిలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్గా నిలిచాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ రికార్డును అధిగమించాడు. డబ్ల్యూటీసీ టోర్నీల్లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు 57 ఇన్నింగ్స్లో 2101 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 42 ఇన్నింగ్స్లో 2097 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. చతేశ్వర్ పుజారా(1769) మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక సౌతాఫ్రికాతో టెస్టో అత్యధిక పరుగులు చేసిన మూడో భారత ఆటగాడిగానూ విరాట్ కోహ్లీ రికార్డుకెక్కాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్టో 17 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద విరాట్ కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ను కోహ్లీ వెనక్కినెట్టాడు. సౌతాఫ్రికాతో 21 మ్యాచ్లో ద్రవిడ్ 1252 రన్స్ చేయగా.. కోహ్లీ 15 మ్యాచ్లో 1268 పరుగులు సాధించాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. వీరేంద్ర సెహ్వాగ్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 25 టెస్టో సచిన్ 1741 రన్స్ చేయగా.. వీరేంద్ర సెహ్వాగ్ 1306 రన్స్ చేశాడు. మరో 38 పరుగులు చేస్తే విరాట్.. సెహ్వాగ్ రికార్డును కూడా అధిగమిస్తాడు. ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. పేస్కు అనుకూలంగా ఉన్న పిచ్పై సౌతాఫ్రికా పేసర్లు చెలరేగడంతో టీమిండియా 24 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో కోహ్లీ, అయ్యర్ నాలుగో వికెట్కు 88 పరుగులు జోడించారు. నాలుగు ఓవర్ల వ్యవధిలోనే ఈ ఇద్దరు వెనుదిరగ్గా.. అశ్విన్(8) కూడా నిరాశపరిచాడు. ఈ పరిస్థితుల్లో శార్దూల్ ఠాకూర్తో కలిసి కేఎల్ రాహుల్ జట్టును ఆదుకున్నాడు. ఏడో వికెట్కు 43 పరుగులు జోడించిన అనంతరం శార్దూల్ ఔటవ్వగా.. జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్ సాయంతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రాముల్.. జట్టు స్కోర్ను 200 దాటించాడు.

# సెంచరీ దిశగా కేఎల్ రాహుల్



భారత్ వర్సెస్ సౌతాఫ్రికా: మధ్య జరుగుతున్న తొలి టెస్టు వర్షం అంతరాయం కలిగిస్తోంది. సెంచూరియన్ వేదికగా మంగళవారం ప్రారంభమైన ఈ మ్యాచ్లో టాస్ ఓడిన టీమిండియా ముందుగా బ్యాటింగ్ చేస్తోంది. వర్షం కారణంగా మైదానం చిత్తడిగా మారడంతో ఆలస్యంగా ప్రారంభమైన తొలి రోజు ఆట.. రెండు సెషన్ల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా సాగింది. మూడో సెషన్ ఆట ప్రారంభమైన కాసేపటికే వర్షం రావడంతో అంపైర్లు ఆటను నిలిపేసారు. ఆట ఆగిపోయే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 59 ఓవర్లలో 8 వికెట్లకు 208 పరుగులు చేసింది. క్రీజులో ఉన్న కేఎల్ రాహుల్(105 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సతో 70 నాటౌట్) సెంచరీ దిశగా సాగుతున్నాడు. అతనికి మహమ్మద్ సిరాజ్(0 బ్యాటింగ్) అండగా నిలిచాడు. వర్షం ఆగితేనే మ్యాచ్ ప్రారంభం కానుంది. లేకుంటే మూడో సెషన్ ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోనుంది. సెంచూరియన్ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం బుధవారం కూడా వర్షం పడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. పేస్కు అనుకూలంగా ఉన్న పిచ్పై సౌతాఫ్రికా పేసర్లు చెలరేగడంతో టీమిండియా 24 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో కోహ్లీ, అయ్యర్ నాలుగో వికెట్కు 88 పరుగులు జోడించారు. నాలుగు ఓవర్ల వ్యవధిలోనే ఈ ఇద్దరు వెనుదిరగ్గా.. అశ్విన్(8) కూడా నిరాశపరిచాడు. ఈ పరిస్థితుల్లో శార్దూల్ ఠాకూర్తో కలిసి కేఎల్ రాహుల్ జట్టును ఆదుకున్నాడు. ఏడో వికెట్కు 43 పరుగులు జోడించిన అనంతరం శార్దూల్ ఔటవ్వగా.. జస్ప్రీత్ బుమ్రా సాయంతో రాహుల్ 80 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతనంతరం ధాటిగా ఆడుతూ స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. మార్కో జాన్సెన్ బౌలింగ్లో బుమ్రా(1) క్లీన్ బౌల్డ్ అవ్వగా.. సిరాజ్ సాయంతో రాహుల్.. జట్టు స్కోర్ను 200 దాటించాడు.

# ఆస్ట్రేలియా సిరీస్ కోసం టీమిండియా ఎంపిక

## యువ ప్లేయర్లకు అవకాశం




భారత మహిళల జట్టు మరో సమరానికి సిద్ధమైంది. ఇటీవల ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాను టెస్టుల్లో చిత్తుగా ఓడించి టీమిండియా చర్త్రి సష్టించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్పై టెస్టుల్లో పరుగుల పరంగా రికార్డు విజయాన్ని సాధించిన హర్మన్ప్రీత్ సేన.. 46 ఏళ్లలో సుదీర్ఘ ఫార్మాట్లో ఆస్ట్రేలియాపై తొలి విజయాన్ని అందుకుంది. అయితే స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరగనున్న టీ20, వన్డే సిరీస్లకు భారత మహిళా జట్టును సోమవారం బీసీసీఐ ప్రకటించింది. నలుగురు అన్క్యాప్డ్ ప్లేయర్లుకు వన్డే జట్టులో చోటు దక్కింది. ఇటీవల టీ20ల్లో అరంగ్రేటం చేసిన శ్రేయాంక పాటిల్, టిటాస్ సాధు, సైకా ఇషాక్ వన్డే జట్టులో ఎంపికయ్యారు. మరోవైవు 20 ఏళ్ల మన్నత్ కశ్యకు వన్డే, టీ20 జట్టుల్లో అవకాశం దక్కింది. ఆస్ట్రేలియాతో స్వదేశంలో టీమిండియా మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. డిసెంబర్ 28 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అన్ని వన్డేలు ముంబయిలో వాంఖడే స్టేడియంలోనే జరగనున్నాయి. టీ20 సిరీస్ జనవరి 5వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. కాగా, అన్ని టీ20 మ్యాచ్లు ముంబయిలో డీవై పటేల్ స్టేడియంలో జరగనున్నాయి. వన్డే జట్టు: హర్మన్ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన , జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, దీప్తి శర్మ, యాస్తికా భాటియా , రిచా ఘోష్ , అమంజోత్ కౌర్, శ్రేయాంక పాటిల్, మన్నత్ కశ్యప్, సైకా ఇషాక్, రేణుకా సింగ్ ఠాకూర్, టిటాస్ సాధు, పూజా వస్త్రాకర్, స్నేహ రానా, హర్లీన్ డియోల్

టీ20 జట్టు: హర్మన్ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన , జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, దీప్తి శర్మ, యాస్తికా భాటియా, రిచా ఘోష్, అమంజోత్ కౌర్, శ్రేయాంక పాటిల్, మన్నత్ కశ్యప్, సైకా ఇషాక్, ఠాకూర్, టిటాస్ సాధు, పూజా వస్త్రాకర్, కనికా అహుజా, మిన్ను మణి.

# టీమిండియా-దక్షిణాఫ్రికా టెస్టుకు వర్షం అంతరాయం

## ముగిసిన తొలి రోజు ఆట

- సెంచురియన్లో తొలి టెస్టు
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా
- తొలి ఇన్నింగ్స్ లో 8 వికెట్లకు 208 పరుగులు చేసిన టీమిండియా
- వర్షం కురవడంతో నిలిచిన మ్యాచ్
- 70 పరుగులతో క్రీజులో ఉన్న కేఎల్ రాహుల్



టీమిండియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య సెంచరియన్ లో నేడు ప్రారంభమైన తొలి టెస్టుకు వరుణుడు అడ్డం తగిలాడు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్ కు దిగిన టీమిండియా అతికష్టమ్మీద 200 పరుగుల మార్కు దాటింది. అప్పటికే 8 వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా స్కోరు 8 వికెట్లకు 208 పరుగులు కాగా... ఈ దశలో వర్షం కురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. క్రీజులో కేఎల్ రాహుల్, సిరాజ్ ఉన్నారు. వర్షం ఎంతకీ ఆగకపోవడంతో తొలి రోజు ఆటను రద్దయింది. ఇతర బ్యాట్స్ మెన్ ఎంతో ఇబ్బందిపడిన ఈ పిచ్ పై కేఎల్ రాహుల్ ఓపికతో బ్యాటింగ్ చేశాడు. రాహుల్ 105 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సులతో 70 పరుగులతో ఆడుతున్నాడు. శార్దూల్ ఠాకూర్ (24) నుంచి అతడికి మంచి సహకారం లభించింది. కోహ్లీ 38, శ్రేయాస్ అయ్యర్ 31 పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా పేజర్లు సొంతగడ్డపై చెలరేగారు. ముఖ్యంగా, కగిసో రబాడా నిప్పులు చెరిగే బంతులకు టీమిండియా లైనప్ దాసోహం అంది. రబాడా 17 ఓవర్లలో 44 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం విశేషం. నాంద్రే బర్గర్ 2, మార్కో యన్సెన్ 1 వికెట్ తీశారు.


# డెవిల్ వంటి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఆడియెన్స్‌ని మెప్పిస్తుంది




డిఫరెంట్ మూవీస్ని చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న కథానాయకుడు నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలవుతుంది. ఈ సందర్భంగా హీరో నందమూరి కళ్యాణ్ రామ్ డెవిల్ సినిమా గురించి పలు విషయాలను మీడియాతో మాట్లాడారు...

2021లో శ్రీకాంత్ విస్సా వచ్చి నాకు డెవిల్ కథను నెరేట్ చేశారు. అప్పుడు 1940 బ్యాక్ డ్రాప్తో సాగే ఆ కథలో హీరో క్యారెక్టర్ డిఫరెంట్గా అనిపించింది. షెర్లాక్ హోమ్స్ సినిమాలను గమనిస్తే అందులో ఇన్వెస్టిగేటివ్ చేస్తుంటారు కదా.. ఆ తరహా సినిమా డెవిల్. కథ వినగానే నన్ను దృష్టిలో పెట్టుకునే ఈ కథను చేశారా? అని నేను అడిగాను. అప్పుడాయన మాట్లాడుతూ నేను దీన్ని కథగానే చేశాను. అభిషేక్ నామాగారు మీకు నెరేట్ చేయమంటే కమర్షియల్ హీరో కదా, ఆయన ఒప్పుకుంటారా అని అనున్నా అన్నారు. అప్పుడు నేను శ్రీకాంత్కి రెండు విషయాలు చెప్పాను. హీరో క్యారెక్టర్, బ్యాక్ డ్రాప్ అలాగే ఉండనిచ్చి కమర్షియల్ పంథాలో స్క్రిప్ట్ లో మార్పులు చేస్తే సినిమా చేద్దామని అన్నాను. అప్పటికే బింబిసార సినిమా సగం పైగానే పూర్తయ్యింది. మనం ఎలాంటి సినిమా చేస్తున్నాం. ఎలా వస్తుందనేది అప్పటికే ఓ ఆలోచనకు వస్తుంది. కాబట్టి శ్రీకాంత్కి స్క్రిప్ట్ లో మార్పులు చేయాలని సూచించాను. దాంతో శ్రీకాంత్ రెండు, మూడు నెలలు కూర్చుని మార్పులు చేర్పులు చేశారు. తరువాత స్క్రిప్ట్ వర్క్ చేశాం. దీనికి ఏడాది సమయం పట్టింది. మేకింగ్ కోసం ఏడాది సమయం పట్టింది. ప్రేక్షకులకు కొత్త సినిమాలను అందించాలని నేను ఎప్పుడూ ప్రయత్నిస్తుంటాను. ఆ తప్పు నాదే. అందువల్ల మిస్ ఫైర్ అయ్యిందని అనుకుంటున్నాను. ఈ సినిమా విషయంలో కమర్షియల్ అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఇన్వెస్టిగేటివ్ మూవీలో కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ అయ్యి ఉండటం నాకు కొత్తగా అనిపించింది. ఇది పక్కా ఫిక్షనల్ మూవీ.

# ఇండియాలో రూ.100 కోట్లను దాటిన బాలీవుడ్ బాద్షా, డంకీ



బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్కుమార్ హిరాని కలయికలో రూపొందిన భారీ చిత్రం డంకీ. క్రిస్మస్ సందర్భంగా ఈ చిత్రం డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలైన సంగతి తెలిసిందే. తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్తో ప్రేక్షకులను హృదయాలను డంకీ చిత్రం గెలుచుకుంటోంది. ఎలాంటి యాక్షన్ సన్నివేశాలు లేకుండా ఫీల్ గుడ్ ఎంటర్ టైనింగ్, ఎమోషనల్ కంటెంట్తో రూపొందిన ఈ చిత్రం అత్యద్భుతమైన స్పందనను రాబట్టుకుంటూ దూసుకెళ్తోంది. ఇండియాలోనే కాదు.. ఓవర్‌సీస్‌లోనూ ఈ సినిమాకు ట్రెమెండస్ రెస్పాన్స్ వస్తోంది. అక్కడి ప్రేక్షకులు సినిమా కాన్సెప్ట్‌కు బాగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా విడుదలైన నాలుగు రోజుల్లోనే డంకీ సినిమా ఇండియాలో రూ. 100 కోట్ల వసూళ్లను సాధించటం విశేషం. పఠాన్, జవాన్ సినిమాల తర్వాత షారూక్ ఖాన్ నటించిన డంకీ సినిమా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఒకే ఏడాదిలో ఒకే హీరో ఈ క్రెడిట్‌ను సాధించటం విశేషం. ఆదివారం రోజున ఈ చిత్రానికి రూ. 29.25 కోట్ల నుంచి రూ. 30.25 కోట్ల కలెక్షన్స్ వచ్చాయి. దీంతో మొత్తం వసూళ్లు రూ. 102.50 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరు వంటి మహా నగరాల్లోని మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో డంకీ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు.

# లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్




దివంగత గాన గంధర్వుడు, పద్మభూషణ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం ఆశీస్సులతో 1999లో ప్రారంభమైన లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ 25 వసంతాలను పూర్తి చేసుకుంటోంది. గురు రామాచారి ఆధ్వర్యంలో తెలుగు సినీ ఇండస్ట్రీకి ఎందరో గాయనీ గాయకులను అందించిన ఈ అకాడమీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ వేడుకలను జనవరి 21న హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో... నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ మా మొదటి సినిమా దిల్ చేస్తున్నప్పుడు మా అన్నయ్య రాసిన మమ్మ్మ కాచినవాడు..పాటకు రామాచారిగారే పాటను చక్కగా సమకూర్చారు. అప్పటి నుంచి నాకు ఆయనతో పరిచయం ఉంది. దిల్ సినిమా చేస్తున్నప్పుడు అప్పుడప్పుడే ఇక్కడ తెలుగు సినీ ఇండస్ట్రీ పెరుగుతుంది. ఆ సమయంలో రామాచారిగారు లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ గురించి చెప్పారు. రామాచారిగారు ఎంతో మంది గాయనీగాయకులను పరిచయం చేయటమే కాకుండా.. ఎంతో మంది చిన్నపిల్లలకు సంగీతం పట్ల మక్కువను పెంచారు. మన తెలుగు సినిమాకు కావాల్సిన గాయనీగాయకులను ఎంతో మందిని అందించారు. ఆ సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకలను జనవరి 21న శిల్పకళావేదికలో నిర్వహిస్తున్నారు. రాఘవేంద్రరావు, నన్ను కలిసి సారథ్యం వహించమని రిక్వెస్ట్ చేశారు. ఈ అకాడమీలో ఉచితంగా సంగీతాన్ని నేర్పిస్తున్నారు. ఈ 25 ఏళ్లుగా వారు ఇండస్ట్రీకి తన వంతు సపోర్ట్ అందించారు. ఇప్పుడు అందరం ఈ వేడుకకు తమ మద్దతుని తెలియజేయాలని కోరుతున్నాం. ఇండస్ట్రీ నుంచి ప్రముఖులను ఆహ్వానిస్తున్నాం. అందరూ ఈ వేడుకకి హాజరై వేడుకను సక్సెస్ చేయాలని కోరుతున్నాను. ఇప్పటికీ లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీని రెంటల్ బిల్డింగ్లోనే నిర్వహిస్తున్నారు. కాబట్టి త్వరలోనే ప్రభుత్వానికి వీరికి ప్రభుత్వం తరవున సాయం వచ్చేలా చేయాలనే ఆలోచన ఉంది. రామాచారిగారి లాంటి వాళ్లను ఎంకరేజ్ చేస్తే సమాజానికి మంచి చేయాలనుకునేవాళ్లు ఎంతో మంది ముందుకు వస్తారు అన్నారు.

# ఈగల్‌లో ప్రేక్షకులు కొత్త రవితేజని చూస్తారు



మాస్ మహారాజా రవితేజ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ ధమాకా. శ్రీలీల హీరోయిన్‌గా త్రినాథ రావు నక్కిన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం ఏడాది పూర్తి చేసుకుంది. మరోవైపు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రవితేజ తాజా చిత్రం ఈగల్ 2024 సంక్రాంతి కానుకగా జనవరి13 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో 'ఈగల్' పై అంచనాలని మరోస్థాయికి తీసుకెళ్ళింది. ఈ సందర్భంగా ఈగల్ ధమాకా సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకలో ధమాకా టీమ్కు మెమెంటోలు అందజేశారు. ఈగల్ ధమాకా సెలబ్రేషన్స్‌లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. నిర్మాత విశ్వప్రసాద్‌కి అభినందనలు. ధమాకా నిన్నో మొన్నో విడుదలైనట్లుంది. ఏడాది అయిందంటే నమ్మబుద్ధి కావట్లేదు. సంగీత దర్శకుడు భీమ్స్ ఇచ్చిన పాటలకు.. తనకి మంచి గుర్తింపు వస్తుందని సినిమా విడుదల కాక ముందే బలంగా నమ్మాను. అదే నిజమైంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. మనకున్న సంగీత దర్శకుల్లో తనుకూడా ఒక బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్. మళ్లీ మేం కలిసి పనిచేయబోతున్నాం. శ్రీలీల పెద్ద హీరోయిన్ అవుతుందని చెప్పాను. ఊహించినట్లే శ్రీలీల హీరోయిన్గా అద్భుతంగా రాణిస్తోంది. ఆది, మంగ్లీ, మౌనిక టీం అందరికి పేరుపేరునా అభినందనలు. ఈ సినిమాలో కొత్త కావ్యా థాపర్ కనిపిస్తుంది. ఆ పాత్ర నాకు చాలా నచ్చింది. దేవ్ జాంద్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్ళాలని కోరుకుంటున్నాను. అవసరాల శ్రీనివాస్ చాలా సెన్సిబుల్ పర్సన్. విశ్వగారి ఆల్ ది వెరీ బెస్ట్. మా ప్రయాణం కొనసాగుతుంది" అన్నారు.

# తండేల్ అడ్రినలిన్ పంపింగ్ షెడ్యూల్ బిగిన్స్



యువ సామ్రాట్ నాగ చైతన్య, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్లో మోస్ట్ ఎవైటెడ్ ఫిల్మ్ 'తండేల్' రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం ఉడిపిలో ప్రారంభమైంది. అల్లు అరవింద్ సమర్పణలో నిర్మాత బన్నీ వాసు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుగుతున్న ఈ లెన్తీ షెడ్యూల్లో టీమ్ కొన్ని కీలకమైన సన్నివేశాలు, యాక్షన్ పార్ట్స్ని షూట్ చేస్తున్నారు. ప్రస్తుతం సముద్రం మధ్యలో అడ్రినలిన్ పంపింగ్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. టీమ్ షేర్ చేసిన ఫోటోలో నాగ చైతన్య సముద్రం వైపు నడుస్తూ ఆనందంగా కనిపిస్తున్నారు. మేకర్స్ త్వరలో కొన్ని ఎక్సయిటింగ్ అప్డేట్లతో రానున్నారు. కంప్లీట్ మేకోవర్ అయిన నాగచైతన్య ఈ సినిమాలో మునుపెన్నడూ లేని గెటప్లో కనిపించనున్నారు. షూట్ ప్రారంభించడానికి ముందు ఇంటెన్స్ ట్రైనింగ్, హోంవర్క్ చేశారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్గా నటిస్తోంది. తండేల్ పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథ. అత్యున్నత సాంకేతిక నిపుణులను ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

# సలార్ సీజ్ ఫైర్ ను మించి సలార్ పార్ట్ 2 ఉంటుంది



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్. అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్‌తో అందరూ ఆశ్చర్యపోయే ప్రొడక్షన్ వేల్యూస్‌తో సినిమాలను నిర్మించే ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందించారు. మోస్ట్ అవెయిటెడ్ మూవీగా అనౌన్స్‌మెంట్ రోజు నుంచే ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా అనేంత రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచిన ఈ సినిమా డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ సునామీని క్రియేట్ చేస్తోంది. సలార్ సీజ్ ఫైర్ చిత్రంలో రాధా రమ పాత్ర చేసిన శ్రీయా రెడ్డి.. సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు... ప్రశాంత్ నీల్ సింపుల్గా సలార్ గురించి చెప్పినప్పుడు ముందు వద్దన్నాను. కానీ ఆ సమయంలో నేను సినిమాలు చేయకూడదని అనుకున్నాను. అయితే నీల్ మాత్రం తన పట్టు వదల్లేదు. నన్ను నటించాలన్నారు. ఓసారి స్క్రిప్ట్ విని నిర్ణయం తీసుకోమని అన్నారు. హీరో ఎవరైనా పర్లేదు. నా క్యారెక్టర్‌కి ప్రాధాన్యం ఉండాలని చెప్పాను. లేదు నీ రోల్ చాలా బావుంటుంది నన్ను నమ్ము అన్నారు. నిజానికి ఒరిజినల్ స్క్రిప్టో నా క్యారెక్టర్ లేదు. అయితే ప్రశాంత్ నీల్‌గారు సలార్ మీద వర్క్ చేస్తున్నప్పుడు లేడీ విలన్ ఉంటే బావుంటుందని భావించారు. నీల్‌గారికి నా పాత్రను ఏదో విలనీగా, అరుస్తున్నట్లు చూపించాలనే ఉద్దేశం లేదు. విలనిజం టచ్ ఉంటూనే అందంగా కనిపించేలా నా పాత్రను ఆయన డిజైన్ చేసుకున్నారు. ముందు నుంచి అదే విషయాన్ని ఆయన చెబుతూ వచ్చారు. రాధా రమ పాత్రను డిజైన్ చేస్తున్నప్పుడు లుక్ పరంగా చాలా డిస్కషన్స్ చేసుకున్నాం. వెండితో నా అభరణాలు చేయించారు. టాటూ కూడా ఉండాలని అనుకున్నాం. కానీ.. మళ్లీ లుక్ పూర్తి విలనీగా అనిపిస్తుంది. అలా ఉండకూడదు కదా.. అని టాటూ కూడా వద్దనుకున్నాం. సినిమా ఆసాంతం నేను, నీల్ ఎప్పుడూ గట్టిగా డిస్కస్ చేసుకుంటూ ఉండేవాళ్లం. పొగరు సినిమా చూసిన తర్వాత ప్రశాంత్ నీల్ నన్ను రాధా రమ పాత్రకు ఎంపిక చేసుకున్నారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్. చాలా కూల్గా తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతారు. పృథ్వీరాజ్ సుకుమార్ విషయానికి వస్తే తను కూడా ఎక్కువగా మాట్లాడడు. తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతుంటారు. గేమ్ ఆఫ్ థ్రోన్స్, కెజియఫ్, బాహుబలి సినిమాలను గమనిస్తే వాటి మొదటి భాగాలు ఎవరికీ అర్థం కావు.. సలార్ కూడా అంతే. సలార్ సీజ్ ఫైర్‌లో మేం అసలు కథేంటి అనే విషయాన్ని ఎస్టాబ్లిష్ చేయటానికి ప్రయత్నించాం. ఇక సెకండ్ పార్ట్ చూస్తే నెక్స్ట్ రేంజ్‌లో ఉంటుంది. దాని కోసం వెయిట్ చేయాల్సిందే.

# యూనిక్ కంటెంట్‌తో బబుల్గమ్ తప్పకుండా అందరినీ అలరిస్తుంది

టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్గమ్'. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మానస చౌదరి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. నేను చిత్తూరు జిల్లా పుత్తూరులో పుట్టాను. చెన్నైలో పెరిగాను. నాన్న బిజినెస్ చేస్తారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. పరిశ్రమలోకి వెళ్తానని చెప్పినవుడు ఫ్యామిలీ చాలా సపోర్ట్ చేసింది. చదువు పూర్తయిన తర్వాత మోడలింగ్ స్టార్ట్ చేశాను. ఒక స్నేహితుడి ద్వారా దర్శకుడు రవికాంత్‌గారికి నా ప్రొఫైల్ సెండ్ చేశాను. ఆయనకి నచ్చి టీం నుంచి నాకు కాల్ వచ్చింది. తర్వాత ఫోటో షూట్ చేశాం. అలా జర్నీ మొదలైయింది. రవికాంత్ అండ్ టీం చాలా సరదాగా వుంటారు. బబుల్గమ్ కథ లవ్, రెస్పెక్ట్ గురించి వుంటుంది. సినిమా యూనిట్ కూడా నాపై ఎంతో ఆప్యాయత, గౌరవాన్ని చూపించింది. సెట్‌లో చాలా కంఫర్టబుల్‌గా చూసుకున్నారు. మోడలింగ్ వలన నాకు కెమరా ఫియర్ లేదు. సినిమా విషయానికి వస్తే దర్శకుడి విజన్‌కి న్యాయం చేస్తున్నానా లేదా అనే దానిపైనే దృష్టి పెట్టాను. రవికాంత్ ఈ కథ చెప్పినవుడు చాలా నచ్చింది. 22 ఏళ్ల ఏజ్ గ్రూప్ వాళ్ళు ఎలా ఉంటారో అలానే అనిపించింది. చాలా రియలిస్టిక్‌గా వుండే కథ. ఇందులో వుండే సన్నివేశాలని బోల్డ్ అనడం కంటే చాలా బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేశారని చెప్పాలి. భవిష్యత్ చాలా బావుంటుందని అనిపించింది. మరో ఆలోచన లేకుండా సినిమా చేశాను. సుమగారు సినిమా చూశారు. చాలా బాగా చేశాని చెప్పారు. ట్రైలర్ టీజర్ చూసిన ఆడియన్స్ కూడా చాలా అందంగా, సహజంగా కనిపిస్తున్నాను ప్రశంసించారు.



# ఫిబ్రవరి2న అంబాజీపేట మ్యారేజి బ్యాండు

సుహాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా రిలీజ్ డేట్ ను ఇవాళ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్ గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. వైవిధ్యమైన కథా కథనాలతో తెరకెక్కిన అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ థియేటర్స్‌లో ఆడియెన్స్ కు యూనిక్ ఎక్సీపిరియన్స్ ఇస్తుందని చిత్రబృాఎందం ఆశిస్తున్నారు.



# జనవరి5న ప్రేమకథ

కిషోర్ కేఎస్ డి దియా సితెపల్లి హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా ప్రేమకథ. ఈ చిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి. విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిర్మాతలు. ఉపేందర్‌గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ప్రేమకథ సినిమా జనవరి 5న గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కు రెడీ అవుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి ట్రైలర్ దాకా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది ప్రేమకథ సినిమా. ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన 'ఎవడు మనోడు...' లిరికల్ సాంగ్‌తో పాటు ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన లవ్ స్టోరీతో నేటితరం యువ ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిన ప్రేమకథ సినిమాకు థియేటర్స్‌లోనూ మంచి ఆదరణ దక్కుతుందని మూవీ టీమ్ నమ్మకంతో ఉన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.